SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

303870

ప్రముఖ మాసపత్రిక
భారతి
చదవండి

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
చందా వివరాలు

	ఏజంటు ద్వారా రూ. పై.	పోస్టు ద్వారా రూ. పై.
సంవత్సరం చందా	26-00	31-20
అర్ధ సంవత్సరం	13-00	15-60
మూడు మాసములు	6-50	7-80

ఉదయం *** విజయవాడ మంగళవారం 11-7-1972 Regd H No. 506 - THE ANDHRA PATRIKA సంపుటం 59 సంచిక 99 6 పుటలు వెల 16 పైసలు ఎక్స్‌ట్రా డ్యూటీ 2 పైసలు మొత్తం 18 పైసలు

వ్యవసాయానికి విద్యుచ్ఛక్తి రేట్లు ఆగస్టు 1 నుంచి పెంపు

సన్నకారు రైతులకు మినహాయింపు పై ప్రభుత్వం పరిశీలన: మంత్రి హామీ

శాసనమండలికి వి. పి. రాఘవాచారి ఎన్నిక

హైదరాబాద్, జూలై 10: తెలంగాణా ఉపాధ్యాయ (పశ్చిమం) నియోజకవర్గం నుంచి శాసనమండలికి శ్రీ వి. పి. రాఘవాచారి ఎన్నికైనారు.

ఈ నియోజకవర్గంలో శ్రీ రాఘవాచార్యతో ఇద్దరు అభ్యర్థులు పోటీ చేశారు. వోట్ల వివరాలు ఇవి:—

మొత్తం వోట్లు 42,040. పోలు అయినవి 3014. శ్రీ రాఘవాచార్య 2471. శ్రీ దిగంబరరావు 572, శ్రీ మహమ్మద్ అజారుద్దీన్ 25, చెల్లనివి 148.

శ్రీ రాఘవాచార్య గెలుపొందినట్లు శాసన మండలిలో సమాచారం అందగానే సభాధ్యక్షులు శ్రీ తోట రామస్వామి, మంత్రులు, సభ్యులు ఆయనకు అభినందనలు తెలిపారు.

—:o:—

కరాచీ అంతటా కర్ఫ్యూ అమలు

కరాచీ, జూలై 10: కరాచీలో అశాంతి పరిస్థితి కొనసాగుతున్నందున నేడు నగరమంతటికి కర్ఫ్యూ విస్తరింపజేశారు.

విద్యుత్ రేట్లు పెంచడం భావ్యం కాదని ప్రతిపక్షాల విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జూలై 10:

వ్యవసాయానికి సరఫరాచేసే విద్యుత్ రేట్లు పెంపుదల చేసేటప్పుడు సన్నకారు రైతులకు మినహాయింపు యిచ్చేవిషయం ప్రభుత్వం పరిశీలించగలదని విద్యుత్ శాఖమంత్రి శ్రీమతి భవనం జయప్రద నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

వ్యవసాయానికి సరఫరా చేసే విద్యుత్ రేట్లు పెంచితే తమిళనాడులో వచ్చిన ఆందోళన ఇక్కడ కూడా రాగలదని అన్ని పక్షాలకు చెందిన పలువురు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి (ఇం.) అడిగిన ప్రశ్నకు మంత్రి శ్రీమతి జయప్రద సమాధానమిస్తూ ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి మండలి తమ విస్తరణ కార్యక్రమాలకు అవసరమైన నిధులను కొంతవరకు సమకూర్చుకోవడానికి వ్యవసాయానికి సరఫరా చేసే విద్యుత్ రేట్ యూనిట్‌కు 12 పైసలనుండి 16 పైసలకు పెంచుతామని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిందని చెప్పారు. ప్రభుత్వము ఆ ప్రతిపాదనలను అంగీకరించిందనీ, అయితే రాష్ట్రములో ఏర్పడిన అనావృష్టి పరిస్థితుల మూలంగా పెంపుదల చేసిన రేట్లను ఆగస్టు మొదటి తేదీనుండి అమలు చేయవలసిందిగా ఆదేశించినట్లు ఆమె వెల్లడించారు.

తమిళనాడులో జలవిద్యుత్‌వల్ల వారు తక్కువ రేటుకు విద్యుత్ సరఫరా చేస్తున్నారని, కాగా ఆంధ్రప్రదేశ్‌లో థర్మల్ విద్యుత్ సరఫరా మూలంగా ఉత్పత్తి వ్యయం ఎక్కువ అవుతున్నది గనుక ధర పెంచవలసి వచ్చిందని శ్రీమతి జయప్రద వివరించారు.

వ్యవసాయోత్పత్తికి సరఫరా చేసే విద్యుత్ రేట్లు పెంపుదల చేయడం భావ్యం కాదని శ్రీమతి జి. ఈశ్వరీబాయ్ (రిపబ్లికన్), సర్వశ్రీ ఎం. ఆర్. అప్పారావు వసంత నాగేశ్వరరావు, వి. పాలవెల్లి, పి. సాంబశివరాజు, కుడిపూడి ప్రభాకరరావు, ఎం. నారాయణరెడ్డి (కాం.) కోరారు.

శ్రీ డి. వెంకటేశం (ఇం.) విద్యుత్ రేట్ల పెంపుదలను పునరాలోచించాలని సూచించారు. శ్రీ యడ్లపాటి వెంకటరావు (స్వ.) ఈ పెంపుదలను సన్నకారు రైతులకు వర్తింపజేయరాదని కోరారు.

శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి (ఇం.) విద్యుత్ విస్తరణ కార్యక్రమాలకు నిధులు సమకూర్చుకోవడానికిగాను విద్యుత్తు మండలిని రద్దు చేయాలని, ప్రతి ఫలం లభించని కార్యక్రమాలు చేయరాదని సూచించారు.

ఈ వ్యవహారంపై ఆరగంట చర్చకు అనుమతించాలని శ్రీ సి. వి. కె. రావు (ఇం.) సూచించారు.

సభాపతి శ్రీ పీడతల రంగారెడ్డి అర్ధగంట చర్చకు అనుమతి ఇస్తామని అంగీకరించారు. విద్యుత్ పద్దులు చర్చకు వచ్చినప్పుడు సభ్యులు ఈ విషయాలను కూలంకషంగా ప్రస్తావించవచ్చునని సభాపతి తెలియజేశారు.

బెల్‌గ్రేడ్ పురపాలకమండలి అధ్యక్షుడు శ్రీ బ్రాంకోపాసిక్ జూలై 6 న రాష్ట్రపతికి 'స్వర్ణపలకాన్ని' బహూకరించారు.

గరివిడి కంపెనీకి విద్యుత్ సరఫరా పునరుద్ధరణ

శాసనసభలో పలువురు సభ్యుల నిశిత విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జూలై 10:

శ్రీకాకుళం జిల్లాలోని ఫెరో అల్లాయిస్ కంపెనీవారు విద్యుచ్ఛక్తి బకాయిలను చెల్లించకుండానే వారికి తిరిగి విద్యుత్ సరఫరా పునరుద్ధరించడంపట్ల నేడు శాసనసభలో పలువురు సభ్యులు నిశితంగా విమర్శించారు.

రాజకీయ కారణాల మూలంగా వారికి విద్యుత్ సరఫరా పునరుద్ధరించబడిందని పలువురు ఆరోపించారు. ఆ సంస్థకు విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చేయవలసిన పరిస్థితుల గురించి వివరిస్తూ విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీమతి భవనం జయప్రద, కమ్యూనిస్టు సభ్యులు శ్రీ వంకా సత్యనారాయణ, శ్రీ వేదుల్లపల్లి కృష్ణమూర్తి స్వల్ప వ్యవధి ప్రశ్నకు సమాధానం ఇచ్చినప్పుడు ప్రశ్నల పరంపర ప్రారంభమైంది.

ఫెర్రో అల్లాయిస్ కంపెనీకి విద్యుత్ సరఫరాను విద్యుచ్ఛక్తి మండలివారు నిలిపివేశారని, అనంతరము అది మంత్రి దృష్టికి వచ్చిందని వారు ముఖ్యమంత్రికి నివేదించగా విద్యుత్ సరఫరా పునరుద్ధరింపబడిందని సభ్యులు ఆరోపించారు.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ సి. వి. కె. రావు మాట్లాడుతూ ఆ కంపెనీవారు కాంగ్రెసుపార్టీ నిధికి ఆరు లక్షల రూపాయలు విరాళం ఇచ్చినందున విద్యుత్ సరఫరా పునరుద్ధరింపబడిందని ఆరోపించారు.

శ్రీ వంకా సత్యనారాయణ ఆ కంపెనీ ఫైలుపై ఎవరు సంతకం పెట్టారో తెలియజేయాలని పట్టుబట్టారు.

ఈ దశలో పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ జలగం వెంగళరావు జోక్యం చేసుకుని ఆ కంపెనీవారు విద్యుచ్ఛక్తి మండలికి నాలుగు లక్షల రూపాయలు ధరవతు చేశాకనే విద్యుత్తు సరఫరా పునరుద్ధరింపబడిందన్నారు.

కంపెనీ పనిచేయకపోతే వారు విద్యుచ్ఛక్తి మండలికి బకాయి ఉన్న 19 లక్షలు రాబట్టడం దుర్లభమనీ, కావున కంపెనీ పనిచేయడం అవసరమనే భావంతో ముఖ్యమంత్రి మంత్రివర్గ స్థాయిలో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని, శ్రీ వెంగళరావు స్పష్టం చేశారు. అధికార పక్షం నిజాయితీని తడవతడవకు ప్రతిపక్షం శంకిస్తున్నదని, అధికార పక్షంలో కూడా ప్రతిపక్షం కంటే ఎక్కువ నిజాయితీపరులు ఉన్నారని శ్రీ వెంగళరావు పేర్కొన్నారు.

గరివిడి ఫెరో అల్లాయిస్ కంపెనీ మూత పడితే మూడు వేలమంది కార్మికుల ఉపాధి దెబ్బతింటుందని, అంతేకాక అక్కడ ఉత్పత్తులు ఎగుమతులకు దోహదం చేసేటట్లు వంటివని అందువల్ల ప్రభుత్వము ఆ సంస్థకు విద్యుచ్ఛక్తి పునరుద్ధరణకు అంగీకరించవలసి వచ్చిందని పరిశ్రమల మంత్రి చెప్పారు.

అంతేగాక కంపెనీ బకాయిల క్రింద నెలకు రెండు లక్షల రూపాయల వంతున చెల్లించాలని షరతు పెట్టామని కూడా శ్రీ వెంగళరావు చెప్పారు.

అంతకుముందు శ్రీ సత్యనారాయణ, శ్రీ శ్రీకృష్ణ అడిగిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు మంత్రి శ్రీమతి జయప్రద సమాధానమిస్తూ 1969లో జరిగిన ఒడంబడిక సమయంలో ఫెరోఅల్లాయిస్ సంస్థ విద్యుచ్ఛక్తి మండలికి 24 లక్షల రూపాయలు బకాయి పడిందని అన్నారు. బకాయిల మూలంగా వారికి విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరిగిందని అన్నారు. ఆ కంపెనీవారు తమ ధరవతు కూడా ప్రభుత్వానికి చెల్లించి వేశారని, కాగా 19 లక్షల రూపాయలు బకాయి ఉందని శ్రీమతి జయప్రద చెప్పారు.

బకాయిల క్రింద నెలకు రెండు లక్షల రూపాయలు చెల్లించడానికి ఇప్పుడు వారు అంగీకరించారని మొదటి వాయిదా ఈ నెల 15వ తేదీకి చెల్లించవలసి ఉందని ఆమె వివరించారు. కంపెనీ లాభాలు ఆర్జించక పోవడంతో 1971 నుండి బకాయిలు పడిందని ఆమె చెప్పారు. కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని ప్రభుత్వం తిరిగి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించిందని శ్రీమతి జయప్రద పేర్కొన్నారు.

ఈ దశలో మంత్రికి సభ్యులకు మధ్య వాదోపవాదాలు జరిగాయి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ రిపబ్లికన్ ఈ కంపెనీలకు కాంగ్రెసువారికి సంబంధాలు ఉన్నాయని ఆరోపించారు. పేదవారు అయిదు రూపాయలు బకాయిలు చెల్లించకపోతే విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నారని, పెద్దవారు లక్షల రూపాయలు బకాయిలు ఉన్నా విద్యుత్ సరఫరా చేయడం శోచనీయమని అన్నారు.

పరిశ్రమల మంత్రి జోక్యం చేసుకుని పరిస్థితిని వివరించిన పిదప సభాపతి ఈ ప్రశ్నపై చర్చను ముగింపు చేశారు.

బలహీనవర్గాల సంక్షేమం: విడిగా సచివాలయం ఏర్పాటు

మంత్రి శ్రీ మండలి వెల్లడి: సాంఘిక సంక్షేమశాఖ పద్దుపై అసెంబ్లీ చర్చ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 10: బలహీన వర్గాల సంక్షేమానికి బాధ్యత వహిస్తున్న శాఖలు కొత్తపంథాను అనుసరించవలసి వున్నందున ఇందుకు ప్రత్యేకంగా సచివాలయం ఒకటి ఏర్పాటు చేయబడుతుందని నేడు శాసనసభలో తమ శాఖ బడ్జెట్టు పద్దులను చర్చకు ప్రవేశపెడుతూ సాంఘిక సంక్షేమ శాఖామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు ప్రకటించారు.

ఈ పద్దుక్రింద రు. 13,02,01,300 వ్యయానికి ప్రతిపాదిస్తూ ఆయన ఇలా అన్నారు:

"బలహీన వర్గాల సంక్షేమానికి ప్రత్యక్షంగా బాధ్యత వహిస్తున్న శాఖలు కొత్త పంథాను అనుసరించవలసి వుంది. అందువల్ల ఈ శాఖను సంచాలక, సచివాలయ, స్థాయిలలో పునర్వ్యవస్థీకరించి, పటిష్టం చేయడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటున్నది. షెడ్యూలు కులాలు, షెడ్యూల్ తెగలు, విముక్తజాతులు, వెనుకబడిన తరగతులు, స్త్రీలు, పిల్లలు వారందరి సంక్షేమం దాని బాధ్యతగా వుంటుంది. అవసరమైతే బలహీన వర్గాల సంక్షేమం పై ప్రత్యేక ప్రభావం గల ఇతర పరిపాలక విభాగాలను కూడా ఈ సచివాలయం కిందకు తేవడం జరుగుతుంది. జాప్యం కాకుండా నిర్ణయాలు తీసుకోవడానికి వాటిని సత్వరంగా అమలు జరుపడానికి అవసరమైన ఇతర పరిపాలక ఏర్పాట్లు కూడా చేయబడతాయి. ప్రస్తుతం వివరాలు రూపొందించబడుతున్నాయి.

"రాష్ట్రంలోని బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రత్యేక అభివృద్ధి పథకాల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం 1972—73 సంవత్సరానికి రు 80 లక్షలు కేటాయించినట్లు శ్రీ కృష్ణారావు చెప్పారు. ఈ రు. 80 లక్షలలోను కోస్తా ఆంధ్ర ప్రాంతాలకు రు. 30 లక్షలు, రాయలసీమలో రు. 30 లక్షలు, తెలంగాణా ప్రాంతంలో రు. 20 లక్షలు ప్రత్యేక అభివృద్ధి పథకాల క్రింద ఖర్చుపెట్టడం జరుగుతుందని కూడా ఆయన వివరించారు.

ఇందులో ఇళ్లులేనిపేదలందరికీ ఇళ్లస్థలాల కేటాయించడానికి గృహాల నిర్మాణం, ప్రమాణానికి సరిపడే విధంగా తగు భూములు సేకరించడానికి వీలుగా గ్రామీణ, వ్యవసాయ భూములేని పనివారలకు ఇండ్ల స్థలాలు కేటాయించడం కోసం రు. 66.64 కోట్ల ఖర్చుతో ప్రభుత్వం ఒక పథకాన్ని రూపొం

(మిగతా 3 వ పేజీలో)

"పరీక్షాఫలితాలు వచ్చాయిగా ఇంకా ఎక్కువ అవుతుంది సంఖ్య!"

డిటెన్షన్ల రద్దువల్ల క్రమశిక్షణ రాహిత్యం

జంటనగరాలలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సదస్సు అభిప్రాయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 10: ఏడు, పది మినహా మిగతా తరగతులలో డిటెన్షన్ల రద్దు వల్ల విద్యార్థులలో చదువు పట్ల నిర్లక్ష్యం ఏర్పడింది. పాఠశాలలో క్రమశిక్షణ సన్నగిల్లింది అని ఇక్కడ ఆల్ సెయింట్స్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఎయిడెడ్, ప్రయివేట్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశంవారు పై అభిప్రాయం వ్యక్తపరిచారు. పాఠశాల వార్షిక కార్యక్రమము కోసం ఈ సమావేశం ఏర్పాటు చేశారు.

సమావేశానికి జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ఎ. జె. సోమసుందరం అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఏ విధంగా మార్గదర్శకులుగా ఉండవలసినదీ, పర్యవేక్షణ, తనిఖీ చేయవలసినది, క్యూమిలేటివ్ రికార్డుల తయారీ మొదలయిన అంశాలను వివరించారు. స్కూల్ కాంప్లెక్స్ ద్వారా అంతర్ పాఠశాల సహకారంను పేర్కొన్నారు.

ఉపాధ్యాయుల పట్ల ప్రధానోపాధ్యాయులు సానుభూతితో వ్యవహరించాలని అన్నారు. సమస్యల సత్వర పరిష్కారానికి అనుగుణంగా తమ కార్యాలయాన్ని పటిష్టం గావించి నున్నారు.

ఏడవ తరగతి పరీక్షకు హాజరు కాని వారికి, రెండు సబ్జెక్టులలో తప్పినవారికి జూలై 19వ తేదీన పరీక్షలు ఏర్పాటు చేశామని డి. ఇ. ఓ. చెప్పారు.

స్వాతంత్ర్య దిన రజతోత్సవములు సముచిత రీతిని ప్రధానోపాధ్యాయులు జరపాలని కోరారు.

డిటెన్షన్ రద్దు వల్ల సన్నా హార్కులు వచ్చినవారు, తరగతులకు గైర్ హాజరైనవారు మొదటి శ్రేణి విద్యార్థితో సరి సమానంగా పరిగణింపబడుతున్నారని శ్రీ ఎం. ఎస్. కోటేశ్వరన్ చెప్పారు. విద్యా విషయకంగా వెనుకబడిన విద్యార్థులను పక్కదిద్దడానికి గట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి సబ్జెక్టులో విడివిడిగా అధ్యాపకులు ఉండాలని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు.

అసెంబ్లీ జరుగుతుండగా ముఖ్యమంత్రి పర్యటన

శాసనసభలో విమర్శలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 10: శాసనసభ సమావేశాలు జరుగుతున్న సమయంలో ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనకు వెళ్లడం ఇవ్వాళ శాసనసభలో విమర్శలకు గురి అయింది.

ప్రశ్నోత్తరాల సమయంలో ఉద్యోగాల ప్రాంతీయీకరణ గురించి మొదటి ప్రశ్నకు ముఖ్యమంత్రి తరపున విద్యామంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి సమాధానం ఇవ్వడానికి లేచినప్పుడు ఈ సమస్య ఉత్పన్నం అయింది.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి శేకుండా సమావేశాలు జరగడం న్యాయం కాదని, ప్రజా సమస్యల పై చర్చలు జరుగుతున్నప్పుడు ముఖ్యమంత్రి ఢిల్లీ, తిరుపతి, మద్రాసు వెళ్లడం భావ్యంగా లేదని అన్నారు.

శ్రీ సి. వి. కె. రావు (ఇం): ముఖ్యమంత్రి సర్వటలకు ఎందుకు వెడుతున్నదీ సభవారికి తెలియజేసి, రెండు మూడు రోజులు ముందుగా అనుమతి పొందాలి. సభాపతి నుండి అనుమతి పొందాలి.

సభాపతి (శ్రీ రంగారెడ్డి): వారు (ముఖ్యమంత్రి) నా అనుమతి తీసుకునే వెళ్లారు.

ఈ ప్రశ్న చాలా ముఖ్యమైనదని సభ్యులు వాదిస్తున్నందున, దానిని వాయిదా వేస్తున్నామని సభాపతి శ్రీ రంగారెడ్డి ప్రకటించారు.

ఒకముంత్రి మరొకరికి సభాపతి అనుమతితో సమాధానం ఇవ్వడానికి అధికారం ఇవ్వగలమని, అధికారం పొందిన వారు సమాధానం చెప్పవచ్చునని మంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి పేర్కొన్నారు.

సభాపతి తమ తీర్పు ఇచ్చాక మంత్రి ఆ విషయాన్ని తిరిగి లేవనెత్తవచ్చా అని శ్రీ సి. వి. కె. రావు భర్మసందేహం లేవదీశారు. తమ అనుమతి పొందిన పిదపే మంత్రి ఆ విషయం చెబుతున్నారని, ఇందులో దోషం ఏమీ లేదని సభాపతి చెప్పారు.

ఉద్యోగాల ప్రాంతీయీకరణ ప్రశ్న తర్వాత ముఖ్యమంత్రి పరిధుల కొన్ని ప్రశ్నలకు విద్యా శాఖామంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి సమాధానమిచ్చారు.

వరంగల్లులో పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రం

— రు 45 లక్షలతో ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 10: వరంగల్లులో పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రాన్ని రు 45 లక్షలతో నెలకొల్పారు. అందులో రాష్ట్ర ప్రభుత్వం రు 25 లక్షలు యిచ్చింది.

స్థలం కొనుగోలు, తాత్కాలిక భవనాల ఏర్పాటు, పరిపాలనా సిబ్బందికి, తదితర సిబ్బందికి జీతాలు చెల్లింపు నిమిత్తం ఈ గ్రాంటు యిచ్చారు.

భూమి స్వాధీనానికి కేటాయించిన రు. 1.50లు మినహా మిగతా సొమ్మును పూర్తిగా వినియోగించారు.

విశ్వవిద్యాలయ కేంద్రం సాలువారీ ఖర్చుకు 1972 ఏప్రిల్ మొదటి తేదీనుండి సాలుకు రు. 7.75 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది. బ్లాకు గ్రాంటును తగినంతగా పెంచారు. 90 మంది విద్యార్థులు ఉండడానికి వీలుగా హాస్టలును నిర్మించారు. దీనికి రు. 5.42 లక్షలు ఖర్చయింది. ఈ ఖర్చును విశ్వవిద్యాలయ నిధుల సంఘంవారు, రాష్ట్ర ప్రభుత్వం సరిసమానంగా పంచుకుంటారు.

సిమ్లా ఒప్పందానికి చౌ ఎన్‌లై హర్షం

పెకింగ్, జూలై 10:

సిమ్లా అధినాయక సమావేశంలో భారత, పాకిస్తాన్‌లు ఒప్పందం కుదుర్చుకున్నందుకు చైనా ప్రధాని చౌ ఎన్ లై తన సంతోషాన్ని వ్యక్తంచేశారు. ఆసియాలో ఉద్రిక్తతల సడలింపునకు తోడ్పడే కొత్త పరిణామాలలో ఇది ఒకటి అని ఆయన అభివర్ణించారు.

శ్రీ జుల్ఫికర్ అలీ భుట్టో, సిమ్లా అధినాయక చర్చలకుముందు తాను ప్రకటించిన సహేతుకమయిన షరతులకు ఇరువురికి కట్టుబడి వుండడం ద్వారా భారత్, పాక్ ఒప్పందానికి దోహదం చేశారని చైనా ప్రధాని శ్రీ చౌ ఎన్ లై పేర్కొన్నారు.

జపాన్‌లో తనకా ప్రభుత్వం ఏర్పాటు కావడం, ఉత్తర, దక్షిణకొరియాల మధ్య ప్రాథమిక ఒప్పందం కుదరడం మరో రెండు కొత్తపరిణామాలుగా చౌ ఎన్ లై పేర్కొన్నారు. ఎమెని ప్రతినిధివర్గం గౌరవార్థం ఏర్పాటైన విందు సమావేశంలో ప్రసంగిస్తూ చౌ ఎన్ లై పై విషయాలు చెప్పారు.

పాకిస్తాన్ జాతీయ శాసనసభ ప్రారంభం

సిమ్లా ఒప్పందాన్ని ఆమోదించాల్సిందిగా కోరుతూ మంత్రిచే తీర్మాన ప్రతిపాదన

న్యూఢిల్లీ, జూలై 10: సిమ్లా ఒప్పందాన్ని గురించి చర్చించడానికి పాకిస్తాన్ జాతీయ శాసనసభ ప్రత్యేక సమావేశం ఈ ఉదయం ప్రారంభమైందని పాకిస్తాన్ రేడియో వెల్లడించింది.

సిమ్లా ఒప్పందాన్ని ఆమోదించవలసిందిగా కోరుతూ పాకిస్తాన్ న్యాయశాఖ మంత్రి శ్రీ మహమూద్‌అలీ కసూరి తీర్మానాన్ని ప్రతిపాదించారు.

ప్రత్యేక సమావేశం ప్రారంభమవగానే కొందరు సభ్యులలేచి, కరాచీలో భాషావివాదం వల్ల ఏర్పడిన పరిస్థితి చర్చించాలంటూ పట్టుబట్టారు.

అధ్యక్షుడు శ్రీ భుట్టో మాట్లాడుతూ భాషావివాదం పై చెలరేగిన అల్లర్లను, దవుర్జన్య కాండను గర్హించారు. ఇవాళ తమ సింధు రాష్ట్రానికి చెందిన వివిధ వర్గాల ప్రతినిధులను కలుసుకోబోతున్నామని అంగీకారయోగ్యమైన ఒప్పందం సాధించడానికి వారితో చర్చిస్తానని చెప్పారు.

జాతీయ శాసనసభ సిమ్లా ఒప్పందాన్ని చర్చించి ఆమోదించడానికీ, లేదా నిరాకరించడానికి 2 నుంచి 5 రోజుల వరకు పట్టవచ్చునని మంత్రి శ్రీ కసూరి అన్నారు.

అయితే ఈ ఒప్పందాన్ని జాతీయ శాసనసభ తిరస్కరించే అవకాశం ఏమాత్రం లేదని తెలుస్తోంది. బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ గుర్తించే సమస్య కూడా ఈ సమావేశంలో చర్చకు రావచ్చునని అభిజ్ఞవర్గాలవారన్నారు.

బంగ్లాదేశ్‌ను సర్వ స్వతంత్ర దేశంగా పాకిస్తాన్ ఆగస్టు నెల మధ్యలో గుర్తించాలని ప్రభుత్వం తాత్కాలికంగా ఒక నిర్ణయానికి వచ్చినట్లు, ప్రభుత్వ వర్గాల ద్వారా తెలియవచ్చింది. అయితే శ్రీ భుట్టో షేక్ ముజిబ్‌తో సమావేశం జరగాలని ఇంకా పట్టుదలగా ఉన్నారని ఇందుకు మళ్లీ ఆయన గట్టి ప్రయత్నం చేయవచ్చునని ప్రభుత్వవర్గాలవారు అన్నారు.

వార్సా, జూలై 10: పోలెండులో నాల్గు రోజులు అధికార పర్యటన జరిపిన తరువాత భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరన్ సింగ్ నిన్న పారిస్ చేరుకున్నారు. ఆయన రాత్రి పారిస్‌లో గడిపి నేటి ఉదయం సెనగాల్ బయలుదేరుతారు. అక్కడనుండి పశ్చిమ ఆఫ్రికాలో ఆయన 10 రోజుల పర్యటన ప్రారంభమవుతుంది.

శ్రీ భవానిసేన్ మృతి

ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు

కలకత్తా, జూలై 10: భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సమితి సభ్యుడు శ్రీ భవానీసేన్ హృద్రోగంవల్ల నేటి ఉదయం హాస్పిటల్‌లో మరణించారు. వీరి వయస్సు 60 సంవత్సరాలు. ఈయనకు భార్య, ఒక కుమారుడు వున్నారు

మాంటిసోరి మహిళా కళాశాల
విజయవాడ—10
(జూనియర్ కళాశాల అండ్ డిగ్రీ కళాశాల)
ఇంటర్మీడియెట్, బి. ఏ., బి. కాం. తరగతులకు ఈ సంవత్సరము నుండి విద్యార్థినులు చేర్చుకొనబడుదురు ప్రాస్పెక్టసు, ధరఖాస్తు రూ. 3 లు పగరుగా గాని లేక మనియార్డరు ద్వారా గాని ప్రిన్సిపాలుగారి అడ్రసుకు పంపి పొందవచ్చును.
హాస్టలు వసతి కూడా కలదు.
ప్రిన్సిపాల్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

జీడిమామిడి గింజల విక్రయం

ఈ క్రింద వివరించబడిన స్థానిక పనులలోనుండి పొందబడిన ఈ సంవత్సరపు జీడిమామిడి గింజలకు కిలోగ్రాము ఒకటికి మీరు కొనదలచిన అత్యధిక ధరను తెలుపుతూ సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

నిల్వలు	దాదాపు నిల్వ చేయబడినవరుకు వివరం	వరుకు అందజేయబడు స్థలం
1. మోమిడి	8,000 కి.గ్రా	నెల్లూరు
2. తమ్మినపట్నం	5,000 కి.గ్రా.	—డిటో—
3. వత్యవేడు	1,500 కి.గ్రా.	—డిటో—
4. కావలి	5,000 కి.గ్రా.	—డిటో—
మొత్తం:	19,500 కి.గ్రా.	

1. టెండరులు పంపుటకు ఆఖరు తేది 12—7—1972 సా. 5 గంటల వరకు. అదే రోజు సాయంత్రము 5—15 గంటలకు టెండర్లు తెరువబడును.
2. ప్రభుత్వేతర సంస్థలు ఇ. ఎం. డి. రు. 200లు విడిడిగా ప్రతియొక స్థానికపనుల స్టాకునకు లేక మొత్తముగా టెండరు పంపువారు రు. 1000లు చెల్లించవలెను.

వివరములకు నెల్లూరు దక్షిణ మండలం జిల్లా అటవీశాఖ అధికారి కార్యాలయము నుండి పొందవచ్చును.

(సం.) ఎన్. ఎం. మదారుద్దీన్,
జిల్లా అటవీ శాఖాధికారి,
నెల్లూరు దక్షిణ మండలం.

ఆంధ్రప్రదేశ్ ఎండోమెంట్స్ కమీషనరు వారి కార్యాలయము, హైదరాబాద్.

Notice in C.No. C5/47571/71 తేది 24—6—72

1966 యొక్క 17 వ చట్టము— ఎ. పి. సి.&హెచ్. ఆర్. మ ఇ చట్టమునందలి —74 (1) సెక్షను నందలి నిబంధన ప్రకారము నోటీసు:

అనంతపూరు జిల్లా, గుత్తి తాలూకా, కొనకొండ్ల గ్రామమునందలి శ్రీ విరక్తి మఠము యొక్క మఠాధిపతి, సదరు మఠమునకు చెందిన యు. 16—75 భూములను యీ క్రింద వివరములగా వివరింపబడినట్లు శ్రీ ఆర్. పుల్లయ్యచెట్టికి చెందిన యు. 6—68 అతో మార్పు చేసికొనుటకు దరఖాస్తు చేసియున్నారు గాన, యీ విషయమునందు ఆసక్తి గల వ్యక్తులందరు యీ వ్యవహారములో తమకు గల ఆక్షేపణలను మరియు సలహాలను వ్రాత మూలముగా తేది 31—7—72 న లేక అంతకు ముందుగా యీ ఆఫీసునకు చేరునట్లు పంపగోరదమైనది. ఈ విషయములో కమిషనరు వారిచే, హైదరాబాద్ నాంపల్లియందు తమకు గల ఆఫీసులో తేది 31—7—72 మ. 12 గంటలకు విచారణ జరుపబడును. ఆనాడు ఎవరు కూడా హాజరుగానిచో, ఎక్సు పార్టీగా తీర్మానము చేయబడును.

షెడ్యూలు

(ఎ) జరుపదలచిన వ్యవహారముయొక్క తరహా: మఠము భూములను మార్పు చేసికొను విషయము.

(బి) ఈ వ్యవహారమునకు సంబంధించిన భూముల యొక్క సరియైన వివరములు అనగా సర్వే నెంబరు మరియు విస్తీర్ణమువగైరా మునిసిపాలిటీ హద్దులలోని అక్కమ్మెత్తవయదల హద్దు నెంబరు మరియు యింటి నెంబరు తెలుపవలెను.

షెడ్యూలు — మఠం భూములు

గ్రామం	సర్వే నెం.	విస్తీర్ణం	భూముల తరహా
గుత్తి	546	7—95	మెరక
	569	8—80	
		16—75	

శ్రీ ఆర్. పుల్లయ్యచెట్టికి చెందిన భూములు

బోయిమక్కల	112—ఏ	3—03	మెరక
	113	3—65	
		యు 6—68	

(సి) ఈ భూములకు చెందిన ల్యాండ్ రెవిన్యూ, వగైరా ....
(డి) ఈ వ్యవహారమునకు చెందిన భూములపై గల తాకట్టు మరియు తనఖా వివరములు: తనఖా వగైరాలు లేవు.

(సం) ఏ. వి. సూర్యారావు,
పి. ఏ. (జి) టు కమిషనరు

అఖిల భారత అంకెల పోటీ

ఎంట్రీ ఫీజు లేదు. మీరు కూడా ఒక బహుమతి పొందవచ్చును.



మొదటి బహుమతి: ఒక హెర్లిజన్ షెల్ ఈ ఒక స్కూటర్. రెండవ బహుమతి: ఒక టేప్ రికార్డర్ లేక ఒక రెఫ్రిజిరేటర్. 3 వ బహుమతి: (100) టోయా డిలక్స్ 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్— ఖరీదు రు. 270. 4 వ బహుమతి: (50) విక్టర్ ట్రాన్సిస్టర్ — ఖరీదు రు. 165.

మీరు చేయవలసినది

పై చూపబడిన ఖాళీగళ్లలో 10 (పది) నుండి 25 (ఇరవై అయిదు) వరకు గల అంకెలను అడ్డముగా, నిలువుగా లేక అయిదుమూలలా ఎట్లు కూడినా మొత్తము 70 (డై) వచ్చేట్లు చేయవలెను. ఒక్కొక్క అంకెను ఒకమారు మాత్రం ఉపయోగించవలెను.

ఎంట్రీ ఫీజు: ఎంట్రీ ఫీజు లేదు. ఇది ఒక పావులారిటీ పోటీ.

ఎంట్రీలు పోస్టుచేయుటకు ఆఖరుతేది 20—7—72. ఫలితములు తేది 10—8—72

3	19	15	6
13	8	9	12
10	11	14	7
16	5	4	17

నిబంధనలు:—(1) ఎంట్రీలు పంపుటకు సాదా కాగితము ఉపయోగించండి. (2) పవరణలు, దిద్దులు, వగైరాలు గల ఎంట్రీలు నిరాకరింపబడును. (3) ప్రమోటర్ల తీర్మానము శాయస్కమైనది. మరియు పట్టబద్ధముగా న్యాయమైనది. ఈ పోటీవిషయములో ఇదియొక ముఖ్యమైన షరతు. (4) ఎంట్రీలయొక్క క్రమం మారియొక్క అఫిషియల్ పీర్డ్ సొల్యూషన్‌తో సరిపోల్చి ఖచ్చితముగా చూడబడును. (5) మొదటి బహుమతి మా అఫిషియల్ పీర్డ్ సొల్యూషన్‌తో పక్రమముగానున్నట్లు కనుగొనబడినదానికి యివ్వబడును. (6) రెండవ బహుమతి ఒక తప్పు వున్న ఎంట్రీకి యివ్వబడును. (7) మూడవ బహుమతి 100 మా అఫిషియల్ రిజల్టులో యే అంకె గాని, యే వరుసలోగాని సమానముగా వున్నవారికి యివ్వబడును. (8) నాలుగవ బహుమతి ప్రమోటర్లకు సంతృప్తిగా నున్నట్లు తలచిన 50 ఎంట్రీలకు యివ్వబడును. (9) గెలుపొందినవారు, సదరు బహుమతులను పొందుటకు లెదర్‌కేసు హోస్టేజి, స్కీకింగు, లైసెన్సు ఫీజు వగైరాలను చెల్లించవలెను. (10) 2 వ మరియు 3 వ బహుమతులను పొందిన వారు ఖర్చులతో కూడా ట్రాన్సిస్టర్ ఖరీదులో సగము చెల్లించవలెను. (11) అంకెలు మరియు పీ అడ్రసు ఇంగ్లీషు లేక హిందీలో వ్రాయండి. (12) ఒక కుటుంబం ఒక ఎంట్రీ మాత్రమే పంపవలెను. (13) కటింగ్‌ను లేక కాపీని లేక నిబంధనలను ఉంచుకోండి. భవిష్యత్తులో ఉపయోగపడగలదు.

Morgan International
Ganga Ram Vatika, Tilak Nagar, New Delhi—18.

నర్సాపురం తాలూకాలో వరి నారు కొరత

అధిక వర్షాల ఫలితంగా: వ్యవసాయ పనులలో జాప్యం: రైతాంగం ఇబ్బంది

నరసాపురం, జూలై 10: పశ్చిమ గోదావరి జిల్లా, నరసాపురం తాలూకాలో వేలాది ఎకరాలలో నేటి వరకు నాట్లు వేయలేదు. ప్రకృతి ఈ సంవత్సరం రైతాంగానికి ప్రతికూలంగా ఉన్నదేమో అనిపిస్తున్నది. దానికి తోడు నిదర్శనమే— నరసాపురం కాల్వ దాటి ఆలస్యంగా కట్టివేసే నీరు జూన్ 13వ పి. డబ్ల్యు. డి. వారు వదిలారు. ఇందుకు కారణం అధికారులను ప్రశ్నిస్తే మురుగు కాల్వల పరమ్మత్తులు చేస్తున్నామని మరికొన్ని అనివార్య కారణాలు ఒత్తిడులు వలన నీరు ఆలస్యంగా విడిచిపెట్టడం జరిగిందని సమాధానం ఇచ్చారు.

కాల్వ కట్టే ముందు రైతులకు నారు పుళ్లకు కావలసిన నీరు సకాలములో అందలేదని రైతాంగం చెప్పారు. ఈ తాలూకాలో ప్రుగుశిర ప్రవేశించిన వారం రోజులలో అనగా జూన్ 15వ తేదినాటికి పల్లపు వ్యవసాయం సాగు చేయటం కద్దు. మే 10వ తేదిలోగా పోసిన ఆకుమళ్లను (ముదురాకు మళ్ళు) రైతాంగం నాటా ఆగవాట్లుపడి మొక్క తళ్ళు పెట్టుకున్నందున 25 శాతం పుళ్లు పోయినా 75 శాతం కొద్ది మంది రైతాంగం నిలబెట్టుకోగలిగారు.

మే 15వ తేదీ పిమ్మట పోసిన ఆకు మళ్లకు నీటి సరఫరా లేక, ఎండ దెబ్బకు తట్టుకోలేక 45 శాతమైనా పోయాయని రైతాంగం ఆందోళన చెందుతున్నది.

ముదురాకు పోయిన రైతాంగం మరల ఆర్ద్రకార్తిలో అనగా జూన్ 21 తరువాత ఆకుమళ్లు పోశారు. రైతాంగం దురదృష్టమా అన్నట్లు ఆకుమళ్లు పోసినలగాయతు నిన్న మొన్నటి వరకు ఎడతెరిపి లేకుండా వర్షాలు ప్రతిబంధం పడుతున్నవి. అందు వలన లేతగ పోసిన మళ్లు కూడా తిరగబడి నాశనమయినాయని రైతాంగం బాధ పడుతున్నారు.

నాట్లు వేసే కాలం దాటి పోతోందని రైతాంగం ఇతర తాలూకాలకు ఆకు నిమిత్తం రాత్రింబవళ్లు తిరుగుతున్నారు.

పెద్ద రైతాంగం తమకు అవసరమైన ఆకు ఉపయోగించుకొని సామాన్య రైతుకు మిగిలిన ఆకు ఉచితంగానో లేక స్వల్ప ధర తీసుకుని యిచ్చే అలవాటు ఈ తాలూకాలో అనాదినుండి సాంప్రదాయమైనది ఉంది. ఈ సంవత్సరం పెద్ద రైతాంగమే ఆకు కరువై కుంచం విత్తనాల వచ్చిన ఆకు రు. 15లు నుండి రు. 20లు వరకు కొనుటకే చేస్తున్నారు.

వర్షాలు ఆలస్యంగా కురిసినందున పల్లం భూములను, మెరక భూములను నాట్లు వేసే అదను ఒక్కసారిగా వచ్చింది. లోగడ ఈ రోజుల్లో నాట్లు వేసేందుకు ఆడ కూలీకి రు. 2.50లు, మగ కూలీకి రు. 2.75 లేక 3.00లు మించి రైతు ఇచ్ఛనవసరము ఉండేదికాదు, అటువంటిది ఇప్పుడు ఆడ కూలీకి రు. 4.50లు, మగ కూలీకి రు. 5 లు కూలి ఇచ్చి నాట్లు వేయించుకుంటున్నారు. భూసంస్కరణలు ధర్మమా అని తమకు ఎవరూ రు. 100లు కూడా బదులు ఇవ్వటం లేదని మార్వాడీల వద్దకు, వడ్డీ వ్యాపారస్తుల వద్దకు వెడితే వీ ఇంట్లో బంగారం ఉంటే తీసుకు రమ్మన్నారని, అందుకుకూడా సమ్మతించి ఇంట్లో ఉన్న బంగారం పదువు పెడితే వెయ్యి రూ పాయలు కూడా రాలేదని ఒక గ్రామంలో పది ఎకరాలు వ్యవసాయం చేస్తున్న రైతు తన బాధను వ్యక్తపరిచారు. ఈ ప్రకారము మరి రెండు, మూడు సంవత్సరాలు విపత్కర పరిస్థితులు సంభవించిన రైతే తన భూమిని స్వయంగా ప్రభుత్వానికి అప్పజెప్పే పరిస్థితులు సంభవించగలవని అన్నారు.

నాట్లు సమయంలో అవసరమైన ఎరువులు కూడా కంట్రోలు రేట్లకు లభించటం లేదని, బ్లాక్‌మార్కెట్ రేటుకు కొనలేక ఈ సంవత్సరం ఎరువులు వేయటమే విరమించామని కొన్ని గ్రామాలలో రైతాంగం తెలియజేశారు.

మే, జూన్ నెలలలో వీచిన వేడిగాడ్పుల వలన ఈ తాలూకాలో ముఖ్యంగా కోస్తా తీర ప్రాంతంలోగల కొబ్బరి తోటలు, లేత పర్వి తోటలకు నష్టం వాటిల్లింది. ఎండలకు కొబ్బరి చెట్లు, ఆకులు వంగి, వుచ్చు పల్లచేలల్లో నారుమళ్ళుఉరకదెబ్బతింటున్నాయి. పేనివికాలంలో ఎండలువల్ల ముదురుఆకు మళ్ళు వాడిపోయి, సకాలంలో వర్షాలులేక దుక్కులు దున్నటము జరుగలేదు. కాబులెలు జూన్ మొదటి వారంలో రావటం వల్ల పూడ్చులు పెనుకబడ్డాయి.

అధికవరాలు చేలమునిగిపోయి పూడ్చులకు దిలులేకుండా పోవటమే కాకుండా దుక్కులు దున్నటానికి దమ్ముచేయుటకు ఎమయూనిట్ ట్రాక్టర్లు లభ్యం కాక రైతులు తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నారు.

ఈ మధ్య ప్రవేశ పెట్టిన అర్థికెచ్చు మరాలంగా సామాన్య రైతులు వ్యవసాయానికి అప్పులు దొరకక తీవ్ర ఇబ్బందికి గురి అవుతున్నారు. యీ పరిస్థితిలో, ముఖ్యంగా దేశంలో తాండవిస్తున్న ఆహార కొరత తరుణంలో రైతులకు సకాలంలో అప్పులు, ఎరువులు సప్లయిచేసి దేశంలోప్రస్తుత ఆహారకొరత తీర్చవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఎంతైన ఉన్నదని రైతులు భావిస్తున్నారు.

(స్వ. వి.)

ఏజెంట్లు కావలెను

1973—గ్రేట్ పిక్చర్ క్యాలెండర్లకు ఆర్డర్లు పొందుటకై ఏజెంట్లు కావలెను. మంచి కమిషన్. వివరములకు: Theres Calendars, P. B. No. 157, Sivakasi.

భీమవరం మునిసిపాలిటి

టెండరు నోటీసు

ఈ క్రింద ఉదహరింపబడిన స్థిర పరిమాణము గలిగిన రవుండు స్టీల్ రాడ్స్ (Round Steel Rods) సప్లై చేయుటకుగాను సీలువేయబడిన టెండర్లు, ఈక్రింది సంతకముదారుచేగాని, లేక వారిచే నియమింపబడిన వేరొకరిచేగాని 20—7—72 తేది సాయంత్రం 4 గం. లోగా మునిసిపల్ ఆఫీసుకు అందులాగున కోరబడుచున్నవి. సదరు టెండర్లు అదే రోజు సాయంత్రం 4—30 గంటలకు హాజరుకాగోరు టెండరు దార్ల సమక్షమున తెరువబడును. టెండరు పెట్టుకొనదలచినవారు రూ. 660 లు మునిసిపల్ ఆఫీసులో ధరావత్తు కట్టి సదరు చలానా టెండరులో జతపరచవలెను.

టెండరుదారులు వారి స్వంత లెటరు హెడ్స్‌పై బరువు సప్లయి చేయు ప్రదేశమును నిర్దేశించుమా వెయ్యి కేజీలకు వారి రేట్లను తెలుపవలెను.

టెండరు షరతులు మొదలుగాగల వివరములు మున్సిపల్ ఇంజనీయరుగారి ఆఫీసు నుండి తెలుసుకొనవచ్చును.

10 మి.మి. రవుండ్‌రాడ్స్	(3/8")	800కేజీలు
12 మి.మి. ,,	(1/2")	800,,
18 మి.మి. ,,	(3/4")	300,,
24 మి.మి. ,,	(1")	150,,
30 మి.మి. ,,	(1 1/4")	500,,

(సం.) కె. హనుమంతరావు,
మున్సిపల్ కమిషనర్.
మున్సిపల్ ఆఫీసు, భీమవరం.

మాడుగుల గ్రామ పంచాయతి

టెండరు నోటీసు

తే. 22—7—72ది శనివారం మధ్యాహ్నం 4 గంటల వరకు మాడుగుల పంచాయితీ ఆఫీసువద్ద ఈ దిగువ సంతకదారునిచేగాని వారి అనుమతి పొందినవారివల్లగాని ఈ దిగువ సప్లయిలకు, హక్కులకు టెండర్లు పిలువబడుచున్నవి. అయిటమునకు ఎదురుగా చూపిన సొమ్ము ధరావత్తు చెల్లించినవారు మాత్రమే పాల్గొనవలెను. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును:

	వివరం	ధరావత్తు
1.	కన్సర్‌వెన్సీ ఎద్దులరెంటికి మార్చి 73 వరకు దానా సప్లయి చేయుట అయిటంవారి రేట్ల కెజి 1కి తెలుపవలెను.	రు. 10
2.	కన్సర్‌వెన్సీ ఎద్దులు రెంటిని తీసుకుని పోయే హక్కు	రు. 25
3.	ఈ పంచాయితీలో తయారయిన కంపోస్ట్ తీసుకొని పోయే హక్కు	రు. 10
4.	పంచాయితీ సిబ్బందికి యూనిఫారము దుస్తులు కుట్టుటకు	రు. 5

ఎ. యస్. వి. శర్మ,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మాడుగుల తాలూకాలో కురుస్తున్న అధికవర్షాల

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు నెం. 13/1972 కు సవరణ నెం. 1

పని పేరు:— కాజీపేట—బల్లార్షా సెక్షనులో పెద్దంపేట—సుంచిరియల్ మధ్య గోదావరి బ్రిడ్జి వద్ద 264/4—265/10 పట్టా నెం. 142 పంతెనకు సూపర్ స్ట్రక్చర్‌లో బెడ్ మరియు బేరింగ్ ప్లేట్స్‌తోనూ 44 నెం. స్పాన్ గర్డర్లు 24.40మి. (80'—0") క్లియర్ స్పాన్ గర్డర్లు, సరఫరా, ఫ్యాబ్రికేషన్, ఎరెక్షన్ మరియూ స్టీల్‌వర్కు.

పై పనికి టెండర్లు స్వీకరించు చివరి తేది 17—7—72ను 17—8—72 సా. 3 గంటల వరకు పొడిగింపబడినదైనది. టెండర్లు 17—8—72 సా. 3—30 గంటలకు తెరువబడును. టెండరు పేపర్లను పోస్టు ద్వారా 10—8—72 వరకును, స్వయంగా 10—8—1972 సా. 3 గంటలవరకును ఈ ఆఫీసులోనూ మరియు డివిజనల్ ఇంజనీర్, డబ్లింగ్ దక్షిణ మధ్య రైల్వే, కాజీపేట వారి ఆఫీసులోను జారీ చేయబడును. ధరావత్తు డబ్బును 17—8—1972 మ. 2 గంటలలోపు చెల్లించవలెను. ఇతర నిబంధనలలో మార్పులేదు.

చీఫ్ ఇంజనీర్ (సర్వే & కన్‌స్ట్రక్షన్)
ద. మ. రైల్వే, సికింద్రాబాద్.

Pub 156/72-73

విశ్వభారతి విద్యా నికేతన్ ఆదర్శం

గుడివాడలో మెట్రిక్‌లో నూటికి నూరు శాతం ఫలితాలు

గుడివాడ, జూలై 10: విశ్వభారతి విద్యా నికేతన్ పాఠశాల నుండి ప్రథమముగా మెట్రిక్యులేషన్ పరీక్షకు హాజరయిన మొదటిజట్టు విద్యార్థులు నూరు శాతము విజయమును సంపాదించిన పిందర్భాన్ని పురస్కరించుకొని డా: ఎం. కుటుంబరావు అధ్యక్షతను విద్యా నికేతన్ ఆవరణలో మెట్రిక్యులేషన్ ఉపాధ్యాయులకు సన్మానసభ ఏర్పాటు చేశారు. ఎ. ఎస్. ఆర్. కళాశాల అధ్యక్షులు డా: పై. వెంకటేశ్వరరావు ప్రసంగించారు.

విశ్వభారతి విద్యానికేతన్ సంస్థాపకులు శ్రీ పొన్నూరి శ్రీనివాసరాయణ సన్మాన సభ ఏర్పాటు చేయుటకు గల కారణములను వివరించారు. డా: ఎం. కుటుంబరావు గారు వ్యవస్థాపకులయొక్క ఉన్నతాశయములను కార్యదక్షతను ప్రశంసించారు. ఉపాధ్యాయుల సామర్థ్యమును పట్టుదలను విద్యార్థులపై ప్రత్యేకముగా చూపిన శ్రద్ధను చేసిన కృషిని ప్రశంసించారు.

డాక్టరు. పై. వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ మొదటి జట్టు విద్యార్థులు ఏర్పరిచిన ఆదర్శమును భవిష్యత్తులోగూడా నిచ్చటి విద్యార్థులు నిలబెట్టవలసి యున్నదన్నారు.

అధ్యక్షులు డా: ఎం. కుటుంబరావు మెట్రిక్యులేషన్ ఉపాధ్యాయులను చందన తాంబూలాలతో సత్కరించి మహాతపస్వులతో బహూకరించారు. పాటశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఆర్. సత్యనారాయణ తమకు గావించిన సన్మానమునకు వ్యవస్థాపకులకు కృతజ్ఞతను తెలిపారు. మెట్రిక్ విద్యార్థుల తరపున ఎన్. సుధాకర్ మాట్లాడారు. (స్వ.వి.)

అక్కుళ్ళధర పెరుగుదల

విజయవాడ, జూలై 10: పట్టణంలో బియ్యంరేటు పెరిగిపోయింది. అక్కుళ్ళ మిల్లుదగ్గర ధర క్వింటాల్‌కు 122 రూపాయల దాకా వున్నదని, నెంబర్ ధర క్వింటాల్‌కు 150 దాకా వున్నది అని తెలుస్తున్నది. మార్కెట్‌లో ధర పరి రు. 5 దాకా వుండ వచ్చును. సూపర్ బజారుకు మాత్రం 800 క్వింటాల్‌ల దాకా ఆహార సంస్థవారి సన్న బియ్యం విడుదలైనాయి ఇవి వచ్చే నెల కూడా మరో 800 క్వింటాల్‌ల వరకు సూపర్ బజారుకు అందగలవని తెలిస్తోంది.

పట్టణంలో నిత్యావసర వస్తువుల గిరాకీ ఏర్పడ్డది. పప్పుదినుసులు క్వింటాల్‌కు 50 నుంచి 60 రూపాయల దాకా పెరిగినట్లు చెపుతున్నారు.

కొణకంచి, భీమవరం, బండ్లపాడు పాటశాలల ఆదర్శం

బందరు, జూలై 10: కృష్ణాజిల్లాలోని కొణకంచి, భీమవరం, బండ్లపాడు లోని పరిషత్ ఉన్నత పాటశాలల్లో ఎస్. ఎస్. సి. పరీక్షలలో రూటికి నూరు శాతం ఫలితాలు సాధించాయి.

పుస్తకములు

రేడియో మెకానిజం ఇంటివద్ద నేర్చుటకు పూర్తికోర్సు తెలుగు పుస్తకములు రు 23/— సుభాష్ రేడియో హౌస్, సికిందరాబాద్, ఆంధ్రప్రదేశ్.

హోమియోపతి వైద్య విధానముపై తెలుగులో సమర్థవంతమైన పోస్టల్ ట్యూషన్ యివ్వబడును.

ప్రాస్పెక్టస్ కొరకు మాకు వ్రాయండి.
ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపాత్స్
27—1—24 ఏలూరురోడ్
గవర్నరుపేట, విజయవాడ—2.

చీరాల మునిసిపాలిటి

టెండరు నోటీసు

1972—73వ సంవత్సరమునకు చీరాల మున్సిపాల్టికి కావలసిన పబ్లిక్ వర్క్సు సామానులు, లైటింగు సామానులు, కన్‌సర్‌వెన్సీ సామానులు, స్వీపరీ సామానులు, కొబ్బరి నూనె, బారు సబ్బులు వగైరాలకు కావలసిన సీల్డు టెండర్లు తేది 20—7—1972 సాయంత్రము 4 గంటల వరకు శ్రీ మున్సిపల్ కమీషనరు గారిచేగాని లేక వారి అధికారము పొందిన వారిచేగాని స్వీకరించబడును.

టెండరు షెడ్యూళ్లు మరియు ఫారముల ఖరీదు 18—7—1972 తారీకు సాయంత్రము 5 గంటలలోపు మున్సిపల్ ట్రెజరీలో చెల్లించి సదరు చలానాను మున్సిపల్ ఇంజనీరు గారి ఆఫీసులో యిచ్చి 19—7—1972 తేదిన వాటిని పొందవచ్చును. టెండరు ఫారములు ధరావతులు తదితర వివరములు ఆఫీసు పని చేయు కాలములో వచ్చి తెలుసుకొనవచ్చును.

(సం.) యం. గోవిందరాజు, ఎం. ఏ
మున్సిపల్ కమీషనరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సవరణ

కొన్ని అనివార్య కారణములవల్ల పశు వైద్యమునకు పనికివచ్చు మందులు సరఫరాచేయుటకు గాను టెండర్లు చేరు ఆఖరుతేది —7—72 నుండి తి.25—7—72 సా.3—00గంటల వరకు పొడిగించబడినది. టెండర్లు అదే రోజున సా.3—30 గంటలకు తెరువబడును.

ప్రాంతీయ పశు సంవర్ధకశాఖ సహాయ అధికారి. రాజమండ్రి—3

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

వోకేషనల్

1972-73 విద్యా సంవత్సరమునకు కాలేజ్ ఆఫ్ నర్సింగ్, పోలీసుగూడా, హైదరాబాద్—4 నందుగల 4 యేండ్ల బి.ఎస్‌సి. (నర్సింగ్) డిగ్రీ కోర్సునందు అభ్యర్థులు ప్రవేశించు విషయమై.

కాలేజ్ ఆఫ్ నర్సింగ్, హైదరాబాద్—ఏ. పి. యందు గల 4 యేండ్ల బి. ఎస్‌సి. (నర్సింగ్) డిగ్రీ కోర్సునందు 1972—73 విద్యా సంవత్సరమునందు ప్రవేశమునకై భర్తీ చేసిన దరఖాస్తులను దాఖలు చేయుటకై లోగడ నిర్ణయింపబడిన ఆఖరు గడువు తేది 7 — జూలై 1972 నుండి యివ్వడం 20 జూలై 1972నకు పొడిగింపబడినదైనది.

పై తేదీకి తరువాత యేవైనా దరఖాస్తు ఫారములు అందుకొనబడిన యెడల, సదరు దరఖాస్తులు గమనింపబడవు.

(బి. హెచ్. ఎ. ఖాన్),
ప్రిన్సిపల్,
కాలేజ్ ఆఫ్ నర్సింగ్, హైదరాబాద్(ఏ.పి.)

అసిస్టెంటు కలెక్టర్ ఆఫ్ కస్టమ్స్ వారి ఆఫీసు,

కస్టమ్స్ డివిజన్, నెం 35—పి. డి. రాజన్ రోడ్. మధురై—2.

మోటారు బండ్లు మరియు మోటారు సైకిళ్ళు వేలము అమ్మకము

స్వాధీనము చేసుకొనబడిన యీ క్రింద వివరించిన మోటారు బండ్లు, మరియు మోటారు సైకిళ్లు తేది 24—7—72 ఉ. 11 గంటలకు అసిస్టెంటు కలెక్టర్ ఆఫ్ సెంట్రల్ ఎక్సైజ్, కస్టమ్సు డివిజన్, 35—పి. టి. రాజన్ రోడ్, మధురై—2, తమిళనాడు వారి ఆఫీసునందు బహిరంగ వేలములో విక్రయింపబడును.

ఈ బండ్లు తనిఖీకి యే పని దినమునందైనా ఉ. 10 గంటల నుండి సా. 5 గంటలవరకు తనిఖీకి లభించగలవు.

వేలము షరతులు వేలమువాడు పొందవచ్చును.

వ.నెం.	కారు నెంబరు	ఇండి వివరము	ఉన్న స్థలము
1.	68/70—71 వాగనట్టం,	స్టుడిబేకర్ ప్రెసిడెంట్ కారు నెం: MDS 3677 —1947 మాడల్ ఆరు సీలిండర్లు.	అసిస్టెంటు (కలెక్టర్) ఆఫ్ సెంట్రల్ ఎక్సైజ్ వారి ఆఫీసు, కస్టమ్సు డివిజన్, 35—పి.టి. రాజన్ రోడ్, మధురై — 2, తమిళనాడు.
2.	230/70—71 వాగనట్టం.	అంబాసిడర్ కారు నెం: MDY — 4875 1957 మాడల్, నాలుగు సీలిండర్లు.	—డిటో—
3.	306/69—70 రామేశ్వరం.	ఒక హెూండా మోటారు సైకిల్—క్రొత్తది—ఇంకా కూర్చబడలేదు.	—డిటో—

davp 532(31)/72

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనులు (రహదార్లు మరియు భవనములు) శాఖ

సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయము,
నెల్లూరు సర్కిల్, నెల్లూరు. టెలిఫోను నెం. 1085

చిట్ టెండరు నోటీసు నెం. 5/72—73

సీలువేసిన టెండర్లు లమ్‌సమ్ కాంట్రాక్టు పద్ధతిపై నెల్లూరు రహదారులు మరియు భవనములు శాఖ, నెల్లూరు సర్కిలు, సూపరింటెండింగు ఇంజనీరువారిచే ఈ క్రింద ఉదహరించిన పనులకు ఎదురుగా సూచించిన ప్రకారము రిజిస్టరు అయిన కంట్రాక్టర్లనుండి తేది 19—7—72 మధ్యాహ్నము 3 గంటలవరకు (ఐ.ఎస్.టి.) నెల్లూరులో వారి కార్యాలయమువద్ద తీసికొనబడును. టెండర్లు అదేరోజు మధ్యాహ్నము 3—30 గంటలకు సూపరింటెండింగ్ ఇంజనీరువారుగాని, వారిద్వారా అధికారము పొందినవారుగా తెలిపెదరు.

టెండరు షెడ్యూలు కోరువారు తాము సివిలు పనులకు సరియగు క్లాసులో కాంట్రాక్టర్లుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రజా పనులు శాఖలో రిజిస్టరు అయినట్లు దాఖలా చూపవలయును.

వరుస నం.	పనియొక్క పేరు	పనికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు	టెండరు షెడ్యూలు ఖరీదు అమ్మకపు వన్నుతో సహా	ప్రథమ ధరావత్తు సొమ్ము	పని పూర్తి చేయు కాలము	టెండరు పెట్టుటకు ఆర్హతగల్గిన క్లాసు కంట్రాక్టరు
1.	గిద్దలూరు బద్వేలు రోడ్డులో మైలు0/5లో బ్రిడ్జికట్టుట	ఒం గోలు	రు. 103.00	రు. 3900	12 నెలలు	I నుండి III
2.	ఒంగోలు చినగంజాం రోడ్డు అభివృద్ధి పథకము క్రింద కిలో మీటరు 21.318 నుండి 36.00 వరకు తారు రోడ్డు పనిచేయుట.	ఒం గోలు	103.00	9400	12 నెలలు	I నుండి III

టెండరు షెడ్యూలు కొరకు సూపరింటెండింగు ఇంజనీరు (రహదారులు—భవనములు) సర్కిలు నెల్లూరు వారికి 18—7—72 తేది సాయంత్రము 5 గం. ల లోగా వేరు నట్టు దరఖాస్తులు పంపవలయును. దరఖాస్తులలో టెండరు షెడ్యూలు ఖరీదు వాయిదా కాలములో సూచించిన విధముగా ఆ పనికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (రహదారులు—భవనములు) డివిజను వారి ఖాతాకి "III ఆదర్ రెమిటెన్సెస్" పద్దునకు ఏ గవర్నమెంటు ట్రెజరీలోనైనా జమచేసిన చలానా జతచేసి పంపవలయును. టెండరు షెడ్యూలు ఖరీదు ఏ పరిస్థితులలోను వాపసు యివ్వబడదు.

టెండరు షెడ్యూలు తేది 21—7—72 నుండి 25—7—72 వరకు పై సదుపరించిన పనులకు సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయమునుండి ఆఫీసు పని వేయు కాల పరిమితులలో పొందవలయును. పోస్టు ద్వారా టెండరు షెడ్యూలు పంపబడవు. టెండరు షెడ్యూలులు సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయము వద్దకు వచ్చి స్వయముగా తీసికొనవలయును.

సదరు సూపరింటెండింగు ఇంజనీరువారు ఏ టెండరునైనను మూ లేదా మొత్తము టెండర్లనైనను ఏ కారణము తెలుపకయే తిరస్కరించు అధికారము కల్గి యున్నారు.

ప్రజాపనులు రహదారులు మరియు భవనములశాఖ, నెల్లూరు సర్కిలు, నెల్లూరు.

(సం) నెయ్యిడి బాద్షా మహిద్దీన్
సూపరింటెండింగు ఇంజనీరు, (ఏ.పి.)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ హెల్తు ఇంజనీరింగ్ డిపార్టుమెంటు

టెండరు నోటీసు నెం: 82/717/66/72—3

సరసాపురం మంచినీటి సరఫరా పథకము క్రింద దిగువ సూచించిన పనికి అన్వయం కంట్రాక్టు మీద (31) రిజిస్టర్డు కంట్రాక్టర్లు మరియు రెవ్యూటెడ్ ఫర్మ్సునుండి సీల్డు టెండరు సూపరింటెండింగ్ ఇంజనీరు (పబ్లిక్ హెల్తు) విశాఖపట్నం—3 వారిచే 7—8—1972 తేది సాయంత్రం 3—30 గంటలలోగ తీసికొనబడి అదేరోజున సాయంత్రం 4—00 గంటలకు హాజరు కాబడిన టెండరుదారుల సమక్షమున సూపరింటెండింగు ఇంజనీరు వారిచేగాని వారి పర్సనల్ అసిస్టెంటులేగాని తెరువబడును.

| వరుస నెం | పని పేరు | టెండర్లు పిలిచిన తేది | టెండరు షెడ్యూలు అమ్మకమునకు లభించు తేది | టెండరు షెడ్యూలు సప్లయి కొరకు లప్లికేషను. చేర వలసిన కడపటి తేది | టెండర్లు పంపిన తేది |

కేంద్ర చక్కెర విధానం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన

రాష్ట్రానికి అన్యాయం జరుగకుండా తగు చర్యలు గైకొనగలమని మంత్రి శ్రీ వెంగళరావు హామీ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 10 : ఈ నెల ఒకటవ తేదీ నుంచి అమలులోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వ చక్కెర విధానంపట్ల రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన చెందుతున్నదనీ, ఈ విషయంలో ఆంధ్రకు అన్యాయం జరుగకుండా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోగలదని నేడు శాసనసభలో పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ జలగం వెంగళరావు స్పష్టం చేశారు.

కేంద్ర విధానంవల్ల మన రాష్ట్రంలో కొన్ని చక్కెరఫ్యాక్టరీలు మూతపడే ప్రమాదం ఉన్నదనీ, చెరకు రైతులకు ఇప్పటి ధరకూడా గిట్టుక పోవచ్చునని అన్నారు.

శ్రీయుతులు ఎం. నారాయణరెడ్డి, బి. రత్న సభాపతి, పి. గోవర్ధనరెడ్డి ప్రతిపాదించిన సవరణ తీర్మానంపై వ్యవసాయశాఖ మంత్రికి బదులు పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ వెంగళరావు ఒక ప్రకటన చేస్తూ, చక్కెర ధర విషయంలో కేంద్రం తొందరపడి నిర్ణయం తీసుకున్నట్లుగా భావిస్తున్నామన్నారు.

ఈ విషయమై రెండు రోజుల క్రితం శాసన మండలిలో ప్రస్తావనకు రాగా, అప్పుడు దీనివంటిదే ప్రకటనే నేడు శాసనసభలో శ్రీ వెంగళరావు చేశారు.

ఈ విషయంలో ఆంధ్రలోని ఫ్యాక్టరీలకు అన్యాయం జరుగకుండా చూడవలసిందని సభ్యులు ప్రభుత్వానికి గట్టిగా విజ్ఞప్తి చేశారు.

శ్రీ ఎం. నారాయణరెడ్డి తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ గతంలో చేసికొన్న పెద్ద మనుషుల ఒప్పందాన్ని రద్దు చేసికోవాలని ఇండియన్ షుగర్ మిల్స్ అసోసియేషన్ గత నెలలో నిర్ణయించుకున్నదనీ, అయితే తమఫ్యాక్టరీల నుంచి ఇప్పే లేవీ చక్కెరకు హెచ్చుధరను పొందడంలో ఉత్తరాది మిల్లులు కృతకృత్యమయ్యాయని అన్నారు. తాము చెల్లించే చెరకు ధరకన్నా దక్షిణాది రాష్ట్రాలలోని మిల్లులఇచ్చే ధర తక్కువ అనే వాదాన్ని ఆ మిల్లులు ఈ లాభాన్ని పొందాయన్నారు.

కేంద్రం నిర్ణయంవల్ల ఉత్తరాది, దక్షిణాది మిల్లుల పట్ల వివక్ష చూపడం జరిగిందన్నారు.

మంత్రి శ్రీ వెంగళరావు సమాధానమిస్తూ, శ్రీ నారాయణరెడ్డి తెలిపిన అభిప్రాయాలతో తాము ఏకీభవిస్తున్నామన్నారు.

కేంద్ర నిర్ణయంవల్ల మన రాష్ట్రంలోని చక్కెర పరిశ్రమ బాగా దెబ్బ తినగలదనీ, సహకార రంగంలోని ఫ్యాక్టరీలు, ప్రభుత్వ రంగంలో బోధన్‌లో ఉన్న ఫ్యాక్టరీ నష్టపోగలదనీ అన్నారు. బోధన్ ఫ్యాక్టరీలో నాలుగు లక్షల క్వింటాళ్ల చక్కెర నిల్వ ఉంది. దీనిపై రు. 65 లక్షలు నష్టం వస్తుంది. ఉత్పత్తి ఇచ్చే క్వింటాళ్లకు రు 127 అవుతోంది. వచ్చే లాభంలో 60 శాతం ఫ్యాక్టరీ తీసుకుని మిగిలిన 40 శాతాన్ని రైతులకు ఇచ్చే పథకాన్ని ఈ ఫ్యాక్టరీ అమలు చేసినందున రైతులకు మంచి ప్రయోజనం కలుగుతుందన్నారు.

లెవీ చక్కెర రేటు తగ్గించడం వల్ల విని యోగదారులకు ఎలాంటి ప్రయోజనమూ కలుగదనీ, స్పేస్ రంగంలో అమ్మడానికి వీలున్న 40 శాతం చక్కెరను ఇంకా హెచ్చు ధరకు బ్లాక్ మార్కెట్‌లో అమ్మడానికి మిల్లు యజమానులు ప్రయత్నించగలరని అన్నారు.

ఆపరాన్నిబట్టి ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లి తగు చర్యలు తీసుకోగలరని కూడా ఆయన చెప్పారు.

శ్రీరత్న సభాపతి మాట్లాడుతూ ఉత్తరాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు పట్టుదలతో పనులు జరుపుకున్నారనీ, మన ముఖ్యమంత్రి కూడా ఇలాగే వ్యవహరించాలనీ అన్నారు.

—:o:—

వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి చర్యపై విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 10 : వరంగల్ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి, రెండు సంవత్సరాలుగా రెగ్యులర్ సర్వీసు గల 17 మంది వాక్సినేటర్లను బేసిక్ హెల్త్ కార్యకర్తల స్థానాలకి తగ్గించి వేయడం శోచనీయమని ఐ. ఎన్. టి. యు. సి. కార్యదర్శి శ్రీ కె. ఎం. ఖాన్ విమర్శించారు. వరంగల్ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి ఈ చర్య పక్షపాతంతో కూడుకున్నదని, చట్ట విరుద్ధమనీ, వైద్య సర్వీసుల డైరెక్టర్ ఆదేశాలకు విరుద్ధమని శ్రీ ఖాన్ పేర్కొన్నారు. అధికారులు కల్పించుకుని న్యాయం కలిగించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

—:o:—

భద్రాచలంలో గోదావరి నీటిమట్టం తగ్గుదల

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 10 : భద్రాచలంలో గోదావరి నీరు ప్రమాదస్థాయికన్నా 10 అడుగులు ఎక్కువగా వున్నదనీ, మొన్న ఉదయం 1 అడుగు వరద తగ్గినట్లు సమాచారం అందిందనీ మొన్న శాసనసభలో నీటిపారుదల శాఖమంత్రి శ్రీ రాజారామ్ ఒక ప్రకటన చేశారు.

ధవళేశ్వరం వద్ద నదిపై ప్రయాణాలన్నీ నిలిపి వేశారన్నారు. కరకట్టలు భద్రంగానే వున్నాయనీ వాటికి ఎలాంటి ప్రమాదం జరుగకుండా చూడవలసిందని ఉత్తర్వు చేశామని కూడా ఆయన చెప్పారు.

సుస్థిర శాంతికి అవకాశాలు

సిమ్లా ఒప్పందంపై పార్లాలో స్వరణ్‌సింగ్ వివరణ

వార్సా, జూలై 10: భారత్, పాకిస్తాన్‌ల మధ్య సిమ్లాలో కుదిరిన ఒప్పందం, ఉప ఖండంలో సుస్థిర శాంతి స్థాపనకు సహాయకమయిన అవకాశాన్ని కల్పించినదని భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నిన్నిక్కడ పేర్కొన్నారు.

పార్లమెంట్‌లో తన నాలుగు రోజుల సర్వీసు ముగిసిన సందర్భంగా శ్రీ స్వరణ్‌సింగ్ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ ఒకరిపై దాడికి ఒకరు సమాయత్తమయ్యే దోరణులను మార్చి, మంచి ఇరుగు పొరుగు సంబంధాలను పెంపొందించుకోవడం ఒప్పందంలో ప్రధానాంశమని అన్నారు.

ఉభయ దేశాల సమస్య వున్న సమస్యలను శాంతియుతంగా, ద్వైపాక్షికంగా పరిష్కరించుకోవాలని భారత్, పాకిస్తాన్‌లు అంగీకరించాయని ఆయన తెలిపారు.

పాకిస్తానీ భూభాగం నుంచి తన సేనలను ఉపసంహరించుకోడానికి భారత్ అంగీకరించినదని, భారత ప్రధాని ప్రదర్శించిన ఈ అపూర్వధైర్యంవల్ల ఇతర సమస్యల పరిష్కారానికి, సుస్థిర శాంతి స్థాపనకు దీనివడగలదని తాము ఆశిస్తున్నామని, శ్రీ స్వరణ్‌సింగ్ చెప్పారు.

ఇరుగు పొరుగు దేశాలతో భారత్ సంబంధాల గురించి విలేకరులు ప్రస్తావించగా నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్, బర్మా, శ్రీలంక, అఫ్ఘనిస్తాన్‌తోగల సన్నిహిత మైత్రి సంబంధాలను ఆయన వివరించారు.

అయితే దురదృష్టవశాత్తు చైనాతో భారత్ సంబంధాలు పెక్కేండ్లుగా సరిగ్గా లేవనీ, చైనాతో మామూలు సంబంధాలను ఏర్పరచుకోవాలన్నదే భారత్ విధానమనీ, ఇది నెమ్మదిగా జరిగేటట్లు కన్పిస్తోందనీ ఆయన అన్నారు. అయితే ప్రస్తుత వాతావరణంలో ఒకరి దృక్పథాన్ని ఒకరు సరిగ్గా అవగాహన చేసుకోవడంవల్ల రెండు పెద్ద ఇరుగు పొరుగు దేశాల మధ్య మంచి సంబంధాలు నెలకొన వీలున్నదని ఆయన తెలిపారు.

తన పాకిస్తాన్ పర్యటన ఫలితాల పట్ల పాకిస్తాన్ అధ్యక్షులతో జరిపిన చర్చల పట్ల తనకు ఎంతో సంతృప్తి కలిగినదనీ, మైత్రిని, పరస్పర సహకారాన్ని మరింత పటిష్టం చేసుకోగలమని రెండు దేశాలు విశ్వాసంతో వున్నాయని ఆయన అన్నారు.

రాష్ట్రాల పారిశ్రామిక మంత్రుల సమావేశం

ఈ 24 నుంచి 26తేదీలలో హైదరాబాద్‌లో ఏర్పాటు

న్యూఢిల్లీ, జూలై 10: వివిధ రాష్ట్రాల పారిశ్రామిక మంత్రుల సమావేశం ఈ నెల 24 నుంచి 26 వరకు హైదరాబాద్‌లో జరుగుతుంది.

దేశి పారిశ్రామికాభివృద్ధి సమస్యలు గురించి రాష్ట్రాల పారిశ్రామిక మంత్రుల సమావేశం ఏర్పాటు చేయడం ఇదే ప్రథమం. పరిశ్రమల అభివృద్ధికి అనుకూల మంత్రిత్వ శాఖ కార్యకలాపాలను తీర్చిదిద్దడానికి కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ మొయినుల్‌హక్ చౌధురి తలపెట్టిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఈ సమావేశం ఏర్పాటైంది.

గ్రామీణ ప్రాంతాలలో పరిశ్రమలు, చెరుకుబడిన ప్రాంతాలలో పరిశ్రమల అభివృద్ధికి గల అవకాశాలు ఈ సమావేశంలో చర్చించబడతాయి. పారిశ్రామిక రంగంలో ఉద్యోగావకాశాల కల్పనకు ఉద్దేశించిన ప్రత్యేక కార్యక్రమం గురించి కూడా ఈ సమావేశంలో సమీక్ష చేస్తారు.

మద్రాసు, జూలై 10 : తమిళనాడు ముఖ్యమంత్రికి, రైతు ప్రతినిధులకు మంగళవారానికి ఉద్దేశించబడిన సమాలోచనలకు తమకు ఎలాంటి ఆహ్వానం రాలేదని రైతు కార్యాచరణ సంఘం కన్వీనర్ శ్రీ పి. నారాయణస్వామి నాయుడు ప్రకటించారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ ఆర్. వి. స్వామినాథన్ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

విజయవాడ రోడ్ల మరమ్మత్తుకై మ్యునిసిపల్ ఆఫీసు ఎదుట రిలే 'నిరాహారదీక్షలు'

విజయవాడ, జూలై 10 : పట్టణంలోని రోడ్లు దుస్థితిపట్ల, ప్రజల నిస్పృహా తారక స్థాయి చేరుకున్నది. విజయవాడ ఒకటవ టౌనులో కె. టి. రోడ్డు సామరంగం లాక్ నుంచి కొత్తమలమ్మవారి గుడిదాకా దుర్భరంగా వుంటూవుండి చాలాకాలమైంది. దీనిని సిమెంట్ చేయాలని కోరుతూ నేటి ఉదయం నుంచి పురపాలక సంఘం కార్యాలయం వద్ద 17 మంది పట్టణ జనసంఘం కార్యకర్తలు రిలేనిరాహార దీక్ష ప్రారంభించారు.

ఈ నిరాహారదీక్షలో రెండవ బృందం రేపు పాల్గొన గలదని పట్టణ భారతీయ జనసంఘం కార్యదర్శి శ్రీ బాయన అప్పారావు చెప్పారు.

నేటి ఉదయం వీరు పురపాలక సంఘం కార్యాలయందాకా పట్టణ కొత్తపేట కె. టి. రోడ్డుమీదుగా పూర్తేరేంపుగావచ్చి, మున్సిపల్ ఇంజనీర్ శ్రీ పి. సత్యనారాయణలను కలుసుకుని, రాష్ట్ర మునిసిపల్ పరిపాలనాశాఖ డైరెక్టర్ పేరిట ఒక విజ్ఞప్తి పత్రాన్ని అందజేశారు. మున్సిపల్ కమీషనర్ పట్టణంలో లేరు. ఈ విజ్ఞప్తి పత్రంతోపాటు 3 వేల మంది ఆ ప్రాంతపు ప్రజల సంతకాలు చేలిముద్రలు సేకరింపబడి వున్నాయి.

విజయవాడ పాతబస్టీలోవున్న యీ కొత్తూరు, తాడేపల్లి మెయిన్ రోడ్డుమీదుగానే చుట్టుప్రక్కల 10 గ్రామాలకు రాకపోకలు వెళ్తుంటాయి. ఈ రోడ్డు ప్రక్కన ఆటోస్టాండు పాలప్రాజెక్టు, బియ్యం మిల్లులు పిండిమిల్లులు, అగ్గిపెట్టెల ఫ్యాక్టరీలు పంచదార బిళ్ళల ఫ్యాక్టరీలు మున్నగు అనేక పరిశ్రమలు, కాలేజీలుమొదలు హైస్కూలు దాకా కొన్ని విద్యా సంస్థలు వున్నాయి. ఆరు మార్గాలలో ప్రయాణం చేసే సిటీ బస్సులకు యిదే ప్రధానమార్గం అని విజ్ఞప్తి పత్రంతోపాటు జత చేసిన కరపత్రం వివరించింది.

ఈ రోడ్డు మరమ్మత్తుతో పాటు, కె. బి. యస్. కళాశాల ప్రక్కనే గల పబ్లిక్ పాయిఖానాను తొలగించాలన్న కోరికను, ఉప్పర వాగునుంచి మురుగు కాలువ నిర్మాణం చేయాలన్న కోరికను జత చేశారు. భారతీయ జనసంఘం పట్టణ సమితివారి ఆధ్వర్యాన జరుగుతున్న లూ "ధర్నా" 2 రోజులు కొనసాగ గలదని 11వ తేదీ నాడు పత్రికలతో సెంటర్‌లో బహిరంగ సభ జరుగుతుందని కూడా కార్యకర్తలు తెలియ జేశారు.

నేటి ఉదయం మునిసిపల్ ఆఫీసు వద్ద షామియానాపేసి "పట్టణ రోడ్ల దుస్థితిని తొలగించాలి", "అంబు వ్యాధులు (నల్లతేళ్ళు) మురికి వాడలనుబోలిన పారిశుద్ధ్య దుస్థితిని తొలగించాలి"అన్న నినాదాల అట్టలను కట్టారు. సుమారు 30 మంది కార్యకర్తలు జెండాలు పట్టుకొని నినాదాలు చేసుకుంటూ కార్యాలయం ముందు శాంతియుత ప్రదర్శనలు జరిపారు.

"పరిస్థితి మరుగు పడని పక్షంలో ఇది చాలదు అనుకున్నట్లయితే పికెటింగ్ చేయగలమని ఒక కార్యకర్త అన్నారు.

పట్టణంలో యీ ఒక్క రోడ్డే కాదు ప్రతి ప్రాంతపు రోడ్లు దుర్భరమైన స్థితిలో ఉన్నాయి. ఒక్క యీ ప్రాంతానే గాదు ఇతర ప్రాంతాలలో కూడా విద్యా సంస్థల మధ్య ఉదా : సంగీత—కళాశాల పౌరుల నివాసగృహాల మధ్య పబ్లిక్ పాయిఖానాలతోట్టెలు, పాయిఖానాలు పుండటం విజయవాడ చేసుకున్న దురదృష్టం.

అధికారుల నిస్సహాయస్థితి

విజయవాడ మునిసిపాలిటీ ఆర్థికంగా పట్టణం యొక్క భవుతిక స్వరూపం కన్నా అధ్వాన్నంగా వున్నది. జీతాలు యివ్వటానికే తగినంత ఆదాయం లేక పన్నులు బకాయిలు వసూలుకాక జూన్ నెల జీతాలు, కొందరికి మే నెల జీతాలు యివ్వటంలేదు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నది. రోడ్లను చేయటానికి కాదు గదా మరమ్మత్తులకు కూడా విమాత్రం ఆర్థిక వనరులు లేవు. ప్రభుత్వం నుంచి దుర్భిక్ష ప్రాంతాలకు ఆర్థిక సహాయం చేసే విధి నుంచి కాని ప్రత్యేకగ్రాంటు లేదైనా వస్తేతప్ప, ఏమీ చేయలేని స్థితి అని అధికారుల నిస్సహాయతను వ్యక్తం చేస్తున్నారు.

నేటి ఉదయం మున్సిపల్ పరిపాలనాధికారిపేరిట సత్యాగ్రహులు సమర్పించినపత్రంలో ప్రభుత్వం కె. టి. రోడ్డు నిమిత్తం కొంత మొత్తాన్ని కేటాయించినా ఏని యింతవరకు ప్రారంభం కాలేదు అన్న ఆరోపణ వున్నది.

ఇది యిలా వుండగా ఆర్థిక దుస్థితి కారణంగా మున్సిపల్ టీచర్లకు పట్టణంలో యింతవరకు మే నెల జీతాలు అందలేదు. వీరి జీతాలు చెల్లింపులకు 2 లక్షల 10 వేల రూపాయలు అవసరమవుతాయి. వినోదం పన్ను వసూలు సుమారు 9 లక్షల రూపాయల దాకా రావలసి వున్నది. అది మోదో రేపో వసూలు కాగానే మున్సిపల్ టీచర్ల జీతాలు అందజేయబడతాయని మున్సిపల్ యింజనీర్ శ్రీపి.సత్యనారాయణపేర్కొన్నారు.

మంత్రి శ్రీమతి బి.జయప్రద ఈమధ్యను కొల్లిపరలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పిటుబలియంత్రణ విభాగానికి ప్రారంభోత్సవం చేశారు. ఆ సందర్భంలో టిపిన ఈ చిత్రంలో మంత్రి శ్రీ భగవంతరావు, జిల్లాఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్. దేశయ్య, ఈమని పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ పి. శ్రీరాములుగార్లను చూడవచ్చు.

బలహీన వర్గాల సంక్షేమం

(1 వ పేజీ తరువాయి)

దించినట్లు మంత్రి చెప్పారు.

94వేల ఎకరాలు పైగా భూమిని సేకరించడం ద్వారా సుమారు 15లక్షలమంది భూమి లేని వ్యవసాయదారులకు ఇండ్లస్థలాలు కేటాయించడానికి ఈ పథకం ఉద్దేశించబడిందని మూడు సంవత్సరాల కాలంలో భూమి సేకరణ కార్యక్రమం పూర్తి చేయబడుతుందని, నాలుగు సంవత్సరాల లోపల భూమిలేని గ్రామీణులందరికీ లబ్ధివృద్ధి చేసిన ఇండ్లస్థలాలు కే యింపబడతాయని, ఆయన చెప్పాడించారు. ఈ పథకం ఖర్చును అంతా కేంద్రప్రభుత్వం భరిస్తుందని మంత్రి అన్నారు.

మంచినీటి సదుపాయం కోసం కొత్త బావులు త్రవ్వడం, అవసరమైనచోట్ల పాత బావులను మరమ్మతు చేయడం కోసం ఈ సంవత్సరం రు. 12 లక్షలు, హరిజనవాడలలో పారిశుధ్య సౌకర్యాల నిమిత్తం రు. 5.392 లక్షలు కేటాయించినట్లు మంత్రి చెప్పారు.

అస్పృశ్యతా నిర్మూలన కోసం ప్రచార సమావేశాలు, చలన చిత్రాల ప్రదర్శనలు వంటి పద్ధతులు సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా నిర్వహింపబడు తున్నాయనీ, ప్రతి నెల 30వ తేదీ హరిజన దినంగా జరుపబడుతుందనీ, ఆ రోజున అధికారులు, అధికారులు అస్పృశ్యతను పాటించడంవల్ల వచ్చే కీడును వివరిస్తారనీ, అస్పృశ్యత నిర్మూలనకు ప్రచారం చేస్తున్న కొన్ని స్వచ్ఛంద సంస్థలకు ప్రభుత్వం సహాయక గ్రాంటుల మంజూరు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

నివ్వుకులాలు, స్వల్ప ఆదాయవర్గాలకు చెందిన విద్యార్థులకు భారత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం కూడా విద్యార్థి వేతనాలు ఇస్తున్నవన్నారు.

నివ్వుకులాలవారి కోసం ప్రభుత్వం 467 వసతి గృహాలను నడుపుతోందనీ, అందులో 22522 విద్యార్థులు ఉన్నారనీ, 467 వసతి గృహాలలో 54 బాలికా వసతి గృహాలనీ, వాటిలో 2390 మంది బాలికలు ఉన్నారనీ, వీటి నిర్వహణ నిమిత్తం ఈ సంవత్సరం మామూలు బడ్జెట్ కింద రు 84.36 లక్షలు, ప్రణాళిక బడ్జెట్ కింద రు 12 లక్షలు కేటాయించామని ఆయన అన్నారు.

వెనుకబడిన తరగతుల వారి కోసం 68 వసతి గృహాలు ఉన్నాయనీ, వాటిలో 3364 మందివిద్యార్థులుఉన్నారనీ, ఈవిదాదిమామూలు బడ్జెట్ క్రింద రు 9.828 లక్షలు, ప్రణాళిక కింద రెండు లక్షలు కేటాయింపబడిందనీ కూడా మంత్రి చెప్పారు.

అనాథ శరణాలయాలు

అనాథ శరణాలయాలను గూర్చి ప్రస్తావిస్తూ మంత్రి, రాష్ట్రంలో మూడు శరణాలయాలు హైదరాబాద్, వరంగల్లు, కాకినాడలలో నిర్వహింపబడుతున్నాయనీ, హైదరాబాద్ శరణాలయంలో 65 మంది, వరంగల్లు శరణాలయంలో 30 మంది, కాకినాడ శరణాలయంలో 60 మంది అనాథలు ఉన్నట్లు చెప్పారు.

ఈ శరణాలయాల నిమిత్తం ఈ సంవత్సరం రు 1.25 లక్షలు సమకూర్చినట్లు శ్రీ కృష్ణారావు తెలిపారు. రాష్ట్రంలో భిక్షుక సమస్యను సత్వరం పరిష్కరించాలని ప్రభుత్వం యోచిస్తోందనీ, రాష్ట్రంలో మూడు ప్రాంతాలలో మూడు స్వయం పోషక భిక్షుక గృహాల స్థాపనకు పథకాలు తయారవుతున్నాయనీ, భిక్షాటన నిషేధం, భిక్షుకులకు పునరావాసం కలిగించే నిమిత్తం ఒక ఏకీకృత చట్టాన్ని తయారు చేసే విషయం ప్రస్తుతం పరిశీలనలో ఉందనీ, హైదరాబాద్ నగర పాలక సంఘం నిర్వహించే భిక్షుక గృహంలో 50 మంది ఉంటున్నారని ఈ గృహ నిర్వహణకు రు. 57200 కేటాయించామని మంత్రి చెప్పారు.

హరిజన వ్యవసాయదారులకు ఋణ సౌకర్యం

గ్రామీణ ప్రాంతాలలోని హరిజన వ్యవసాయదారులకు వ్యవసాయ పరికరాలు కొనుగోలు చేయడానికి రు 500లు సబ్సిడీగాను, మరొక రు 500లు వడ్డీలేని ఋణంగాను యివ్వడానికి ఒక పథకం రూపొందించబడిందనీ, ఇందుకోసం ఈ సంవత్సరం మూడు లక్షల రూపాయలు పాడిపశువులు సరఫరా చేయడానికి రెండు లక్షల రూపాయలు, నివ్వుకులాలకు చెందిన చేతివృత్తివారు వ్యాపారులు మొదలగు వారికి వడ్డీ లేకుండా వేయి రూపాయిల ఋణం ఇవ్వనున్నట్లు దీని నిమిత్తం బడ్జెట్‌లో మూడు లక్షల రూపాయలు కేటాయించినట్లు కూడా మంత్రి చెప్పారు.

ఆదివాసి సంక్షేమం

ఆదివాసి సంక్షేమం గురించి చెపుతూ శ్రీ కృష్ణారావు పాలుకు 36 లక్షల రూపాయల వ్యయంతో 5545 మంది విద్యార్థులతో నివ్వుతెగల వారికోసం 139 ప్రభుత్వ వసతి గృహాలు, విముక్త జాతులకు చెందిన 1263 మంది బోర్డర్ల కొరకు 25 ప్రభుత్వ వసతి గృహాలు నిర్వహింపబడుతున్నాయన్నారు. వీటికితోడు 6604 మంది బోర్డర్ల కొరకు 259 మంది సబ్సిడీ పాండే నివ్వుతెగల వారి వసతి గృహాలపైన, 1144 మంది విముక్త జాతులకు చెందిన బోర్డర్లు గల 44 సబ్సిడీ పాండే వసతి గృహాలపైన వార్షికంగా రు. 18.50 లక్షలు ఖర్చు చేయ బడుతుందన్నారు.

ఆదివాసి అభివృద్ధి కార్యక్రమం కింద 1972—73 ప్రణాళికలో రు 199.88 లక్షల కేటాయింపులు చేయడానికి ఉద్దేశించబడిందని మంత్రి చెప్పారు.

మహిళల అభ్యున్నతికి కృషి

మంత్రి శ్రీ జయప్రద వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 10: శ్రీ సంక్షేమ శాఖ క్రింద రు. 50.04 లక్షలు బడ్జెట్టు కేటాయింపులు విద్యుచ్ఛక్తి సమీకరణ సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి బి. జయప్రద నేడు శాసనసభలో ప్రతిపాదించారు.

ప్రణాళిక పథకాల క్రింద రు. 7.00 లక్షలు భిక్షువుల గృహం కోసం రు. 57.200 ల కేటాయింపులు ఈ డిమాండులో చేరి ఉన్నాయి.

సమస్యను ప్రతిపాదిస్తూ శ్రీమతి జయప్రద ఇలా అన్నారు: స్త్రీలలో జాగృతి కలిగించడం, వారిలో అభ్యున్నతి సాధించడం స్త్రీ సంక్షేమశాఖ ప్రధాన లక్ష్యం. పిల్లలకు అవసరమైన పథకాలను కల్పించడం స్త్రీ సంక్షేమానికి సంబంధించిన ఏ కార్యకలాపాలైనా అసంపూర్ణంగానే ఉండిపోతాయని అందువలన ఈ శాఖ స్త్రీ సంక్షేమానికి శిశుసంక్షేమానికి సంబంధించిన పథకాలను అమలు జరుపుతుంది. వృత్తి శిక్షణా కేంద్రాలు హైదరాబాదు, వరంగల్, శ్రీకాకుళం పిఠాపురం, కర్నూలు, పడమ, అనంతపురాలలో ఉన్నాయి. ఒక్కొక్క దానిలోను 30 మంది ఉండడానికి మందిరాలు ఉన్నవి. జిల్లా స్థాయిలో కేంద్రాలలో ఒక్కొక్కదానిలో 50 మంది ఉండడానికి మందిరాలు నేర్పబడింది. ఒక్కొక్కరికి నెలకు రు. 25 ల లెక్కన స్టైపండ్ ఇవ్వడానికి కేటాయింపు చేయబడింది. జంట నగరాలలోని సంజీవరెడ్డి నగర్, దబీర్‌పుర, రహీమ్‌పురలలో మహిళా వెల్ఫేర్ కేంద్రాలు ఉన్నాయి. ఒక్కొక్క దానిలో 30 మందికి వీలున్నది.

ఒంగోలులో ఒక స్త్రీ సంక్షేమ బ్రాంచి తెలంగాణా ప్రత్యేకాభివృద్ధి కార్యక్రమం క్రింద 15 బ్రాంచీలను ప్రారంభించినందుకు స్త్రీ సంక్షేమ బ్రాంచీల మొత్తం సంఖ్య 95కు చేరింది. వీటిలో 54 బ్రాంచీలు పంచాయితీ సమితుల నియంత్రణలో ఉన్నాయి.

పిల్లల పోషణ, సాంఘికాభివృద్ధి పథకాలు అవసరాలను తీర్చే నిమిత్తం 28 బాలవాడీలను ఏర్పాటుచేయ్యాయి. ఇవి మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రారంభమై కొనసాగుతున్నాయి. స్త్రీ సంక్షేమ శాఖకు ప్రణాళిక ప్రణాళికేతర పథకాల కోసం మొత్తం కేటాయింపు రు. 56.58 లక్షలు.

ఆకాశవాణి

బుధవారం—జులై 12

హైదరాబాద్—ఎ

405.4 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.04 మంగళధ్వని 6.10 భక్తిరంజని 6.40 సూక్తి ముక్తావళి 6.45 వాద్యగోష్ఠి 7.15 వి. సరస్వతి : వీణ 7.45 సంగీతం 8.20 జె. విజయలక్ష్మి

మ. 11.45 పాటశాలలకు 12.05 జె. విజయలక్ష్మి 12.40 కార్మికుల కార్యక్రమం 1.10 చిత్రసీమ 1.30 మహిళా సమాజం.

సా. 5.30 విజయవాడ వరె 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 గ్రామసీమల 7.00 అనగ అనగ 7.15 ఇల్లూ వాకిటి 7.30 చిత్రసీమ 7.45 వరుడు కావాలి నాటిక 8.15 వి. సరస్వతి : వీణ 9.15 పాడుగు ప్రాంతాల సంగీతం 9.45 మళ్లీ వింధాం 10.30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

2174మీ

ఉ. 6.30 వందేమాతరం 6.40 ఈశ్వర అల్లా తేరేనామ్ 7.05 హిందూస్థానీ సంగీతం 7.20 తరుణ తరంగిణి 7.35 ఫిల్మిగానే 8.10 కర్నాటక సంగీతం 8.25 చిత్రసీమ 9.00 ఫిల్మిగానే

మ. 2.00 శాస్త్రీయ సంగీత 2.20 ఫిల్మిగానే 2.50 సుగం సంగీత్

సా. 5.30 హిందూస్థానీ సంగీతం 5.45 ఫిల్మిగానే 7.02 నేటి కార్యక్రమం 7.05 పాశ్చాత్య సంగీతం 7.50 మీకు తెలుసునా 8.35 సుగంసంగీత్ 9.00 సైరంగ్ 9.30 దాస్తా తరంగ్ 9.45 సైరంగ్ 10.30 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ

ఉ. 5.55 వందేమాతరం 6.04 భక్తిరంజని 6.40 సూక్తిముక్తావళి 6.55 ప్రబోధ గీతాలు 7.15 క్లారినెట్ 8.20 హైదరాబాద్ వరె

మ. 11.45 పాటశాలలకు 12.05 చిప్పాడ చిట్టి: క్లారినెట్ 12.40 కార్మికుల కార్యక్రమం 1.10 నవిడి పంటలు 1.20 చిత్రతరంగిణి 1.30 మహిళా సమాజం 2.10 చిత్రతరంగిణి

సా. 5.30 ఏలూరు సత్యనారాయణ 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 లలిత సంగీతం 6.30 మధువన్ 6.45 వెలుగుబాట 6.55 కబుర్లు 7.15 పంటసీమలు 7.45 నాటిక 8.15 యువభారతి 9.45 సుబద్ధ సంగీతం 10.00 ఏలూరు సత్యనారాయణ 10.30 ప్రసార సమాప్తి.

మద్రాస్—ఎ

416.7 మీ

ఉ. 5.55 వందేమాతరం 6.35 సంగీత వృత్తం 7.00 ఇస్లామిక్ గీతి 7.25 సంగీత మంజరి 7.45 ఎస్. పి. రాము, ఎస్. పి. శారద 9.04 చిత్రగానం

మ. 11.30 పాటశాలలకు 11.50 వాద్య సంగీతం 12.04 వయొలిన్ 12.50 మైదిలీ శేషాద్రి 1.04 స్త్రీలకు (తమిళం) 1.30 వయొలిన్ 2.10 పాటశాలలకు 2.30 నేటుపు 3.04 మెట్టిస్తై

సా. 5.04 టి. పి. వైద్యనాథన్ 5.30 కార్మికుల కార్యక్రమం 6.30 వాద్యసంగీతం 6.45 చిత్రగానం 7.25 వాడాడి కథ 8.04 నాటిక 8.30 టి. పి. వైద్యనాథన్ 9.15 ఇస్తె వెల్వం 9.45 సీరియల్ నాటకం 10.00 విరుంబిశేట్టై 11.04 వాద్య పరణం.

మంత్రులకు సభాపతి మందలింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 10: శాసనసభలో నేడు చర్చ జరగవలసిన సాంఘిక సంక్షేమశాఖ, స్త్రీ సంక్షేమశాఖల పద్దులను ఈరోజు శాసన సభ్యులకు అందజేయడంపై మంత్రులను సభాపతి శ్రీ పిడతల రంగారెడ్డి మందలించారు.

ఈ పద్దులు ఈ ఉదయమే సభలో అందజేసినందున వీటిపై చర్చ ప్రారంభించడం కష్టమని కొందరు సభ్యులు అన్నారు.

మంత్రి శ్రీమతి జయప్రద సమాధాన మిస్తూ, నిన్న—మొన్న సెలవులు కావడం వల్ల వాటిని ముందుగా అందజేయలేక పోయామన్నారు.

దీనిపై సభాపతి మాట్లాడుతూ సెలవలని, సభ్యులు ఆందోళన చేస్తారని ముందుగానే తెలుసుకదా, వాటిని ముందుగా అందచేసేట్లు చూడాలని చెప్పారు.

—:o:—

కాకినాడ లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు అప్పారావు మృతి

కాకినాడ, జూలై 10 : లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు డా. టి. అప్పారావు, గుండెపోటు వచ్చి మొన్నరాత్రి హైదరాబాద్‌లో చనిపోయారు. ఆయన వయస్సు 46 సంవత్సరాలు. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. శవాన్ని ఇక్కడకు తీసుకుని వచ్చి నిన్న మధ్యాహ్నం దహన సంస్కారాలు జరిపారు.

ఏజెంట్లు కావలెను

ఈ క్

గంటల పంచాంగం

శ్రీ పరీధావి సం. ఆషాఢ శు. పాడ్యమి 1972వ సం. జులై 11 మంగళవారం మంగళ. పాడ్యమి: రా. 11.09. పునర్వసు: ఉ. 3.06, వర్జ్యం: రా. 10.48 మొదలు 12.20 వరకు.

1972వ సం. జులై 12 బుధవారం బుధ: శు. విదియ: రా. 9.42, పుష్యమి: ఉ. 2.13. వర్జ్యం: రా. 2.52 మొదలు 4.27 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)

ఆంధ్రపత్రిక

బహుజనుని యొవరించిన
నాకర యుక్తియనుం తన మనంబునకుం దా
నొవరుంబడు పని సేయుటకునికి
నరాయణుండు పరమ ధర్మవథములెల్లన్
(మహాభారతము)

శ్రీ పరీధావి సం. ఆషాఢ శు. పాడ్యమి మంగళవారం

పాకిస్తాన్‌లో భాషా వివాదం

—:o:—

ప్రతిదేశంలో ప్రతి అధినేతకు ఏవో బాధలు ఉంటూనే ఉంటాయి. కొన్ని దేశాలలో అవి మరీఎక్కువ. అవి చరిత్ర నుంచి, తత్కాల పరిస్థితి నుంచి సముద్భవిస్తూ ఉంటాయి. అయితే ప్రజాస్వామ్య ధర్మాన్ని చేబట్టిన దేశాలలో ప్రజలలో ఏరకమైన అసంతృప్తి ఉన్నా, అది దౌర్జన్యం క్రిందకు మారవలసిన పనిలేదు. అట్లామారడం అంటే, అది పాలకులలోను, పాలితులలోను గూడా ప్రజాస్వామ్య ధర్మం బాగా మనస్సారా ఇంకలేదనే నిర్ధారణ చేసుకోవలసి ఉంటుంది. పాకిస్తాన్‌లోని సింధు రాష్ట్రంలో ఇప్పుడు ఉర్దూవాదులు సాగిస్తున్న విపరీత ఉద్యమం ఇటువంటి ప్రజాస్వామ్యం బాగా మనస్సుకు పట్టని ధోరణులలో ఒకటి.

ఈ ఉర్దు వాదులు గ్రహించవలసిన విషయం ఏమంటే, వారికి ఉర్దు మీద ఎంత ప్రేమ ఉన్నదో, సింధు రాష్ట్ర ప్రజలకు వారి భాష అయిన సిందీ మీద అంత కన్నా ఎక్కువ ప్రేమ ఉంటుంది—అని. సిందీనిఅధికారభాషగాచేసినంత మాత్రంచేత, పాకిస్తాన్‌లో ఉర్దుకు క్షతి రావడంలేదు. పాకిస్తాన్‌లో ఉర్దు జాతీయ భాషగా గుర్తింపబడి ఉంది. అయితే ఉర్దు వాదుల పిడి ధోరణుల వల్ల పాకిస్తాన్ చరిత్రలోనే విపరీతాలుపుట్టాయి. ఆ ఉర్దు వాదులు ఏకైక భాషావాదులుగా పరిణమించడంచేత, పాకిస్తాన్‌లోని తక్కిన భాషల వారికి అది ఒక ప్రమాదంగా కన్పిస్తున్నది. నిజం చెప్పాలంటే, పాకిస్తాన్‌లో ఉన్న ఉర్దు వాదులు తామే స్వయంగా ఆ దేశంలోని తక్కిన భాషల ఉన్నతిని గూడా తమ భాష ఉన్నతిలాగానే చూచుకోవలసి ఉంది. కాని అది జరగడం లేదు. అందువల్లనే ఇప్పుడు సింధులో వంటి వివాదాలు సంభవిస్తున్నాయి.

సింధు రాష్ట్రం శాసనసభ సిందీని అధికార భాషగా చేస్తూ ఒక బిల్లును అంగీకరించడం స్పష్టంగా ప్రజాస్వామ్య విహితమైన విషయం. సింధులో అధిక సంఖ్యాకులు ఆ సిందీ భాష అధికార భాష కావాలనడంచేతనే శాసనసభలో ఆ బిల్లు వచ్చింది; ఆమోదించబడింది. అధిక సంఖ్యాకుల నిర్ణయాన్ని కౌర్జన్య చర్యలతో, ఆల్లర్లతో, ఇంకా ఇతర పైన పరుష చర్యలతో మార్చడానికి అల్పసంఖ్యాకులు ప్రయత్నించడం ఏ పరిస్థితిలో చూచినా ఫాసిజం క్రిందనే పరిణమింపబడుతుంది.

ఈ వ్యవహారంలో గూడా పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ భుట్టో అతి చాకచక్యంగా వ్యవహరిస్తున్నారు. ఒకవంక ఆరాచక శక్తుల నుంచి ప్రజలను వారి ధన ప్రాణాలకు సంరక్షించడానికి గట్టి చర్యలు తీసుకొంటూ, ఇంకోవంక భాషా సమస్యా పరిష్కారానికి సింధురాష్ట్రం రాజకీయ ప్రతినిధులతో మంతనాలకు సన్నాహపడుతున్నారు. ఆ మంతనాలుజరిగి, అవి సఫలం అయ్యేట్లు పాకిస్తాన్‌లోని అన్నివర్గాలవారు మన్నూ చూచుకోవలసి ఉంది. అక్కడ పిడివాదాలు, అభినివిష్ట తత్వాలు పనికిరావు. అవి పాకిస్తాన్ శ్రేయస్సుకు ఉపస్కారకాలుకావు. పైగా ఒకభాష ఇటువంటి దౌర్జన్యాలతో సంరక్షితంకాదు. ఏభాష అయినాదాని గౌప్యత పంచేత, ప్రయోజనం చేత, ప్రజల మనస్సులో సుస్థిర స్థావరాన్ని ఏర్పాటు చేసుకున్నప్పుడే పైకి వస్తుంది. ఇందుకు సర్వ భాషా వాదులకు సహనము, వోర్పు, పరస్పర అవగాహనము అవసరం.

సిమ్లా ఒప్పందం కుదుర్చుకోడం పెద్ద పొరపాటు

ఆచార్య కృపలాని విమర్శ

అహ్మదాబాద్, జులై 10 • సిమ్లా ఒప్పందంపై ప్రధానమంత్రి శ్రీమతి గాంధి సంతకం చేయడం పెద్ద పొరపాటేనని సుప్రసిద్ధ గాంధేయవాది ఆచార్య జె. బి. కృపలానీ విమర్శించారు.

నిన్న ఇక్కడ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో మాట్లాడుతూ భారత పాకిస్తాన్‌ల మధ్య తగాదాకు మూల కారణమైన కాశ్మీర్ సమస్యను ఎటు తేల్చుకోకుండా దాని ప్రసక్తి ఈ ఒప్పందంలో తేకుండా పుండటం వల్ల, సిమ్లా ఒప్పందంవల్ల భారత్‌కు కలిగిన ప్రయోజనమేమీ లేదని ఆయన అన్నారు.

ఉభయ దేశాల మధ్య గల అన్ని సమస్యలను మూకా ఉమ్మడిగా తేల్చుకొంటామని ప్రధానమంత్రి ప్రజలకు వాగ్దానం చేసి ఉన్నది. రక్షణమంత్రి శ్రీ జగ్జీవన్‌రావ్ యుద్ధంలో గెల్చుకున్న పాకిస్తాన్ భూభాగాని సమాశాలలో కోల్పోబోము అని హామీ ఇచ్చి ఉన్నారు. ప్రధానమంత్రి వాగ్దానం, రక్షణమంత్రి హామీ అన్నీ సమ్మిళితాయాయి అని కృపలానీ అన్నారు.

పాకిస్తాన్‌కు తిరిగి ఇచ్చివేయబడిన భూభాగాలలో నివసించే ప్రజలను పాకిస్తాన్ అధికారులు, పంచమాంగ దళంగా చూస్తారని అనే అనుమానాన్ని ఆయన వ్యక్తం చేశారు. భారత సైన్యం యుద్ధంలో ఆక్రమించుకున్న పాకిస్తాన్ భూభాగంలోని, ముఖ్యంగా సింధు ప్రాంతంలోని ప్రజలు భారతదేశానికి వలస వస్తామని, తమ్ము రావిమ్మని అడుగగా, మీరు రాజకార్యకారులేరు, ఈ భూభాగాన్ని తిరిగి పాకిస్తాన్‌కు ఇచ్చివేయడం జరుగదు అని వారికి చెప్పడం జరిగిందని కూడా శ్రీ కృపలాని ఈ సందర్భములో జ్ఞాపకం చేశారు. దేశ విభజనానాడు జాతీయ ఋణముల్లో పాకిస్తాన్ వాటా రు. 50 కోట్లు పాకిస్తాన్ తిరిగి చెల్లించడం సంగతి కూడా ఈ ఒప్పందంలో లేదు. 25 సంవత్సరాలుగా ఆ బాకీ పాకిస్తాన్ చెల్లించకుండానే ఉన్నది అని కృపలానీ అన్నారు.

—:o:—

ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డుచే 2న్నరకోట్ల రుణ సేకరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 10 : ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డు 1971 డిశంబర్ 31 తో ఆఖరైన క్రితం సంవత్సరంలోనూ, వివిధ బ్యాంకుల నుంచి రు. 264.44 లక్షల ఋణాన్ని సంపాదించింది. విద్యు ఇక్కడి అధికార శీర్షిక తెలియజేస్తుంది.

విద్యుచ్ఛక్తి బోర్డుకు ఋణాలు యిచ్చిన బ్యాంకులు : సిండికేట్ బ్యాంక్ రు. 160 లక్షలు, కెనరాబ్యాంకు రు 10 లక్షలు, బ్యాంక్ ఆఫ్ ఇండియా రు. 42.50 లక్షలు, యునైటెడ్ కమర్షియల్ బ్యాంకు రు. 29.44 లక్షలు, బరోడా బ్యాంకు రు. 33.50 లక్షలు.

వ్యవసాయరీత్యా పవర్ కార్పొరేషన్ ద్వారా షెడ్యూల్ బ్యాంకుల నుంచి కూడా బోర్డు. 92 లక్షలు ఋణంగా సేకరించింది. ఈ ఋణాలు యిచ్చిన బ్యాంకులు : ఆంధ్ర బ్యాంకు, యూనియన్ బ్యాంకు, ఆంధ్రా సెంట్రల్ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ ఇండియా, దేనాబ్యాంక్, ఇండియన్ బ్యాంకు: ఇంతవరకు విద్యుచ్ఛక్తి బోర్డు డిబెంచర్లనే జారీ చేయలేదని తెలిసింది.

రాజకీయ వ్యాఖ్యానం

సిమ్లా ఒప్పందం ఎలా కుదిరింది?

శ్రీ ఎస్. విశ్వం

అధినాయక సమావేశానికి ముందు తమ దూతలు సమావేశం కావాలని మార్గిలో శ్రీమతి గాంధి హామీనిచ్చినప్పుడు శ్రీ భుట్టో అందుకు ముముఖతను చూపించలేదు. ఆ యన జ్ఞాణం అధినాయక సమావేశం జరిగాలన్నారు. కాని చివరకు ఆయన శ్రీమతి గాంధి చెప్పినట్టు విన్నారు. అయినప్పటికీ సిమ్లాలో మొదటి రోజున శ్రీ భుట్టో ప్రాథమిక వివరాలను అధికారులు మాట్లాడుకోవాలని, చిక్కులు ఎదురైనప్పుడు మాత్రమే అధినాయక సమావేశ వాయకులు సమావేశం కావాలని సూచించారు. శ్రీమతి గాంధి అందుకు ఒప్పుకున్నారు. శ్రీ భుట్టో పేర్కొన్న దురదృష్టకరమైన ప్రతిష్టంభనను ఆయన అంతకన్నా తరచుగా శ్రీమతి గాంధిని కలుసుకుని ఉంటే నివారించగలిగి ఉండేవారని తర్వాత శ్రీ భుట్టోను ప్రశ్నించడం జరిగింది. ఆయన తన దోరణిని సూర్యుకుని, శ్రీమతి గాంధి అభిప్రాయానికే తాను వచ్చినట్టు ఆయన చెప్పిన జవాబు వల్ల తెలిసింది. కష్టమైన, బాధాకరమైన విషయాలను అధికారులకు వదిలి పెట్టడం మంచిదని ఆయన చెప్పారు.

అధ్యక్షుడితోను, అధికారుల సమావేశంలో ఒకరినొకరు ఘాటుగా తూలనాడుకోవడం జరగలేదు. అయితే తరచు ఇబ్బందులు ఎదురవుతుండేవి. వారు చర్చించిన సమస్యలు ఎంతో జటిలమైనవి కాబట్టి ఇబ్బందులు రావడంలో ఆశ్చర్యంలేదు. భారత అధికార ప్రతినిధులు చర్చల గురించి ఒక్క ముక్క బైటికి చెప్పేవారుకాదు. అందువల్ల చర్చలు పెడదారిని పడుతున్నట్టు పాకిస్తానీలు తొలిసారిగా విదేశ పత్రికా విలేకరులకు మాచన అందించేవరకు భారతీయ వార్తా పత్రికలకు ఆ విషయమేమీ తెలియలేదు. కాని, అంత తొందరపడి అలా ప్రకటించడం సిమ్లాలో అందోళన కలిగిస్తుందని పాకిస్తానీలు అనుకున్నట్టు లేరు. రెండవ రోజున, గట్టి సమస్యలపై చర్చలు ప్రారంభమైనాయి. అధినాయక సమావేశం భగ్నం కానున్నదని అప్పటికే విదేశీ వార్తాపత్రికలు ప్రకటించారు. పాకిస్తానీ ప్రతినిధులు జాగ్రత్తతో కూడిన కొన్ని ప్రకటనలు చేసి, పరిస్థితిని పర్యవసానాలు చేయడానికి ప్రయత్నించారు. కాని వాతావరణం నుండి విషాదం తొలగిపోలేదు. అందుకే ఒప్పందం కుదిరినప్పుడు అంతా సంతోషించారు.

మొదట నుంచి పాకిస్తానీ ప్రతినిధి వర్గం కాశ్మీరు ప్రతిపత్తి విషయంలోను, ప్రస్తుత యుద్ధవిరమణ శ్రేణిని సుస్థిరమైన అంతర్జాతీయ సరిహద్దుగా మార్చే విషయంలోను పట్టుదలగా ఉన్నారు. కాశ్మీరులోని తొలి యుద్ధవిరమణ శ్రేణిని పునరుద్ధరించడం, యుద్ధ కైదీల అరఖింపు, దవుత్య సంబంధాల పునరుద్ధరణ—ఈ విషయాలలోనే పాకిస్తానీ ప్రతినిధి వర్గం ముఖ్యంగా ఆసక్తిని చూపించింది. భారత్ ఈ విషయాన్ని ముందే ఊహించింది. అయితే చర్చలు, శాశ్వతమైన శాంతికి ప్రాథమిక నిర్మాణ మర్రే ఎజెండా పరిధి లోపల జరగవలసి ఉన్నది కాబట్టి, పాకిస్తానీ ప్రతినిధి వర్గం దీర్ఘకాలిక పరిష్కారాలకు చర్చలు జరపకుండా తప్పించుకోలేకపోయింది. భారత్ ఆవిష్కృతంగా ఉన్న సమస్యల శాశ్వత పరిష్కారానికి, సంబంధాలను క్రమేపీ బాగుపరుచుకోవడానికి ప్రతిపాదనలు తయారు చేసుకున్నది. తమ తమ అభ్యర్థులలో ఇటువంటి లేదా ఉండటం వల్ల ఉభయ ప్రతినిధి వర్గాలు ప్రయత్నించి తమ దోరణులను సమ్మిళితం చేయవలసి వచ్చింది. ఆఖరి రోజు నాటికి కాని వారు ఈ పనిని సాధించలేక పోయారు.

* * *

రెండవ రోజున భారత్ పాకిస్తానీ ప్రతినిధి వర్గానికి మైత్రి, శాంతి ఒప్పందం ఒకటి సమర్పించింది. ఇందులో ప్రస్తుత యుద్ధ విరమణ శ్రేణిని సుస్థిరమైన సరిహద్దుగా అంగీకరించాలని, బలప్రయోగాన్ని పరిత్యజించడానికి పరస్పరం వాగ్దానాలు చేసుకోవాలని, మూడో పక్షం లేక సమితి జోక్యం లేకుండా ఉభయులు చర్చించుకుని సమస్యలను పరిష్కరించుకోవాలని, దవుత్య సంబంధాలను, వ్యాపార, సమాచార సంబంధాలను పునరుద్ధరించుకోవాలని భారత్ స్పష్టం చేసింది. పాకిస్తానీ ప్రతినిధివర్గం హఠాత్తుగా జవాబు చెప్పింది. ముర్రే ఎజెండాలో కాని అంశాన్ని తెచ్చిపెట్టి భారత్ తమకు ఆశ్చర్యాన్ని కలిగించిందని పాకిస్తానీ ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ అజీజ అహ్మద్ ఆరోపించారు. శాశ్వతమైన శాంతి స్థాపన గురించి మాట్లాడుకోవడానికి అధినాయక సమావేశం తగిన వేదిక అని భారత ప్రతినిధివర్గం వాదించింది. భారత్ పాకిస్తానుకు అవమానకరమైన షరతులు పెడుతున్నదని శ్రీ అజీజ అహ్మద్ అన్నారు. బలప్రయోగాన్ని విస్మరించాలని, ఉభయులు చర్చించుకుని సమస్యలను పరిష్కరించుకోవాలని భారత్ చేసిన సూచనలను ఆయన పూర్తిగా త్రోసిపుచ్చారు. పైపెచ్చు కాశ్మీరు సమస్యలో సమితి తీర్మానాలను ప్రయోగించే హక్కునైన వదులుకోరాదని పాకిస్తాను కృతనిశ్చయం చేసుకున్నట్టు ఆయన గట్టిగా నొక్కివక్కాణించారు. అంతేకాకుండా మధ్యవర్తిత్వానికి తేక పరిష్కారత్వానికి పాకిస్తాను ఎప్పుడూ చేస్తూ ఉండే విజ్ఞప్తిని మళ్ళీ చేశారు. చర్చలు శాశ్వత శాంతికి సంబంధించిన సర్వసామాన్య సూత్రాలపై అంగీకారమైనా కుదురకుండానే స్తంభించిపోయాయి.

ఉభయ ప్రతినిధివర్గాలు జూన్ 30వ తేదీన సమావేశమైనప్పుడు ఉమ్మడి ప్రాథమిక ఏదీ కుదరలేదు. ఉభయులకు అంగీకారమైన సూత్రాన్ని రూపొందించే ప్రయత్నంలో శ్రీమతి గాంధి రాజకీయ వ్యవహారాల సంఘం సభ్యులతో సంప్రతింపులు జరిపారు. ఆ ఒప్పందాన్ని వదిలివేసే దాని బదులు శాంతి పత్రం లేక ముసాయిదా ఒప్పందాన్ని ప్రవేశ పెట్టడానికి భారత్ అంగీకరించి నప్పటికీ పాకిస్తానీలు తమ పట్టు మానలేదు. పాకిస్తానీల ప్రవృత్తిని తప్పుగా అర్థం చేసుకోవద్దని శ్రీ అజీజ అహ్మద్ భారత్‌ను హెచ్చరించారు. "మా ప్రజలకు నైతిక దారుద్ర్యం ఎక్కువ. మేము ఎటువంటి ఆవాంతర పరిస్థితినైనా ఎదుర్కోగలం. మేము నైతిక దారుద్ర్యం కోల్పోయిన వారం కాము" అని ఆయన ప్రకటించారు. ఆ దశలో సర్వులు విఫలమై పోలినట్టు కనిపించింది. అధినాయక సమావేశ వాయకులు కలుగజేసుకోవలసిన సమయం వచ్చింది. శ్రీ భుట్టో రాజభవన్‌లో శ్రీమతి గాంధిని కలుసుకున్నప్పుడు ప్రదేశంలో తాను ఎదుర్కొంటున్న ఇబ్బందులను గురించి చెప్పారు. తాను పట్టే చేతులతో వెళ్ళినా లేక భారత్‌కు తాను మరీ ఎక్కువ వదులుకోవలసిన వచ్చిన ఒప్పందాన్ని కుదుర్చుకుని వెళ్ళినా ఆ ఇబ్బందులు మరింత దారుణంగా తయారవుతాయని ఆయన తెల్పారు. శ్రీమతి గాంధి అటువంటి సమస్యలేదని ఆయన అన్నారు. దానికి తోడు భారత్‌లో ముస్థిరమైన రాజకీయ వ్యవస్థలు ఉన్నాయి. అధినాయక సమావేశం విఫలమైనా ప్రజాభిప్రాయం ఆమెకు ఎదురు తిరగదు.

* * *

శ్రీమతి గాంధి తన మంత్రివర్గ సహచరులతో, అధికారులతో పరిపాగ్గా మంతనాలు జరిపారు. ఆ సంప్రతింపుల ఫలితంగా సేవల ఉపసంహారానికి వీలిచ్చే కొత్త ముసాయిదా రూపొందించబడింది. శ్రీమతి గాంధి, శ్రీ భుట్టో ఒక్కొక్కరు ముగ్గురు సహాయకులను వెంట బెట్టుకుని శనివారం మధ్యాహ్నం సమావేశమైనారు. కాని వారు ప్రతిష్టంభనను తొలగించలేక పోయారు. పాకిస్తానీ ప్రతినిధివర్గం రాత్రి ఏడు గంటలకు మళ్ళీ కలుసుకుని హిమాచల్ పచివాలయానికి వచ్చింది. అప్పుడు శ్రీ హక్సర్ కొత్త ముసాయిదా ప్రతిపాదనలను సమర్పించారు. శ్రీ అజీజ అహ్మద్ వాటి వంక ఒక చూపు పారేసి "ఇది ఒక అడుగు వెనక్కి వెళ్ళడం" అని వ్యాఖ్యానించారు. భారత ప్రతినిధివర్గం నిర్ఘాంతపోయింది. ఎందుకంటే—తమ ప్రతిపాదనలకు పాకిస్తాను సుముఖం చూపిస్తుందని భారత ప్రతినిధి వర్గం అనుకున్నది. భారత్ ఎంతో ఉదారంగా ఆక్రమిత ప్రాంతాల నుండి సేవలను ఉపసంహరించడానికి ప్రతిపాదన చేసినప్పటికీ, దాని ప్రాముఖ్యతను కాని, ప్రతిష్టంభనను తొలగించాలని ప్రధాని పడుతున్న ఆత్రుతను, కాని గుర్తించకుండా పాకిస్తాను కొత్త ముసాయిదాను త్రోసి పుచ్చినట్టు అగుపడడంతో శ్రీ హక్సర్ శ్రీ అహ్మద్ వ్యాఖ్యానాన్ని వివరించవలసి కోరారు. ఈ ప్రతిపాదనలో యుద్ధవిరమణ శ్రేణిని గురించి కాని యుద్ధ కైదీలను గురించి కాని ప్రస్తావించలేదని, అందువల్ల తాము దానిని ఒక అడుగు వెనక్కి వేయడం అన్నామని శ్రీ అహ్మద్ చెప్పినట్టు తెలిసింది. పాకిస్తానీలు సమితి తీర్మానాలను, తిరిగి యుద్ధస్థితిని తెచ్చి పెట్టాలన్న విషయానికి వేదికలు ఇచ్చినంత విలువ ఇచ్చినట్టు, షకర్‌గర్ వంటి భారత ఆక్రమిత ప్రాంతాల నుండి తొలగింపబడిన లక్షలాది మంది పాకిస్తానీలను పట్టు కనబడుతున్నదని శ్రీ హక్సర్ గట్టిగా జవాబు చెప్పారు. శ్రీ అజీజ తన వ్యాఖ్యానాలను ఉపసంహరించుకుంటానన్నారు. కాని వ్యాఖ్యానం కన్నా దాని వెనక ఉన్న భావావేశం విశ్వాసాన్ని కలిగిస్తున్నదని భారత ప్రతినిధివర్గం చెప్పింది. అప్పుడు శ్రీ అహ్మద్ కొత్త ప్రతిపాదనను శ్రీ భుట్టో ముందు ఉంచడానికి వాగ్దానం చేశారు.

అధినాయక సమావేశం తాలూకు ఆఖరి రోజు ఆదివారం చిత్రమైన మలుపు తిరిగింది. పాకిస్తానీయులు ఉదయం ముసాయిదాలో కొన్ని మార్పులు చేసి ఇచ్చారు. వాటిని ప్రధాని, ఆమె సహచరులు కలిసి పరిశీలించారు. శ్రీ హక్సర్, శ్రీ టి. ఎన్. కౌల్ మధ్యాహ్నం వేళకు పాకిస్తాను అధ్యక్షుడు భుట్టోను కలుసుకున్నారు. వ్యాయంగా, ఉదారంగా ఉన్న ఒక ప్రతిపాదనను పాకిస్తానీ ప్రతినిధివర్గం తిరస్కరిస్తున్నట్టు వారు శ్రీమతి గాంధి వద్ద నుండి ఆయన కొక సందేశాన్ని తీసుకుని వెళ్ళారు. శ్రీ భుట్టో తన అధికారులను కలుసుకుని మాట్లాడుతానని వ్యవధి ఇమ్మని అడిగారు. సాయంత్రం శ్రీమతి గాంధిని కలుసుకుంటానని ఆయన వాగ్దానం చేశారు. ఆయన ప్రధానిని కలుసుకున్నాక ఒకదాని తర్వాత ఒకటి గలగలా సంఘటనలు జరిగిపోయాయి. ఉభయ పక్షాల అధికారులు ఇంచుమించు విరామం అన్నది లేకుండా సమావేశమైనారు. ముసాయిదాలో జమ్మూ—కాశ్మీరుల విషయమై అంతర్జాతీయంగా గుర్తింపబడిన ఉభయుల వాదాలను గురించి పేర్కొనే పక్షంలో దానిని శ్రీ భుట్టో ఆమోదించే దోరణిలో, ఉన్నట్టు స్పష్టమైంది. అలాగే క్షణం వరకు ఆయన ప్రతినిధివర్గం కాశ్మీరు సమస్యను సమితి జోక్యానికి ఇదమారంగా ఉంచడానికి ఇష్టపడలేదు. పాకిస్తానీల ఉద్దేశానికి అనుగుణంగా ఆ ఖ్యాతనిలా హామీనిచ్చారు: "ఇమ్మూ—కాశ్మీరులో 1971 డిశంబరు 17వ తేదీ నాటి యుద్ధవిరమణ శ్రేణి ఫలితంగా ఏర్పడిన ఆదేశ క్రీజులను, గుర్తింపబడిన తమతమ సరిహద్దులుగా గౌరవించాలి" ఈ విధంగా రాత్రి కుదిరింది. ఇది ఉభయపక్షాలు చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలన్న సిద్ధాంతాన్ని నిలబెట్టింది. భారత సైన్యాలు 1971 డిశంబరు 17వ తేదీరాత్రి ఎక్కడ ఉన్నాయో ఆ స్థానాలలో ఉండేట్టు చేసింది. దేశాల వంక ఇది భుట్టోకు సంతృప్తిని కలిగించింది. అధినాయక సమావేశం విఫలం కాకుండా రక్షింపబడింది.

కాశ్మీరులో ఇప్పుడున్న పరిస్థితిని తొలగించే పరిస్థితి ఏర్పడటానికి ఒప్పుకోవడం వల్ల భారత్ ప్రకటింపబడిన ఏ సిద్ధాంతాలకు విరుద్ధంగా నడుచుకున్నట్లుకాలేదు. సైన్యాలను ఉపసంహరించడానికి భారత్ ఒప్పుకున్నదంటే—అందుకు బదులుగా బలప్రయోగం ద్వారా యుద్ధవిరమణ శ్రేణినిమార్చకుండా శ్రీ భుట్టో వద్ద మాట తీసుకుంది. చర్చల ద్వారా సమస్యల పరిష్కారానికి ఒప్పందాన్ని సాధించడం ఇంతకన్నా గొప్ప విషయం. శ్రీ భుట్టోకు తనవెనకటి మిత్రులయందు నమ్మకం సన్నగిల్లినట్టు కనిపిస్తున్నది. వెనక్కి తిరిగి చూసుకుంటే, భారత్ శ్రీ భుట్టోకు స్వదేశంలో ఉన్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకోగా శ్రీ భుట్టో వట్టిచేతులతో ఇంటికి వెళ్ళకూడదన్న పట్టుదలతో సిమ్లాకు వచ్చారని స్పష్టం అవుతుంది. పాకిస్తాను ప్రస్తుత బలహీనతను తన ప్రయోజనానికి వాడుకునే ఉద్దేశం భారత్‌కు లేదని, ఆ దోరణితోనే భారత్ అధినాయక సమావేశానికి వెళ్ళన్నదని తాను చేసిన బహిరంగ ప్రకటనలకు శ్రీమతి గాంధి తూ.చా. తప్పకుండా అంటిపెట్టుకుని ఉన్నారు. పాకిస్తానులో పరస్పర విరుద్ధమైన శక్తులు ఉన్నప్పటికీ, అనేక కొత్త దోరణులు తలెత్తడం ప్రారంభించాయని సమ్మారు. మొట్టమొదటిసారిగా పాకిస్తానులో ప్రజాస్వామ్య పద్ధతిని ఎన్నుకోబడిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. పాత విధానాలకు స్వస్తి చెప్పడానికి కృషిచేసే శక్తులను పటిష్టం చేయడంలో భారత్‌కు ఆసక్తి ఉన్నది. శ్రీ భుట్టో తాను అధికారంలో నిలబడి ఉండటానికి ఈ కొత్త శక్తులకు ప్రోత్సాహం ఇస్తారని భావించబడుతున్నది. శ్రీ భుట్టో వెంటనవచ్చిన ప్రతినిధివర్గం పాకిస్తానులోని పరస్పర వైరుధ్యాలను ప్రతిబింబించింది. ప్రారంభ సమావేశంలో నాయకులు ఒక్కొక్కరు ఇద్దరు సహాయకులను ఎంచుకోవాలని శ్రీమతి గాంధి సూచించినప్పుడు శ్రీ భుట్టో శ్రీ అజీజ అహ్మద్‌ను, శ్రీ రఫీ రజాను ఎన్నుకున్నారు. మొదటివ్యక్తి 'వృద్ధతరం' ప్రతినిధి అని, రెండోవ్యక్తి 'యువతరం' ప్రతినిధి అని ఆయన వివరించారు. యువక సభ్యుల వయస్సు ముప్పై, నలభై సంవత్సరాల మధ్య ఉన్నది. శ్రీ భుట్టోపై వారి ప్రభావం విస్తారంగా ఉన్నదని పాకిస్తానీ పత్రికావిలేఖరులు తెల్పారు. కటిన వైఖరిని అవలంభించేవారు, ఉదారవైఖరిని అవలంబించేవారు, ఉండాలన్న సిద్ధాంతంలో తనకు నమ్మకం లేదని శ్రీ భుట్టో చెప్పారు. కాని శ్రీ అజీజ అహ్మద్ చూపించిన కటిన వైఖరిని శ్రీ రఫీ రజాకు రుచించలేదని పాకిస్తానీ పత్రికాప్రతినిధులు అరమరికలు లేకుండా చెప్పారు. శ్రీ అజీజఅహ్మద్ భారత్ పట్ల కటినవైఖరిని అవలంబించే వ్యక్తి. శ్రీ భుట్టో మాస్కో వెళ్ళినప్పుడు తనతో విస్తారమైన ప్రతినిధి వర్గాన్ని తీసుకువెళ్ళారు. కాని చర్చలు జరిపినప్పుడు ఆయన వారిని దూరంగా ఉంచారు.

ఇందుకు భిన్నంగా సిమ్లాలో, పాకిస్తానీ అధికార ప్రతినిధివర్గంలో కటిన దోరణి కలవారు ఎంతమంది ఉన్నారో మితదోరణి కలవారు అంతమంది ఉన్నారు. అధ్యక్షుడి బృందంలోని సభ్యులు తమలో తాము తరచు సంప్రతింపులు జరుపుకుంటూ ఉండేవారు. వారిలో చాలామంది శ్రీ అజీజ అహ్మద్ కటినవైఖరిని తాము ఆమోదించలేదని బహిరంగంగా చెప్పివేశారు.

* * *

చర్చలు జరుగుతున్నప్పుడు రక్షణ వ్యయానికి సంబంధించిన అంశం ప్రస్తావనకు వచ్చింది. ప్రధాని ఆర్థిక సలహాదారు శ్రీ పి. ఎన్. ధర్ రక్షణకు బడ్జెట్‌లో పెద్ద మొత్తాన్ని కేటాయించడం వల్ల ఎటువంటి పరిణామాలు ఏర్పడతాయో వివరించారు. భారత్ రక్షణకు తన నికర జాతీయోత్పత్తిలో 3.6 శాతాన్ని ఖర్చు పెడుతున్నది. భారత్ వైశాల్యంలో పెద్దదైనప్పటికీ, భారత్‌కు రక్షణ బాధ్యతలు ఎక్కువగా ఉన్నప్పటికీ ఇంత మొత్తాన్ని రక్షణకు ఖర్చు పెట్టడం భారత్‌కు ఎంతో భారంగా ఉన్నది. కాని శాంతియుతంగా ఉన్నట్టు భావింపబడుతున్న పాకిస్తాను రక్షణకు తన నికర జాతీయోత్పత్తిలో తొమ్మిది శాతం దాకా ఖర్చు పెడుతున్నది. పాకిస్తానులోని సాంకేతిక నిపుణులు నిర్ణయించవలసిన విషయం ఇదని శ్రీ అజీజఅహ్మద్ జవాబు ఇచ్చారు. భారత్‌లో రక్షణవ్యయం వంటి విషయాలకు కూడా పారశాఖ ఆధిక్యత విస్తరించుకుని ఉన్నదని చెప్పినప్పుడు ఆయన ఆశ్చర్యపోయినట్టు కనిపించారు. శ్రీ అజీజఅహ్మద్‌కు మెచ్చుకోవలసిందేమీ కనబడలేదు. కాని యువక సభ్యులలో ఒకరు శ్రీ ధర్‌ను అభినందించారు. పృద్ధతరం వారు అర్థం చేసుకునేలా ఆయన ఆ విషయాన్ని వివరించనందుకు ఎవరాన్ని వెలిబుచ్చారు. పత్రికా విలేకరులతో మాట్లాడినప్పుడు భారతదేశంలో తలపడే పాత విధానం పట్ల తమకు భ్రమ తొలగిపోయిందనే అభిప్రాయాన్ని కలిగించారు.

ఈ ఒప్పందాన్ని లాభనష్టాలను దృష్టిలో పెట్టుకుని చూడకూడదు. లాభాలను లెక్కపెట్టుకోవాలంటే రెండు కారణాలవల్ల భారత్‌కే ఎక్కువ లాభం కలిగింది. మొదటిది ఏమిటంటే—విదేశాల సహాయంపై ఆశలను వదులుకోవడం పాకిస్తాను దీర్ఘకాలిక ప్రయోజనాలకుమంచిదని శ్రీమతిగాంధి శ్రీ భుట్టోకు మనస్సుకు పొత్తుకునేలా చేశారు. రెండవది ఏమిటంటే—శ్రీ భుట్టో ఒప్పందంతో స్వదేశం చేరుకునేట్టు చేయగలిగినందువల్ల భారత్ పాకిస్తానీ ప్రజలపై గాఢమైన ముద్ర వేసింది. సైన్యాలను ఉపసంహరించడంలో భారత్ పెద్దగా వదులుకున్నదేమీ లేదు. ఎందుకంటే — భారత్ ఎన్నడూ పాకిస్తానీ ప్రాంతాలు తనకు కావాలని ఆసక్తి లేదు. న్యూఢిల్లీలో శ్రీ భుట్టోను గురించి పాకిస్తాను ప్రతిపత్తి మారడం వల్ల ఆయన నన్నే పత్రికలు వస్తాయని, ఆయనకు సిమ్లా ఒప్పందాన్ని చిత్తశుద్ధితో అమలు పరచడం తప్ప గత్యంతరం లేదని మదింపు వేశారు. ఒప్పందాన్ని అమలు పరచకపోతే ఆయన సైన్యంపై ఎక్కువగా ఆధారపడవలసి వస్తుంది. ఈ ప్రమాదానికి ఆయన ఎంత మాత్రం పిడ్డపడలేదు. ప్రస్తుతం భారత్ శ్రీ భుట్టోను నమ్మడానికే విశ్వయించుకున్నది.

(స్టేట్స్‌మన్ సౌజన్యంతో)

సిమ్లా సమావేశం సందర్భంగా పాక్ అధ్యక్షుడు భుట్టో, భారతప్రధాని శ్రీమతి గాంధి, భుట్టో కుమార్తె బేనజీర్‌భుట్టో

అంతర్జాతీయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు భారత్ అంగీకారం

ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో నిర్వహణ

న్యూఢిల్లీ, జులై 10 : అంతర్జాతీయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు తగిన విధానం యివ్వడానికి భారత ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించింది. ఈ విశ్వవిద్యాలయం నిర్వహణ కార్యకలాపాలను సమితి చూస్తుంది.

విశ్వవిద్

కరాచీలో 4 ప్రాంతాల్లో సైన్యం అదుపు

భాషా వివాదంపై దౌర్జన్యకాండ ఫలితంగా

నలుగురి మృతి: మరో నల్గురికి గాయాలు

కరాచీ, జూలై 10 : కరాచీ శివార్లలో కల్లోల పీడితమైన నాలుగు ప్రాంతాలను సేనలు నిన్న అదుపులోనికి తీసుకున్నాయి. భాషా సంబంధమైన వివాదం ఫలితంగా యీ ప్రాంతాలలో చెలరేగిన దౌర్జన్యకాండను అంతమొందించడానికి యిక్కడ 24 గంటల పాటు కర్ఫ్యూ విధించబడింది. దౌర్జన్యకాండ ఫలితంగా వారాంతంలో యిక్కడ 12 మందికిపైగా మరణించడం జరిగింది.

పాత గోలిమార్ ప్రాంతంలో నిన్న తిరిగి జరిగిన సంఘర్షణల్లో నలుగురు వ్యక్తులు కాల్చి చంపబడ్డారని, 12మందికి పైగా గాయపడ్డారని కొన్ని వార్తలు వచ్చాయి. అయితే ఆరుగురు చంపబడ్డారని, 20 మంది గాయపడ్డారని స్థానికులు చెప్పారు. పాకిస్తాన్ పాలక పక్షమైన (అధ్యక్షుడు భుట్టో పార్టీ) పీపుల్స్ పార్టీ కార్యకర్తలు ప్రదర్శకులను కాల్చారని వారు ఆరోపించారు.

ప్రదర్శకులు నిన్న రాష్ట్ర శాసన సభలో పీపుల్స్ పార్టీ సభ్యుడయిన శ్రీ అబ్దుల్లా బజాయా యింటిపై దిగుకుపడి పర్వీజ్ వంతెనపై తగలపెట్టారు.

శ్రీ బజాయా, ఆయన మద్దతుదార్లు కాల్పులు జరిపిన వలుగురు ప్రదర్శకులను చంపారని, మరో నలుగురు ప్రదర్శకులను గాయపర్చారని, ఆ తర్వాత ప్రదర్శకుల గుంపు, ఆయన యింటికి నిప్పు పెట్టారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

కరాచీ శివార్లలోని జేతంగేర్ ప్రాంతంలో దౌర్జన్యకాండకు తలపడిన ప్రదర్శకులు పీపుల్స్ పార్టీ కార్యాలయాన్ని పూర్తిగా ధ్వంసం చేశారు. ఒక బస్సుకు నిప్పు పెట్టారు.

ఉర్దూ కోసం జరుగుతున్న పోరాటాన్ని జయప్రదంచేసి కార్మికులందరూ నేడు సమ్మె చేశారని కార్మిక సంఘ నాయకులు తెలిపారు.

మొన్న జరిగిన సంఘర్షణలో మృతుల సంఖ్య నాలుగని అధికారులు చెబుతున్నప్పటికీ, 21 మంది వధించబడ్డారని కరాచీ వార్తాపత్రికలు పేర్కొన్నాయి.

సోమవారంనాడు "విషాద దినం" పాటించబడుతుందని ఉర్దూ అనుకూల నాయకులు ప్రకటించారు. భాషా వివాదాన్ని అంతమొందించడం కోసం అధ్యక్షుడు భుట్టో రేపు ఆదివారంలోగా ఉర్దూ, సింధీ ప్రతినిధులను తీసుకుంటున్నారు.

అధ్యక్షుడు భుట్టోతో బేరమాడే ప్రశ్నే లేదని, రాష్ట్రంలో ఉర్దూకు సమాన హోదా లభించాలని ఉర్దూ నాయకులు అన్నారు.

పౌర అధికారులకు మాయ పడడం కోసం హైదరాబాద్ (సింధ్)కు కూడా సేనలను పంపడం జరిగింది.

కరాచీలోని గోబిమండీ, లియాఖాతాబాద్, పటేల్‌పాడా, మరికొన్ని కాలీలో నిన్న సాయం త్రం 5 గంటల నుంచి 24 గంటల పాటు కర్ఫ్యూ విధించబడింది. ఈ ప్రాంతాలలోని పోలీసులను ఉపసంహరించడం జరుగుతున్నదని పాకిస్తాన్ రేడియో తెలియజేసింది.

హైదరాబాద్‌లో నిన్న సాయంత్రం 7—30 గంటల నుంచి పదిగంటల పాటు కర్ఫ్యూ విధించబడింది. నగరంలోని వివిధ ప్రాంతాలలో ఆరాచక శక్తులకు పాల్పడి గుంపులను చెదరగొట్టడానికి పోలీసులు అంతకు ముందు బాష్పవాయువు ప్రయోగించారు.

ఇదిలా ఉండగా "అందరికీ న్యాయం జరుగుతుంద"ని హామీ యిస్తూ రావల్పిండిలో మంత్రివర్గం అత్యవసర సమావేశానంతరం ఒక ప్రకటన వెలువడింది. ఈ సమావేశానికి అధ్యక్షుడు భుట్టో అధ్యక్షత వహించారు.

"శాంతియుతంగా యిండ్లకు తిరిగి వెళ్లిపోయి, సోదరులవలె బతకడం నేర్చుకోండి" అని ఆ ప్రకటనలో శ్రీ భుట్టో ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

జాతీయ శాసనాల సమావేశం ముగిసిన తర్వాత కరాచీ, సింధ్‌లోని యితర ప్రాంతాలలో పర్యటించాలని అధ్యక్షుడు భుట్టో నిర్ణయించుకున్నట్లు, ఆ ప్రకటన తెలియజేసింది.

ఒక ఖయిదీ మృతితో చంచల్‌గూడా సెంట్రల్ జైలులో గలభా

హైదరాబాదు, జూలై 10: చంచల్‌గూడా సెంట్రల్ జైల్లో నిన్న అశాంతనీయ పరిస్థితి ఏర్పడకుండా కైదీలను ప్రశాంత పరచటం ద్వారా హైదరాబాద్ జిల్లా కలెక్టరు శ్రీ టి. అర్జున్ రెడ్డి నివారించారు.

ఒక వ్యక్తి మృతిచెందాడని జెయిలు అధికారులు తీసుకొనివెళ్లనివ్వకుండా కైదీలు అడ్డుపడుతున్నారనీ, ఆహారం తీసుకొనుటకు నిరాకరిస్తున్నారనీ తెలిసి, జిల్లా కలెక్టరు శ్రీ అర్జున్ రెడ్డి హుటాహుటిగా జెయిలుకు వెళ్లి పరిస్థితి వాకబు చేశారు.

అంతవరకు బాగా ఆరోగ్యంగా ఉన్న ఒక యువక కైదీకి, నిన్న ఉదయం గుండెనొప్పి వచ్చింది. జెయిలు డాక్టరు మధ్యేమార్గా అతను మృతి చెందాడు.

జెయిలు డాక్టర్‌లు రోగులు అయిన కైదీలకు సరైన వైద్య సహాయం అందించటం లేదనీ, జైలర్లు తమపట్ల నిర్దయగా ప్రవర్తిస్తున్నారనీ కైదీలు జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. సరైన ఆహారం ఇవ్వటంలేదని కూడా వారు తెలియచేశారు. జెయిలర్‌ను, డాక్టర్‌లను వెంటనే బదిలీ చేయాలని వారు గట్టిగా కోరారు.

కలెక్టరు జెయిలు అంతనూ సందర్శించి వంటశాలను, గదులను తనిఖీ చేశారు.

సూపరింటెండెంటులోను, డాక్టర్‌లతోను సంక్షేమ అధికారులతోను వివరంగా చర్చలు జరిపి, కొన్ని పాత్రలనుతీసి వేరే పాత్రలు ఉంచవలసిందిగా అక్కడికక్కడ ఉత్తర్వు చేశారు. ఆహార సదుపాయాలు మెరుగు చేయాలని ఆదేశించారు.

కైదీలు చేసిన ఫిర్యాదులను సాకల్యంగా విచారించి, వెంటనే అవసరమైన చర్య తీసుకోగలమని, కైదీలకు ఆయన హామీ ఇచ్చారు.

చనిపోయిన కైదీ భౌతికకాయాన్ని శవపరీక్ష నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి కొనిపోయారు.

ఆ తర్వాత అతని బంధువులకు అప్పగించబడుతుంది.

టూటికోరన్ జైలులో కైదీలకు, పోలీసులకు మధ్య కాల్పులు

టూటికోరన్, జూలై 10: స్థానిక సబ్ జైలులోని ఆరుగురుకైదీలు మొన్న తుపాకీలతో కాల్పులు జరుపుతూ పోలీసులను 8గంటలసేపు నిలువరించారు. జైలు నుంచి తప్పించుకొని పోవడానికి వారు విఫల యత్నం చేశారు.

కైదీలకు, పోలీసులకు మధ్య జరిగిన కాల్పులలో గాయపడిన ఇద్దరు కైదీలను ఒక కానిస్టేబిల్‌ను ఆసుపత్రిలో చేర్చారు.

44 మంది కైదీలను జైలు గదులలో నుంచి భోజనాలకాల ఎద్దకు తీసుకొని వచ్చినప్పుడు ఆ కైదీలు తమ దగ్గర ఉన్న పాత్రలను ఎసిరికొట్టారు. ఆరుగురు కైదీలుకన్నీళ్ళకొనగా జైలు స్టోర్స్ నుంచి ఆరు తుపాకులను 140 బుల్లెట్‌లను స్వాధీనం చేసుకున్నారు.

కైదీలు తప్పించుకొని పోవడానికి ప్రయత్నించినప్పుడు పోలీసులు వారిపై కాల్పులు జరిపారు. ఈలోగా ప్రత్యేక పాయుధ పోలీసు దళాలు వచ్చి జైలు చుట్టూ కాపలాగా నిలిచాయి.

జిల్లా కలెక్టరు పోలీసు సూపరింటెండెంట్ హుటాహుటిని సబ్‌జైలుకు వెళ్లి లొంగిపోవలసిందిగా కైదీలకు విజ్ఞప్తి చేశారు. అయితే కైదీలు వినలేదు. కాని నిన్న ఉదయం వారు లొంగిపోయారు. పోలీసు కాల్పులలో ఇద్దరు కైదీలు గాయపడ్డారు. కైదీలు 22 సార్లు పోలీసులు 8 సార్లు నిన్న కాల్పులు జరిపారు.

మద్రాస్ నగరంలో పెద్ద ఊరేగింపు

పోలీస్ కాల్పుల్లో మృతులపట్ల సంతాపసూచకంగా నిర్వహణ: కామరాజ్ ప్రభృతుల నాయకత్వం

మద్రాసు, జూలై 10 : జూలై 5వ తేదీన తమిళనాడులో రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన బంద్ సమయంలో జరిగిన పోలీసు కాల్పుల ఫలితంగా మరణించిన వారిపట్ల సంతాపం తెల్పడానికి మద్రాసు నగరంలో రైతుల కార్మికుల సంఘం నిన్న నిర్వహించిన మహా పూర్వకమైన ఊరేగింపు కొన్నిచోట్ల రాళ్ళు, సోడా సీసాలు రువ్వబడడంవల్ల దెబ్బతిన్నది.

ఇందులో ఒక సంఘటన మవుంట్‌రోడ్డులోని ఒక సినిమా థియేటర్ వద్ద జరిగింది. ఆ హాలులో ప్రదర్శిస్తున్న సినిమాలో ముఖ్యమంత్రి కుమారులలో ఒకరు నాయక పాత్ర ధరించారు. రెండవ సంఘటన ట్రిప్లికేన్‌లో హైక్రాస్ రోడ్డు, దక్షిణ బీచ్‌రోడ్డు కలిసే చోట జరిగింది.

మవుంట్‌రోడ్డులో తమపై రాయి విసరబడిందని ఊరేగింపులో పాల్గొంటున్నవారు ఆరోపించారు. అప్పుడు కొంత గడబిడ ఉత్పన్నమైంది. సినిమా హాలు ప్రవేశ ద్వారానికి గల పోస్టర్ ధ్వంసం చేయబడిందనీ, హాలు గాజు తలుపులు బద్దలు కొట్టబడ్డాయనీ ఆరోపించబడింది.

ట్రిప్లికేన్‌లో ఊరేగింపు మొక్క భాగం హైక్రాస్ రోడ్డు, దక్షిణ బీచ్‌రోడ్ జంక్షన్ సమీపిస్తుండగా తమపై సోడా సీసాలు విసరబడ్డాయని ఊరేగింపులో పాల్గొన్నవారు చెప్పారు. ఊరేగింపులో ఉన్నవారు కొందరు ప్రతీకారంగా రాళ్లు రువ్వారని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. తమలో పదిమంది గాయపడ్డారని ఊరేగింపులో పాల్గొంటున్నవారు ఆరోపించారు.

జంక్షన్‌లో ముఖ్యమంత్రి చిత్రపటాన్ని, కుటుంబ నియంత్రణ ప్రచారానికి సంబంధించిన పోస్టర్‌ను ఊరేగింపులో పాల్గొంటున్నవారు ధ్వంసం చేశారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

పోలీసు బృందం హుటాహుటిన అక్కడకు వెళ్లి పరిస్థితిని చక్కదిద్దింది. మరి కొన్ని సంఘటనలు జరగకుండా నివారించేందుకుగాను బెల్స్‌రోడ్ నుంచి దక్షిణ బీచ్‌రోడ్ వరకు గల హైక్రాస్ రోడ్ నంతటినీ పోలీసులు దిగ్బంధం చేశారు.

ఈ సంఘటనలు మినహా ఊరేగింపు ప్రశాంతంగానే సాగిపోయింది. నగరంలో జరిగిన అతిపెద్ద ఊరేగింపులలో యిది ఒకటి అని కార్యాచరణ సంఘం నాయకులలో ఒకరు చెప్పారు. రెండు మైళ్ల పొడవున్న ఈ ఊరేగింపు ఒక కేంద్రాన్ని దాటడానికి రెండు గంటలు పట్టింది.

నల్లటి రుమాలు మెడకుచుట్టుకువిసుస్తాం కాంగ్రెసు నాయకుడు శ్రీ కామరాజ్, తమిళ నాడు కాంగ్రెసు అడ్‌హాక్ సంఘం కన్వీనర్ శ్రీ ఎ. పి. పి. వీరబాహు ఊరేగింపు ముందు జీపులో ఉన్నారు.

సి. పి. ఐ. నాయకుడు శ్రీ ఎం. కళ్యాణసుందరం, డాక్టర్ హెచ్. వి. హాండే (స్వ) శ్రీ ఎం. భక్తవత్సలం (కాం), శ్రీ పి. కక్కన్, టి. ఎస్. పి. సి. (సంస్థా అధ్యక్షుడు), శ్రీ పి. రామచంద్రన్ (సంస్థా ఎ. ఐ. సి. సి. కార్యదర్శి) శ్రీ ఎ. వి. ఆంగేశన్ (ఎం. పి., కాం) ఆ వెనక జీపులో ఉన్నారు.

వాస్తవాలను విస్మరిస్తే ఉద్రిక్తతల పెరుగుదల

భారత ఉపఖండం పరిస్థితిపై ప్రపంచ రాజ్యాలకు భారత్, పోలెండ్‌ల హెచ్చరిక

వార్సా, జూలై 10: బంగ్లాదేశ్‌కు ఐక్య రాజ్యసమితిలోను, ఇతర ప్రపంచ సంస్థల్లోను, సభ్యత్వం ఇవ్వాలని భారత్, పోలెండ్‌లు నిన్న విజ్ఞప్తి చేశాయి.

వాస్తవాలను విస్మరించడానికి ఎలాంటి ప్రయత్నం జరిగినా, ఉపఖండంలో ఉద్రిక్తతలు, అస్థిరత్వం చెరగడానికి దారి తీస్తుందని రెండు దేశాలు హెచ్చరించాయి.

భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ పోలెండ్ పర్యటన ముగిసిన సందర్భంగా ఈ సంయుక్త ప్రకటన వెలువడింది.

ఉపఖండంలో సుస్థిర శాంతి స్థాపన కోసం మంచి ఇరుగు పొరుగు సంబంధాల కోసం భారత్ చేస్తున్న కృషిని పోలెండ్ సమర్థించింది.

సిమ్లాలో భారత, పాకిస్తాన్‌ల మధ్య కుదిరిన ఒప్పందం పట్ల పోలెండ్ హర్షం ప్రకటించింది. అన్ని సమస్యలు ఈ ఒప్పందం దృష్టితో శాంతియుతంగా, ద్వైపాక్షికంగా పరిష్కారం కాగలవన్న విశ్వాసాన్ని భారత్, పోలెండ్‌లు వ్యక్తం చేశాయి. ఉపఖండంలో మామూలు పరిస్థితి వెంటనే నెలకొనవలసిన అవసరం గురించి ప్రజాస్వామ్యయుత, శాంతియుత ప్రగతిశీలకమయిన అభివృద్ధి జరగవలసిన అవసరం గురించి రెండు దేశాలు నొక్కి చెప్పాయి.

పోలెండ్ నాయకులతో భారత విదేశాంగ మంత్రి చర్చించిన సమస్యలపై ఉభయదేశాల అభిప్రాయాలలో సామ్యత కన్పించినట్లు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

ఉత్తర వియత్నాంపై బాంబింగ్ పట్ల, ఉత్తర వియత్నాం రేవులలో మందుగుండు పాతర్లను నాటడంపట్ల సంయుక్త ప్రకటనలో విచారం ప్రకటించారు. ఇండో చైనా నుంచి విదేశీ సేనలన్నింటినీ వెంటనే ఉపసంహరించాలని, ఆ ప్రాంత ప్రజలు తమ జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా తమ భవిష్యత్తును నిర్ణయించుకోడానికి అనుమతించాలని రెండు దేశాలు కోరాయి.

విజయవాడ హెడ్ పోస్టాఫీసు స్థాయి పెంపు

విజయవాడ, జూలై 10: విజయవాడ హెడ్ పోస్టాఫీసు స్థాయిని 10—7—72 నుంచి గెజెటెడ్ పోస్టాఫీసు స్థాయికి పెంచారు. శ్రీ డి. కృష్ణమోహనరావు గెజెటెడ్ పోస్ట్‌మాస్టర్ పదవీ బాధ్యతలను స్వీకరించారు.

పాకిస్తాన్ జాతీయ శాసనసభ సమావేశం

సిమ్లా ఒప్పందం ధృవీకరణకు అత్యవసరంగా ఏర్పాటు

న్యూఢిల్లీ, జూలై 10: భారత్—పాకిస్తాన్ మధ్య సిమ్లాలో కుదిరిన ఒప్పందాన్ని చర్చించి ధ్రువీకరించడానికి పాకిస్తాన్ జాతీయ శాసన సభ ప్రత్యేక సమావేశం నేడు రావల్పిండిలో జరుగుతున్నది.

జాతీయ ప్రాముఖ్యం గల అన్ని అంశాలకు ప్రజా ప్రతినిధుల ద్వారా ప్రజల ఆమోదం పొందుతానని అధ్యక్షుడు భుట్టో యిచ్చిన వాగ్దానాన్ని అనుసరించి శాసనసభ సమావేశం ఏర్పాటు చేయబడిందని పాకిస్తాన్ రేడియో నిన్న సాయంత్రం తెలియజేసింది.

ఒప్పందం ధ్రువీకరింపబడేముందు జాతీయ శాసనసభ నిర్మాణాత్మకంగా, స్వేచ్ఛగా చర్చ జరుపుతుందని పాకిస్తాన్ రేడియో పేర్కొన్నది.

సిమ్లా ఒప్పందాన్ని అతి త్వరగా జాతీయ శాసనసభచే పరిశీలింపచేసి, ధ్రువీకరింపజేయాలని అధ్యక్షుడు భుట్టో కృత నిశ్చయంతో ఉన్నారని న్యూఢిల్లీలోని పరిశీలకులు పేర్కొంటున్నారు. భాషా బిల్లుపై సింధీలో ఉత్పన్నమైన పరిస్థితి విషయం కూడా ఆయన అత్యవసరంగా పరిశీలించవలసిన విషయమే అయినప్పటికీ అది ఒప్పందం ధ్రువీకరణ ప్రయత్నం నుంచి ఆయనను విరమింప జేసే అవకాశం లేకపోవచ్చునని కనిపిస్తున్నది.

భారత్‌కు రాష్ట్రపతి తిరుగు ప్రయాణం

బెల్‌గ్రేడ్, జూలై 10: భారత రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి యుగోస్లావియాలో నాలుగు రోజుల పాటు జరిపిన పర్యటనను ముగించుకొని పులా నుంచి నిన్న విమానంలో న్యూఢిల్లీకి బయల్దేరి వెళ్లారు.

అరెస్టయినవారి విడుదల

తమిళనాడు ప్రభుత్వం ఉత్తర్వు

మద్రాసు, జూలై 10 : తమిళనాడులో ప్రస్తుతం జరుగుతున్న కైతుల ఆందోళన, జూలై 5వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన బంద్‌ను పురస్కరించుకుని అరెస్టు చేయబడిన వారినందరిని విడుదలచేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది.

ఆస్తులు నష్టం వెల్లడినట్లు, యితరులను గాయపరచినట్లు ఆరోపణలు గలవారు మినహా మిగతా అందరి విషయంలోను ఈ ఉత్తర్వు వర్తిస్తుందని ఉన్నతాధికారి ఒకరు పి. టి. ఐ. వార్తా సంస్థకు తెలియజేశారు.

కేరళ బి. ఎ. ఎస్. అధికారుల అదర్శం

తిరువాంద్రం, జూలై 10 : పేదవారికి లక్ష గ్రామీణగృహాల నిర్మాణం పథకం క్రింద ఇళ్ళు కట్టడానికి డబ్బు వసూలు చేయడానికి సచివాలయంలోని బి. ఎ. ఎస్. అధికారులు నాటకం ప్రదర్శిస్తారు. ప్రభుత్వ సీనియర్ అధికారుల భార్యలు నృత్య ప్రదర్శన గావిస్తారు.

శాసనసభ ఉద్దేశాలపట్ల న్యాయస్థానాల అవగాహన

ముఖ్యమంత్రి పి. వి. నరసింహారావు విజ్ఞప్తి

హైదరాబాదు, జూలై 10: ఒక శాసనాన్ని, న్యాయస్థానంలో సవాలు చేయడం జరిగినప్పుడు, ఆ శాసనం చేయడంలో శాసనసభ ఉద్దేశాలను న్యాయస్థానాలు అవగాహన చేసుకు వ్యవహరించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నిన్నటి రోజు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ జుడిషియల్ ఆఫీసర్స్ సంఘాన్ని ప్రారంభిస్తూ, సద్భావంతో చేయబడిన శాసనాలను సవాలు చేసే వైఖరి ఒకటి ఏర్పడి ఉండడం శోచనీయమని ఆయన పేర్కొన్నారు.

శాసనసభ, కార్యనిర్వాహక అధికారులు, న్యాయ స్థానాలు స్వతంత్రంగా తమ తమ అధికార పరిధులలో పని చేస్తేనే ప్రజాస్వామిక వ్యవస్థ విజయవంతంగా పని చేయగలుగుతుందని ముఖ్యమంత్రి చెప్పారు.

సత్వర సాంఘిక పరిణామ సాధన లక్ష్యంగా గల ప్రభుత్వ కార్యక్రమాల అమలులను కొత్త తరం అధికారులు ఆత్రుతతో పుండడం తమకు సంతోషం కలిగిస్తున్నదని ఆయన అన్నారు.

ఫ్యూను పదానికి బదులు అటెండర్

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు

హైదరాబాద్, జూలై 10: ఫ్యూను హోదాను అటెండర్‌గాను, అటెండర్ హోదాను రికార్డు అసిస్టెంట్‌గాను మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ న్యాయ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం విజ్ఞప్తిని పురస్కరించుకొని ఈ ఉత్తర్వు జరిగింది. ఆంధ్రప్రదేశ్ చివర్రోజేడు సర్వీసు నిబంధనల తగు సవరణలను విడిగా జారీ చేయగలరని తెలిసింది.

:o:

వింబుల్డన్ టెన్నిస్ ఛాంపియన్‌గా స్టాన్ స్మిత్

లండన్, జూలై 10: వింబుల్డన్ టెన్నిస్ పోటీలో పురుషుల సింగిల్స్ ఫైనల్స్‌లో అమెరికాకు చెందిన స్టాన్‌స్మిత్ నిన్న రుమేనియాకు చెందిన నస్తాసేను 4—6, 6—3, 6—3, 4—6, 7—5 స్కోరుతో వోడించి ఛాంపియన్ షిప్‌ను గెలుచుకొన్నాడు.

అంతర్జాతీయ సమాచారం

రోగనివారణకు వివిధ పద్ధతులు

నరోత్తమరెడ్డి సలహా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 10: రోగ నివారణకు ఒకే పద్ధతిని అవలంబించవలసిన అవసరంలేదని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ నటకల నరోత్తమరెడ్డి పేర్కొన్నారు.

అఖిలభారత మానసిక రోగ నిపుణుల తృతీయ మహాసభను శ్రీ నరోత్తమరెడ్డి మొన్న సాయంత్రం ప్రారంభోత్సవంచేస్తూ నటసవుల బాధలు, రోగాలకు చికిత్స చేసేందుకు వివిధ పద్ధతులను అనుసరించాలని అన్నారు.

సభకు అఖిలభారత మానసిక వైద్య సంఘం అధ్యక్షులు డా: హెచ్. ఎస్. మూర్తి అధ్యక్షత వహించారు.

శ్రీ నరోత్తమరెడ్డి ప్రసంగిస్తూ సరంధరి యోగ సంస్థ చేస్తున్న కృషిని ప్రశంసించారు. యోగానవాలద్వారా అద్భుత ఫలితాలు సాధిస్తున్నారని అయన అన్నారు.

అధ్యక్షులు డా: మూర్తి మాట్లాడుతూ, మనిషి వికాసం నిద్రాముద్రతో నెట్టడానికి దోహదం చేస్తున్న పరిస్థితులను నివారించవలసి వుందని పేర్కొన్నారు. సాంకేతిక విజ్ఞానాభివృద్ధి భావోద్రేకాలకు లోను చేస్తుందని, అందువల్ల మానసికారోగ్యం దెబ్బతినే సమస్యలు వస్తుండటం వాటి నివారణను గట్టి కృషి చేయవలసిన్నదని డా: మూర్తి అన్నారు.

అంగుకుమలు వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ డా: రాఘవేంద్రరావు స్వాగతం చెబుతూ మానసిక రోగ నిపుణులకు మంచి అవకాశాలు వున్నాయని అన్నారు.

ఈ సందర్భంలో ప్రముఖులను సన్మానించడం జరిగింది. డా: వి. కృష్ణన్ ఆధ్యక్షత వహించారు.

క్యాంగ్‌తీ వద్ద సైగాన్ సేనపై గుండ్ల వర్షం

కమ్యూనిస్టు దళాలచర్య

సైగాన్, క్యాంగ్‌ట్రి రాష్ట్రం, జూలై 10 : క్యాంగ్‌ట్రి నగరాన్ని స్వాధీన పరచుకోవడానికి ప్రభుత్వసైన్యం చేస్తున్న నిర్విరామ ప్రయత్నాలను కమ్యూనిస్టు సేనలు నిన్న తీవ్ర ప్రతిఘటనకు దాడి జరిపాయి.

సోమవారం క్యాంగ్‌ట్రి నుంచి సైగాన్ సైనికులు వచ్చారు. శుక్రవారం నుంచి సేనలు నగరాన్ని చుట్టుముట్టి వేలాది గుండ్లు కురిపించి నష్టాలు కలిగించాయి.

క్యాంగ్‌ట్రికి దక్షిణ భాగానగల పోరాటం తీవ్రతరం అవుతోంది. మైదానాలు పూర్తిగా నీటి మయం అయినందువల్ల ఆయుధాలు తరలించడం కష్టతరమవుతోంది. జూలై 13వ తారీఖున శాంతి చర్చలు జరుపుతామని ప్రకటించిన తర్వాత క్యాంగ్‌ట్రిని సైగాన్ సేనలు స్వాధీనం చేసుకోవడానికి ఆయుధాలు ఉపయోగించడం జరుగుతోంది.

21వ శతాబ్దారంభానికి ప్రపంచ జనాభా 760కోట్లు కాగలసూచన

ఐక్యరాజ్యసమితి గణాంక డైరెక్టరీలో వివరాలు

ఐక్యరాజ్యసమితి కార్యాలయం, జూలై 10: ప్రపంచజనాభా ఏడాదికి రెండుశాతం చొప్పున పెరుగుతూపోతే ప్రస్తుతం ఉన్న 380కోట్ల జనాభా 2000 సంవత్సరం నాటికి రెట్టింపు అవుతుందని నేడిక్కడ విడుదలయిన ఐక్యరాజ్యసమితి గణాంక డైరెక్టరీలో పేర్కొనబడింది.

ప్రపంచ జనాభాలో సగం మంది ఆసియాలో ఉన్నారు. అన్ని ఖండాలలోకి ఆస్ట్రేలియాలో జనాభా తక్కువ. అక్కడ జనాభా సంఖ్య 2 కోట్లకన్నా తక్కువ.

ప్రపంచంలో పారిశ్రామికోత్పత్తి 1958, 1970 సంవత్సరాల మధ్య 126 శాతం పెరిగింది. 60 అనంతరం దశాబ్దంలో వ్యవసాయోత్పత్తి 27 శాతం మాత్రమే పెరిగింది.

అదే కాలంలో జపాన్ అన్నింటికన్నా హెచ్చు ఉత్పత్తి పెంపుదల—449 శాతం—సాధించగా, సోవియెట్ యూనియన్ 178 శాతం, ఇటలీ 150 శాతం, పశ్చిమ జర్మనీ 110 శాతం, కెనడా 100 శాతం, ఫ్రాన్స్ 89 శాతం, అమెరికా 82 శాతం, బ్రిటన్ 43 శాతం పెంపుదల సాధించాయి.

ప్రపంచంలోని అన్ని దేశాలకన్నా స్వీడన్‌లోని ప్రజలు వార్తాపత్రికలు అధికంగా (ప్రతి యిద్దరికి ఒక పత్రిక చొప్పున) చదువుతారు తర్వాతి స్థానాలు జపాన్, బ్రిటన్, హాంగ్‌కాంగ్ వాసులకు వస్తుంది.

ప్రపంచంలో 19.3 కోట్ల ఆటోమోబైల్స్‌లో అమెరికన్లకి సగం ఉన్నాయి. టెలివిజన్‌లు కూడా అమెరికన్లకే హెచ్చు ఉన్నాయి. (1970 లెక్కల ప్రకారం ప్రతి వెయ్యి మందికి 412 సెట్‌ల చొప్పున ఉన్నాయి)

బెల్జియం ప్రజలు మిగతా దేశాల ప్రజలందరికన్నా హెచ్చు కిలోరీల ఆహారం (తలసరిన రోజుకు 3,450 కిలోరీలు) తీసుకుంటారు. ఆ తర్వాతి స్థానాలు న్యూజిలెండ్, అమెరికా, ఆస్ట్రేలియా ప్రజలకు వస్తాయి.

విజయవాడ స్కూళ్లలో విద్యాసంస్కరణలపై ఉన్నత స్థాయి నిర్ణయాల అమలులో చిక్కులు

అదనపు సెక్షనులకు విద్యాశాఖ డైరెక్టరు వాగ్దానం

విజయవాడ, జూలై 10: వీడవ తరగతి కామన్ పరీక్షలలో ఎప్పిన విద్యార్థులకు తిరిగి సీట్లు ఇవ్వాలని, అందువల్ల కొంత ఇబ్బంది ఏర్పడుతున్నదని, పిల్లల విద్యాభ్యాసం కోసం బస్తీలకు రావడంవల్ల సీట్లకు కొంత రద్దీ ఏర్పడుతున్నదని విజయవాడ పౌరుల ఇష్టాగోష్ఠి సమావేశంలో విద్యాశాఖ డైరెక్టరు శ్రీ పి. రామచంద్రన్ అన్నారు. పెద్ద పెద్ద కార్యాలయాలను ఒక పట్టణం నుండి మరొక చోటకు మార్చడంవల్ల కూడా సీట్లకు కొంత రద్దీ ఏర్పడుతున్నదని, సీట్ల కొరత అనేది ముఖ్యంగా పట్టణాలలో ఎదురవుతున్నదని వివరించారు.

కొత్తగా పాఠశాలలు నెలకొల్పినప్పుడు అక్కడ ఏర్పరచిన సౌకర్యాలకు అనుగుణంగా విద్యార్థుల సంఖ్య పెరగక పోవడం గమనించవలసిన విషయంగా చెప్పారు.

విజయవాడ పట్టణంలో సెకండరీ పాఠశాలలో సీట్ల కొరత లేకుండా ఉండడానికి శక్తివంచన లేకుండా చూస్తామని చెప్పారు.

హోటల్ నటరాజులో ఏర్పాటయిన ఇష్టాగోష్ఠి సమావేశానికి శ్రీ రామచంద్రన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. మునిసిపల్ చైర్మన్ డాక్టరు పూర్ణచంద్రరావు, శ్రీమతి కోటేశ్వరమ్మ మాంటిస్సోరి పాఠశాల ప్రిన్సిపాల్ వేదిక నలంకరించారు.

విజయవాడ విద్యాసంస్థలలోగల సీట్ల రద్దీ, అదనపు సెక్షనుల ఆవశ్యకత, కొత్త జూనియర్ కళాశాలల ఆవశ్యకతను గూర్చి శ్రీయుతులు రాఘవాచారి ప్రిన్సిపాల్ శాసన సభ్యులు డాక్టరు దమ్మాలపాటి రామారావు, పాటిబండ్ల సుందరరావు, మహబూబ్ ఆదంసాహెబ్, ముక్కామల నాగభూషణం, శ్రీరామమూర్తిలు వివరించారు.

ప్రొస్టుగ్రాడ్యుయేట్ తరగతులు కావాలని, న్యాయ కళాశాల కావాలని కూడా కొందరు కోరారు.

కళాశాల ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, జిల్లా విద్యాశాఖ అధికారి, శాసన సభ్యులు డాక్టరు డి. రామారావు, శ్రీఅసిస్టెంటు, పురప్రముఖులు ఈ సమావేశానికి హాజరయారు.

ఉన్నత పాఠశాలలలో అదనపు సెక్షనులు ఏర్పాటు చేసి రద్దు జరుగకుండా చూడాలన్నారు. శ్రీ ముక్కామల నాగభూషణం వందన సమర్పణ చేశారు.

విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ రామచంద్రన్ వివరణ: ప్రధానోపాధ్యాయుల తోడ్పాటుకు విజ్ఞప్తి

విజయవాడ, జూలై 10: నిపుణుల సలహాలో విద్యకు సంబంధించిన సంస్కరణల గురించి ఉన్నత స్థాయిలో మంచి నిర్ణయాలు తీసుకుంటున్నారని అయితే అమలుపరచే దశలో చిక్కులు ఎదురవు తున్నాయన్న అభిప్రాయాన్ని విద్యాశాఖ డైరెక్టరు శ్రీ పి. రామచంద్రన్ నిన్న ఇక్కడ వ్యక్తపరచారు. నిర్ణయాలు తీసుకునేవారికి అమలు పరచే దశలో పనిచేసే వారికి అంతరం ఎక్కువగా గోచరిస్తున్నది. సెకండరీ విద్య అడుగు స్థాయిలోది కాదు ఉన్నత స్థాయిలోది కాదు మధ్య స్థాయిగా ఉంటుంది. అందువల్ల సెకండరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చాల ప్రముఖమైన స్థానాన్ని ఆక్రమిస్తున్నారని శ్రీ రామచంద్రన్ పేర్కొన్నారు.

కృష్ణాజిల్లా ప్రధానోపాధ్యాయుల సదస్సులో ముగింపు సమావేశంలో శ్రీ రామచంద్రన్ ప్రసంగించారు.

సమావేశానికి విజయవాడ పురపాలక సంఘం అధ్యక్షులు డాక్టర్ జి. పూర్ణచంద్రరావు అధ్యక్షత వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ఎన్. వెంకటస్వామి స్వాగతం చెప్పారు.

రెండు రోజులుగా ప్రధానోపాధ్యాయులు బృందాలుగా ఏర్పడి పాఠశాలలకు సంబంధించిన వివిధ అంశాలలో గల సమస్యల చర్చించి నివేదికలు రూపొందించి సమావేశం వారికి సమర్పించారు.

శ్ర

ఏ క్షణంలోనైనా ఈజిప్టు సైన్యం తిరుగుబాటు

బీరూట్ పత్రిక ఊహాగానం: సాదత్ అదుపుతప్పిపోతున్నట్లు వివరణ

బీరూట్, జులై 10 • ఈజిప్టు సైనిక దళాలు బహిరంగంగా తిరుగుబాటు జరిపే స్థితిలో ఉన్నాయనీ, తమ అధికారాన్ని సుస్థిరం చేసుకోవాలని అధ్యక్షుడు సాదత్ చేస్తున్న ప్రయత్నాలు విఫలం అయ్యే టట్లున్న కనబడతాయని అల్-సఫీర్ అరబ్ లేఖ పత్రిక నిన్న వ్రాసింది.

ఆరబ్ ప్రపంచంలో రాజకీయ ఆర్థిక పరిస్థితులను సమీక్షించే ఈ వారపత్రిక ఈ వ్యాసం వ్రాస్తూ, ఈజిప్టు సైనిక దళాలలో పరిస్థితి తీవ్ర స్థాయికి చేరుకున్నదని పేర్కొన్నది.

ఈజిప్టు సైనిక దళంలో దోరణి రాజకీయ అధికారంపై ఆప్రకటిత తిరుగుబాటు చేయాలన్న దళకు చేరింది. అదు కున్నదానికంటే ఒక నెల ముందుగా ఈజిప్టు అధ్యక్షుడు సాదత్ రెండు రోజుల పాటు ఈజిప్టు సేవలున్న ప్రాంతాలలో పర్యటన జరిపి పరిస్థితిని చక్కబరచడానికి ప్రయత్నం చేశారు.

అధ్యక్షుని పర్యటన తరువాత అమెరికాను, దాని మిత్ర రాజ్యాలైన కొన్ని అరబ్ దేశాలను విమర్శిస్తూ ప్రజాస్వామ్య విధానాన్ని సోయుద్ దళాలలో ప్రచారం చేయటానికి గట్టి కృషి జరిగింది, అని ఆ పత్రిక వివరించింది.

అధ్యక్షుడు సాదత్ ఇప్పుడు పలు దళాలలో పాలాటం సాగించటానికి ప్రయత్నిస్తున్నందున సైనిక దళాలపై అదుపు పొందడానికి ఆయన చేస్తున్న ప్రయత్నం విఫలమయ్యే సూచనలు బాగా ఉన్నాయి.

కొద్ది వారాలుగా ఇజ్రేలీ విమానాలు పరున పరునగా ఈజిప్టు అక్రమిత భూమిని అధిగమిస్తూనే వచ్చాయి. అంటే వీటిని అటకాయించవలదని ఈజిప్టు పైలెట్లకు ఆదేశాలు జారీ అయ్యాయి. అయినప్పటికీ జూన్ 13వ తేదీన ఈ ఆదేశాలకు వ్యతిరేకంగా ఈజిప్టు పైలెట్లు ఇద్దరు విమానాలలో ఇజ్రేలీ విమానాల పైకి బయలుదేరి వెళ్ళారు. వారి జాడ తెలియటం లేదు అని ఆ పత్రిక వ్రాసింది.

దేశంలో మితవాద శక్తులు సాదీ అరేబియా ప్రోత్సాహంతో బహిరంగంగానే ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారు. అతివాద పక్షాలు కూడా ఈ విధంగానే ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నాయి.

వరంగల్‌లో కొత్తగా నిర్మించిన పోలీస్ క్వార్టర్లకు ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రారంభోత్సవం చేశారు.

భారత్-పాకిస్తాన్‌ల సిమ్లా ఒప్పందం

మంత్రి వి. సి. శుక్లా సమర్థన

రాయపూర్, జూలై 10 : భారత్-పాకిస్తాన్‌లు సిమ్లాలో కుదుర్చుకున్న ఒప్పందం పట్ల వ్యతిరేకత వ్యక్తంచేసేదేమీ కాదని ఆ ఒప్పందంవల్ల భారత్‌కు లాభించిందని రక్షణ ఉత్పత్తి శాఖ సహాయ మంత్రి శ్రీ వి. సి. శుక్లా యిక్కడ పేర్కొన్నారు.

ఇక్కడ రోటరీ క్లబ్ సమావేశంలో శ్రీ శుక్లా ప్రసంగించారు.

నమితికి చెందిన మూడవ దేశం జోక్యం లేకుండా బాహ్మర్ వివాదాన్ని భారత్—పాకిస్తాన్‌లు పరిష్కరించుకోవాలన్న భారత్ వాదాన్ని పాకిస్తాన్ ప్రప్రథమంగా అంగీకరించిందన్నారు. భారత్‌తో నిర్యుద్ధ సంధికి పాకిస్తాన్ అంగీకరించింది. వాస్తవ అధీన రేఖకు కూడా అంగీకరించారని చెప్పారు.

రక్షణ కోసం పాకిస్తాన్‌పై జరిపిన యుద్ధంలో భారత్ ఆక్రమించుకున్న భాగాలు తిరిగి పాకిస్తాన్‌కు లభించాయని అన్నారు.

—:o:—

ప్రధానికి అబ్దుల్లా లేఖ

శ్రీనగర్, జూలై 10 : భారత పాకిస్తాన్ దేశాల మధ్య ఇటీవల శిఖరాగ్ర చర్చలు జరిగి, ఒప్పందం కుదిరిన తరువాత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి షేక్ అబ్దుల్లా ఒక లేఖ వ్రాసినట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది.

షేక్ అబ్దుల్లా లేఖలోని అంశాలు వెంటనే తెలియరాకపోయినప్పటికీ, సిమ్లా చర్చల ఫలితాలను గురించి ఈ లేఖ వ్రాయబడినట్లు తెలుస్తున్నది.

సిమ్లా ఒప్పందంపై షేక్ ఇదివరకే హర్షం ప్రకటించారు. ఆయన వైద్య పరీక్ష నిమిత్తము ఇంకోసారి ఢిల్లీ రాగలరని తెలుస్తున్నది.

రోడ్ల బోర్డు ఏర్పాటు

రోడ్ల డైరెక్టర్ జనరల్ విజ్ఞప్తి

నెల్లూరు, జూలై 10 : రైల్వేబోర్డు లాగానే స్వతంత్రమైన బడ్జెట్‌తో రోడ్ల బోర్డును కూడా ఏర్పాటు చేయాలని నిన్న రోడ్ల డైరెక్టర్ జనరల్ శ్రీ ఎన్. ఎన్. సిన్హా తిరిగి విజ్ఞప్తి చేశారు.

భారత రోడ్ల మహాసభలో ఆయన అధ్యక్షోపన్యాసం యిస్తూ యిటువంటి రోడ్ల బోర్డు ఏర్పాటు అయితే అది రోడ్లకు సంబంధించిన సమస్యలను, రవాణా సమస్యలను పరిష్కరించటానికి పటిష్టమైన యంత్రాంగం ఏర్పాటు చేసినట్లు అవుతుందని ఆయన వివరించారు.

కేంద్ర రవాణా మంత్రి శ్రీ రాజ బహదూర్ ప్రోత్సాహంతో 1960 లోనే యీ మహాసభ రోడ్ల బోర్డు ఏర్పాటుపై సవివరమైన ప్రతిపాదనలు పంపిందని ఆయన చెబుతూ, యింతవరకు యిటువంటి బోర్డు ఏర్పాటు చేయటానికి కేంద్రం అంగీకరించక పోవటంపై వివరం తెలిబుచ్చారు.

సత్యాగ్రహ ఉద్యమానికి శ్రీ కామరాజ్ సంకల్పం

తమిళనాడులో డి. ఎం. కె. ప్రభుత్వం ఫాసిస్ట్ ప్రభుత్వంలా ఉన్నదని విమర్శ

మద్రాసు, జూలై 10 : తమిళనాడులో డి. ఎం. కె. నాయకులు ప్రేరేపిస్తున్న అరాచకం అంతంకాక పోతే తానే సత్యాగ్రహ ఉద్యమానికి నాయకత్వం వహించి నడిపిస్తానని సంస్థా కాంగ్రెస్ నాయకుడు శ్రీ కామరాజ్ హెచ్చరించారు.

నిన్న సాయంత్రం మెరినా బీచ్‌లో జరిగిన బహిరంగ సభలో శ్రీ కామరాజ్ ప్రసంగిస్తూ డి. ఎం. కె. ప్రభుత్వం ఫాసిస్ట్ ప్రభుత్వం వలె ఉన్నదని విమర్శించారు. డి. ఎం. కె. పార్టీలోనివారిని రెచ్చగొట్టట్లు డి. ఎం. కె. నాయకులు ప్రసంగాలు చేయడానికి అనుమతించినందుకు శ్రీ కరుణానిధిని కామరాజ్ నిందించారు.

మెరినా బహిరంగ సభలో శ్రీ కామరాజ్‌తోపాటు ప్రతిపక్షాలకు చెందిన నాయకులు కూడా చాలా మంది మాట్లాడారు. ప్రస్తుతం రైతులు సాగిస్తున్న ఉద్యమాన్ని అణచడానికి దమన చర్యలను అవలంబిస్తున్న ప్రభుత్వాని అందరూ విమర్శించారు. బుధవారంనాడు రాష్ట్ర వ్యాప్తంగా బంద్ జరిగిన నాడు డి. ఎం. కె. రవుడీ గుండ్లకు పోలీసులు రక్షణ ఇస్తున్నారని కూడా వీరు నిందించారు. బంద్ రోజున జరిగిన పోలీసు కాల్పులలో మరణించిన వారికి బహిరంగ్లర్పించేందుకు నిన్న మధ్యాహ్నం పెద్ద వూరేగింపు జరిపి చివరకు ఈ సభ ఏర్పాటు చేశారు.

కామరాజ్ ప్రసంగిస్తూ ఇలా అన్నారు : రైతు కోర్కెలలో ప్రధాన మైనవి విద్యుచ్ఛక్తి రేట్లను తగ్గించాలని, ప్రభుత్వానికి యివ్వవలసిన ఋణాలను వాయిదా వేయాలని, ఈ కోర్కెలు రాజకీయ ఉద్దేశ్యాలు సాధించుకోవాలని వారు కోరినవికావు. ఇదంతా పెద్ద భూస్వాములు సాగిస్తున్న ఉద్యమం అని కరుణానిధి అనడం చాలా ఘోరం. 1971 ఎన్నికలలో విద్యుచ్ఛక్తి రేట్లను పెంచమని డి. ఎం. కె. పార్టీ వాగ్దానం చేసింది.

నిన్న వూరేగింపుపై దాడి చేయడం. అంతా ముందే ప్లాను చేసుకుని చేసినదని గంద్రగోళం సృష్టించాలని వారి ఎత్తుగడ అని కామరాజ్ అన్నారు.

తమిళనాడు కమ్యూనిస్టు పార్టీ (మితవాది) కార్యదర్శి శ్రీ కల్యాణ సుందరం ప్రసంగిస్తూ ఇటీవల జిల్లా కలెక్టర్ల సమావేశంలో బంద్ వ్యవహారం తాము చూసుకోగలం తమకు వదలి వేయమని కలెక్టర్లు చెప్పగా కరుణానిధి తిరస్కరించారని, పైగా జిల్లా డి. ఎం. కె. కార్యదర్శుల నుండి అదేశాలు పొందవలసిందిగా కరుణానిధి చెప్పినట్లు తెలియ జేశారు. జూలై 5వ తేదీన జరిగిన కాల్పులపై పారుగు రాష్ట్రం హైకోర్టు న్యాయమూర్తిగాని, సుప్రీంకోర్టు న్యాయమూర్తిగాని దర్యాప్తు జరపాలన్న కార్యవరణ సంఘం కోర్కెను శ్రీకల్యాణసుందరం పునరుదాటించారు. తమిళనాడు కాంగ్రెస్ అడ్‌హాక్ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. పి. పి. వీరభద్రం ప్రసంగిస్తూ డి. ఎం. కె. పద్ధతులను పరిశీలించినట్లయితే ప్రతిపక్షాలను పూర్తిగా రూపుమాపాలని ఆ పార్టీ ఎత్తుగడ అయినట్లు కన్పిస్తున్నది అన్నారు.

మాజీముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం ప్రసంగిస్తూ డి. ఎం. కె. ప్రభుత్వం రైతులను అణచి వేయాలని డి. ఎం. కె. ప్రభుత్వం సంకల్పిస్తున్నారు. రైతులకు రాయితీలు యిచ్చినందువల్ల వచ్చేనష్టాన్ని డి. ఎం. కె. ప్రభుత్వం తన దురాశను తగ్గించుకుని పూడ్చుకోవటానికి అయిన పూనుకోవాలి. స్వతంత్రపార్టీ, సోషలిస్టు పార్టీ, జనసంఘం లెఫ్ట్ కమ్యూనిస్ట్ పార్టీల ప్రతినిధులు సభలో ప్రసంగించారు.

మదాసులో ఊరేగింపుపై రాళ్లు: పోలీసు కమీషనర్ వివరణ

మద్రాసు, జూలై 10 : నగరంలో రైతు కార్యాచరణ సంఘం ఆధ్వర్యాన, కామరాజ్ నాయకత్వాన జరిగిన పూరేగింపుపై రాళ్ళు రువ్విన సంఘటన గురించి పోలీసు కమీషనర్ ఈ దిగువ ప్రకటన చేశారు.

"సాయంత్రం 4—30 గంటలకు తేనాంపేట కాంగ్రెస్ (గ్రాండ్) నుండి కామరాజ్ నాయకత్వాన 15000 మంది మనుషులతో పూరేగింపు ప్రారంభించారు. కామరాజ్ టూప్ లేని జీపులో పూరేగింపు అగ్రస్థానంలో వున్నారు. పూరేగింపు సాయంత్రం 6.30 గంటలకు సిరానిఆరంగం (మెరినాబీచ్)కు చేరుకుంది.

ఈ పూరేగింపుగ్లోబ్‌థియేటర్‌సమీపించగా "నాన్ ఎన్ పిరందనాళ్"అనే చిత్రం పోస్టర్ అంటించిన బోర్డుపై రాళ్ళు పడ్డాయి. పూరేగింపు ప్లాజా థియేటర్ చేరగానే"పిల్లయో పిల్లే" అనే చిత్రం తాలూకు బోర్డుపై రాళ్ళు పడ్డాయి. రాళ్ళు రువ్విన కొందరు థియేటర్‌లో కూడా జొరబడ్డారు. కొందరు కార్లపై రాళ్ళు రువ్వి 5, 6 కార్ల అద్దాలు పగులగొట్టారు. షాపుల సో కేసుల అద్దాలు, థియేటర్‌లోని కొన్ని ట్యూబ్‌లైట్లు కూడా పగిలాయి. అన్నా విగ్రహం వద్ద పూరేగింపులో చివర ఉన్నవారు కొందరు రాళ్ళు రువ్వారు. వెంకటరంగం పిల్లే రోడ్డు కూడలి వద్ద సైక్రాస్ట్ రోడ్డు (ట్రిప్లికేన్) వద్ద కూడా రాళ్ళు పడ్డాయి.

రాళ్ళు పడిన ప్రతిచోటా పోలీసులు వెంటనే కల్పించుకుని అల్లరి మూకలను తరిమి కొట్టారు.

సిరాని ఆరంగం వద్ద సభలో కొందరు పోలీసులను దూషించారు. అయినా పోలీసులు చాకచక్యంతో నిగ్రహంగా ప్రవర్తించారు. సాయుధ పోలీసు దళానికి చెందిన ఒక డి. ఎస్. పి., ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు, ఇద్దరు సబ్‌ఇన్‌స్పెక్టర్లు, ఇద్దరు పోలీసు కానిస్టేబుల్స్, 15 మంది పోలీసులు, 10 మంది సైతరులు గాయపడ్డారు. పోలీసులు నగరంలో తీవ్రంగా గస్తీ తిరుగుతున్నారు.

ప్రయోజనకరమయిన విద్యాబోధన: గవర్నరు విజ్ఞప్తి

అనంతపురంలో మహిళా కళాశాల వార్షికోత్సవం: విద్యావేత్తల బాధ్యతల వివరణ

అనంతపురం, జూలై 8: ప్రయోజనకరము, క్రమశిక్షణాయుతము అయినటువంటి సరయిన విద్య వ్యవస్థను ప్రవేశపెట్టవలసిందిగా విద్యావేత్తలకు గవర్నరు శ్రీ ఖండూభాయిదేశాయ్ విజ్ఞప్తి చేశారు. మానవ మేధస్సుకు చెందిన మానసిక, నైతిక మరియు శారీరకమయిన శక్తులకు బలాన్ని చేకూర్చి జీవన బంధము నుంచి విడుదల చేయగలగడమనగా విముక్తినిచ్చే నిజమయిన విద్య అవసరతను గురించి గొప్పగా చెప్పారు.

శ్రీ ఖండూభాయిదేశాయి ఇవాళ సాయింత్రం ఇక్కడ జరిగిన సత్యసాయి ఆర్టు మరియు సైన్సు మహిళా కళాశాల ప్రథమ వార్షికోత్సవాలకు అధ్యక్షత వహించారు. ఆయన అక్కడ ఇలా ప్రసంగించారు.

ఇతర మత గ్రంథాలు మంజలో మహిళలకు ఎంతో ప్రాముఖ్యాన్ని చ్చాయి. ఇప్పుడు మన దేశానికి శ్రీమతి ఇందిరాగాంధి యొక్క సమర్థవంతమయిన నాయకత్వం లభించి వున్నది. మన ప్రధానమంత్రి రాబోవే భవిష్యత్తులో మన తల్లులకు తగిన రక్షణ నివ్వబడితేతప్ప మన దేశంలో పునర్వికాసానికి అవకాశంలేదు. ఇది శరీరము, మనస్సు యొక్క వికాసము సరయిన విధంగా సమన్వయించబడితే సాధ్యపడుతుంది. స్వాతంత్ర్య సిద్ధి పిదప మనదేశంలో విద్యాసంస్కరణలకు సంబంధించి పెక్కు సంఘాలు వేయబడినవి. డాక్టరు రాధాకృష్ణన్ సంఘం మొదలుకుని కొఠారిసంఘం వరకు ఇలా ఎన్నో ఏర్పాటయినవి. కాని విద్యయొక్క నిజమయిన ప్రయోజనం ఈ పట్టణంలో ఎలా ఒక సరయిన సమగ్ర రూపం పొందినదో విద్యావేత్తలను వచ్చి పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సత్యసాయిబాబా కేవలం తత్వవేత్త యే గాదు. తమ ప్రబోధాలకు ఆచరణలో ఒక రూపం ఇచ్చారు. మహిళల విద్యపట్ల నైతిక, ఆధ్యాత్మిక దృక్పథం ప్రదర్శించడం ప్రశంసనీయం. శ్రీ బాబా వారి సందేశం శరీరానికి ఒక సందేశం. ఆయన నెలకొల్పిన కళాశాల తతిమా భారతదేశానికి ఒక జ్యోతి వంటిది. మనం ఆయనకు కృతజ్ఞులము.

అంతకుముందు శ్రీ ఖండూభాయిదేశాయి డిగ్రీ సర్టిఫికేట్లను అభ్యర్థులకు ప్రదానం చేశారు. కళాశాల ట్రస్టు తరపున శ్రీ ఎస్ భగవంతం స్వాగతమిస్తూ దేశంలోకల్లా ఉత్తమ కళాశాల అత్యుత్తమమయిన విద్యాసంస్థగా రూపొందగలదన్న ఆశను వ్యక్తం చేశారు. కర్నాటక విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ అడ్కే తెలుగులో పోస్టు—గ్రాడ్యుయేట్ తరగతులకు ప్రారంభం చేస్తూ ఈ కళాశాల దేశంలో మహిళా విశ్వవిద్యాలయంగా రూపొందగలదన్న ఆశను వెల్లడించారు.

ప్రిన్సిపాలు కుమారి అనిలాముఖర్జీ కళాశాల వార్షిక నివేదిక సమర్పిస్తూ 1968 లో విద్యార్థినుల సంఖ్య 200 కాగా ఇప్పుడు 500 వరకు పెరిగిందని తెలిపారు. కళాశాల 90 శాతం ఫలితాలు సాధించ గలిగిందని పేర్కొన్నారు.

శ్రీ సత్యసాయిబాబా తమ సందేశంలో ప్రస్తుత సమాజంలో మహిళా విద్య పాత్ర చాలా ప్రముఖమయినదని, తమ కళాశాల స్త్రీలకు గృహ నిర్వహణ శాస్త్రం, సంగీతం బోధించడం పట్ల మరింత శ్రద్ధను చూపగలదని పేర్కొన్నారు. ప్రజలు విద్యాశాఖ అధికారులు కళాశాలను ఒక విశిష్టమయిన విద్యా సంస్థగా అభివృద్ధి చేయడానికి తోడ్పడాలని కోరారు. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను, భక్తిని దీక్షను దృష్టిలో వుంచుకోవాలని కోరారు. శ్రీ బాబా చదువులోను, ఆటలోను విజయం సాధించినవారికి బహుమతులు అందజేశారు. బెంగుళూరు విశ్వవిద్యాలయం మాజీ ఉపాధ్యక్షులు శ్రీ వి.కె.గోకాక్ వందన సమర్పించారు.

జపాన్, చైనా సంబంధాలపై టోక్యోలో కొత్త ప్రభుత్వ ప్రకటన

చైనా ప్రధాని చౌఎన్‌లై హర్షం

పెకింగ్, జూలై 10 : జపాన్‌లో మాతన ప్రభుత్వం ఏర్పాటుపై చైనా ప్రధాని చౌ ఎన్ లై నిన్న రాత్రి మొదటిసారిగా వ్యాఖ్యానిస్తూ చైనా జపాన్ మధ్య సంబంధాలను మామూలు స్థితికి తీసుకురావాలని టోక్యో చేసిన ప్రకటన హర్షణీయమని పేర్కొన్నారు.

ఉత్తర దక్షిణ కొరియాలు విలీనం కావాలనే అంశంపై ఆ రెండు దేశాల మధ్య కుదిరిన ప్రాథమిక ఒప్పందం వలన స్వతంత్ర మైన శాంతియుతమైన విలీన సాధనకు వీలు కలుగు తుందనీ, కొరియా ద్వీపకల్పంలో ఉద్రిక్తత తగ్గుతుందనీ కూడా ఆయన అన్నారు.

పారిస్‌లో వియత్నాం శాంతి చర్చలు యింకా అయిదు రోజులలో జరుగనున్న సమయంలో ఆయన యీ ప్రకటన చేస్తూ అమెరికాతో సహా ప్రపంచంలో అని ప్రాంతాలలోని ప్రజలలో అధిక సంఖ్యాకులు శాంతి చర్చలు జరుపటం ద్వారా వియత్నాంలో అమెరికా యుద్ధ చర్యలు నిలిపివేయాలనే కోరుతున్నారనీ పేర్కొన్నారు.

పెకింగ్‌లోని గ్రేట్‌హాల్‌లో జరిగిన ఒక విందులో ఆయన ప్రసంగిస్తూ యుద్ధ చర్యలు జరుపటం ద్వారా వియత్నాం ప్రజలను అమెరికా భయపెట్టజాలదని శ్రీ చౌ స్పష్టం చేశారు.

అమెరికా యుద్ధ చర్యల వలన వియత్నాం ప్రజలు భయపడక పోవటమే కాక, ఇండోచైనాలోని యితర ప్రాంత ప్రజలు యింకా ఎక్కువ ధైర్యంతో అమెరికాను ఎదుర్కొన గలరని చైనా ప్రధాని అన్నారు.

కొరియా ఏకీకరణ సంతోషకరంగా జరుగటానికి దక్షిణ కొరియా నుండి సమితి బలాలు ఉపసంహరింపబడాలనీ, జపాన్‌బలాలు దొంగచాటుగా రావటం నిలిపివేయాలనీ ఆయన అన్నారు.

మధ్య ఆసియాలో పరిస్థితి గురించి చైనా ప్రధాని ప్రస్తావించి అక్కడ రెండు అగ్రరాజ్యాలు తమ తమ ప్రాబల్యం విస్తరించు కోవటానికై ఆ ప్రాంతంలో అటు శాంతినగాని, యిటు యుద్ధాన్నిగాని లేని స్థితిని సృష్టించి కొనసాగిస్తున్నారనీ, పాలస్తీనా ప్రజల పక్కులను ఆరబ్ ప్రాంతాల సార్వభౌమాధికారాన్ని తమ రాజకీయ ప్రయోజనాలకోసం వినియోగించు కుంటున్నారనీ కూడా ఆయన విమర్శించారు.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విరేపనముతో
చికిత్సను పొందండి
—శస్త్రచికిత్స
అవసరములేదు!
Bensons-2141-TEL

సంపూర్ణ ఆరోగ్యం పొందండి

శస్త్రచికిత్స వద్దలేకుండా పూర్తి ఆరోగ్యాన్ని పొందుటకు సెక్సువ్లైషన్ (గుప్తరోగ నిపుణులు) ను సంప్రతించండి. (22 సంవత్సరాల అనుభవం)
డా. రాయ్ (గవర్నమెంటు రిజిస్టర్డు)
పీరసము, నరముల బలహీనత చికిత్స ద్వారా నయం చేసుకుని మీ వైవాహిక జీవితాన్ని సుఖవంతం చేసుకోండి. నరముల బలహీనతను మందుల ద్వారానే కాక ఎలక్ట్రిక్ చికిత్సలవల్ల కూడా నయంచేయబడును.
సంప్రదించు వేళలు: ఉ. 8.00 నుండి 1.00వరకు.సా.4.00నుండిరా.9.30వరకు.
ఆంధ్రప్రదేశ్‌లో 1950 లో స్థాపితం
రాయ్ మెడికల్ హాల్
బ్రాంచి ఆఫీసు: మొదటి అంతస్తు, గాంధినగరం, అలంకార్ టాకీస్ ఎదుట
విజయవాడ-3 (ఫోన్: 74668)
హెడ్‌ఆఫీసు: మొదటి అంతస్తు, పెయింట్ హౌస్ రోడ్, సనత్‌నగర్‌టాకీస్‌వద్ద
సికిందరాబాద్ (ఫోన్: 72184)

లెబేసిడ్ 1000
మనుష్యులకు తక్కువ విషకరమై అన్ని చీడలను నివారించే నూతన కీటక సంహారిణి

లెబేసిడ్‌ను స్ప్రేయర్లతోనూ మిస్టు బ్లోయర్లతోనూ వల్లండి
మంచి పలితాలను ప్రతీ డబ్బాతో వున్న కరపత్రాన్ని బాగా చదివి అందులో చెప్పిన ప్రకారం వాడండి.
లెబేసిడ్ ప్రత్యేకంగా కాయపుచ్చు పురుగులపై అమోఘంగా పనిచేస్తుంది.
ఇది బాగా నమ్మదగిన కీటక సంహారి
BAYER నాణ్యతగల బేయర్ క్రిమిసంహారక మందులు
4/432 (760)

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press Gandhinagar Vijayawada-3 Editor : S. Radha Krishna Phone Vijayawada (5667 & 75226.

ప్రతి స్త్రీ చూసి గర్వించతగినచిత్రం
ఆనాడు-ఆడుబిడ్డ అబలకాదు అని ద్రౌపదినిరూపించింది!
ఈనాడు-సుమతి ఏం చేయబోతుంది? చూడండి!
కోడలుపిల్ల



రేపే విడుదల!
ఉదయం ఆటతో ప్రారంభం
ఈ దిగువ కేంద్రములలో....

1.	విజయవాడ	—	శ్రీ దుర్గాకళామందిరం
2.	విశాఖపట్నం	—	పూర్ణా థియేటర్
3.	రాజమండ్రి	—	కువిపిక్చర్ పాలెస్
4.	కాకినాడ	—	క్రౌన్ టాకీస్
5.	గుంటూరు	—	జ్యోతి మహల్
6.	నెల్లూరు	—	విజయలక్ష్మి టాకీస్
7.	విజయనగరం	—	కల్పన థియేటర్
8.	శ్రీకాకుళం	—	అజంతా టాకీస్
9.	ఏలూరు	—	శ్రీ సత్యమా టాకీస్
10.	భీమవరం	—	శ్రీనివాస మహల్
11.	మచిలీపట్నం	—	బృందావన్ టాకీస్
12.	తెనాలి	—	స్వరాజ్ టాకీస్
12.	అమలాపురం	—	రమా పిక్చర్ పాలెస్
14.	ఒంగోలు	—	శ్యామ్‌ప్రసాద్ టాకీస్
15.	అనకాపల్లి	—	రమణ పిక్చర్ పాలెస్
16.	గుడివాడ	—	శ్రీ బాలాజీ థియేటర్
17.	చీరాల	—	శాంతి థియేటర్
18.	గుంతకల్	—	వెంకటేశ్వర టాకీస్
19.	కర్నూలు	—	రాధాకృష్ణ టాకీస్
20.	బళ్లారి	—	సత్యరాజ
21.	కడప	—	సాయిబాబ మూవీలాండ్
22.	తిరుపతి	—	మహాబీర్ టాకీస్
23.	చిత్తూరు	—	శ్రీనివాస టాకీస్
	14—7—1972		
24.	హైదరాబాద్	—	సంగం థియేటర్
25.	హైదరాబాద్	—	కమల్ టాకీస్
26.	హైదరాబాద్	—	శ్యామ్ టాకీస్
27.	సికిందరాబాద్	—	పారడైజ్
28.	వరంగల్	—	కాకతీయ పిక్చర్ పాలెస్



ఎన్.టి.ఆర్. మరియు పద్మప్రొడక్షన్స్ వారి
భలేమోసగాడు
దర్శకత్వం: పి. పుల్లయ్య
నిర్మాతలు: పి. లిక్కి, దుర్గాప్రసాదరావులు
గబ్బిట వెంకటరావు
సంగీతం: పి. పుల్లయ్య
సంభాషణలు: పి. సాంబశివరావు
శ్రీలక్ష్మీనృసింహరాయల్టీ లిమిటెడ్

పత్రికలు ప్రజలు వేనోళ్ళ ప్రశంసిస్తున్న చిత్రం!



దత్తపుత్రుడు
నిర్మాత తమ్మారెడ్డి కృష్ణమూర్తి
దర్శకుడు టి. లెనిన్ బాబు
పాటలు: మూలం, ఆత్రేయ
లక్ష్మీ పిక్చర్స్ రిలీజ్

నాగేశ్వరరావు, వాణిశ్రీ హైదరాబాద్ వెళ్లి అక్కడ నగరదృశ్యాలు చూస్తూ కలలు కన్న సన్నివేశం చిత్రీకరణ ఆకర్షణీయంగా వుంది. రంగురంగుల దుస్తులలో నాగేశ్వరావు రాజేష్ అన్నాలా పాట పాడుతూ, వాణిశ్రీతో స్కూటర్‌మీద నగరమంతా తిరిగిన సన్నివేశం ప్రేక్షకులను ఆకర్షిస్తుంది.
—ఆంధ్రపత్రిక

ముఖ్య కేంద్రములలో 14-7-72 మ్యాట్నీతో విడుదల

ఇద్దరు అమ్మాయిలు
ఆకారాల్లో వికర్షణం మనస్తత్వాల్లో విన్నత్వం గల ఇద్దరు యువతుల కథ!
దర్శకత్వం పుట్టన్న
సంగీతం: టి. చలపతిరావు